అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :295 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ శుక్రవారం- 08 - మే - 2026

## ఏ ఉగ్రస్థావరం సురక్షితం కాదు- ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదు ప్రారంభం



- ఆపరేషన్ సిందూర్‌తో ఆ సందేశమిచ్చామన్న సైన్యం
- ప్రజలు, భద్రత, సార్వభౌమత్వాన్ని భారత్ కాపాడుకోగలదని వ్యాఖ్య
- ఆపరేషన్ సిందూర్‌కు నేటితో ఏడాది పూర్తి అయిన వేళ త్రివిధ దళాల అధిపతుల సమావేశం

### గవర్నర్లు బీజేపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారు
## కపిల్ సిబల్ కీలక వ్యాఖ్యలు

- సుప్రీంకోర్టు తీర్పు, సర్కారియా కమిషన్ సిఫార్సులు పాటించాలి
- టీవీకే ప్రభుత్వం రాకుండా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు
- ప్రభుత్వ ఏర్పాటుకు టీవీకేను ఆహ్వానించకపోవడంపై రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ ఆగ్రహం



ఢిల్లి: గవర్నర్‌లు బీజేపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారని రాజ్యసభ ఎంపీ, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఆరోపించారు. తమిళనాడులో అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకేకు ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ అనుమతి ఇవ్వకపోవడంపై మండిపడ్డారు. బీజేపీకి ఎన్నికల ప్రక్రియను తారుమారు చేసే అవకాశాన్ని ఇచ్చేందుకు గవర్నర్ సమయాన్ని వృథా చేస్తున్నారని ఆరోపించారు. "కనీసం ఇప్పటికైనా గవర్నర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని, టీవీకేను ఆహ్వానిస్తారని ఆశిస్తున్నాను. అది నిబంధన. గవర్నర్ ఆర్లేకర్‌కు మిగతా..2లో

### తమిళనాట గవర్నర్ తీరుపై
# విపక్షాల అసహనం

- ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలంటూ గవర్నర్‌ను మరోసారి కలిసిన విజయ్
- ఎమ్మెల్యేల మద్దతు చూపించాలని గవర్నర్ సూచించినట్లు ప్రచారం
- విజయ్‌కు మద్దతుగా వీసీకే, సీపీఐ, కమల్ హాసన్

**విజయ్‌కు సపోర్ట్ గా వ్యాఖ్యలు**



ఢిల్లి : తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఎవరికీ పూర్తి మెజార్టీ రాకపోవడంతో ప్రభుత్వ ఏర్పాటుపై ఉత్కంఠ కొనసాగుతోంది. మిగతా..2లో

## గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడిని ఖండించిన కేటీఆర్, హరీశ్



- కరీంనగర్‌లో గంగుల కార్యాలయం వద్ద బీజేపీ కార్యకర్తల దాడి
- కౌశిక్ రెడ్డికి ఫోన్ చేసిన కేటీఆర్
- ప్రజాస్వామ్యంపై దాడి అన్న హరీశ్ రావు

హైదరాబాద్ : కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడి ఉదంతం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దాడిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారుని కూడా బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఈ ఘటనను బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ రావు తీవ్రస్థాయిలో ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి భౌతిక దాడులకు తావులేదని, ఇది అధికార పార్టీ అండతో జరుగుతున్న దుశ్చర్య అని వారు మండిపడ్డారు. ఘటన జరిగిన వెంటనే కౌశిక్ రెడ్డికి కేటీఆర్ ఫోన్ చేసి మాట్లాడారు. దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్న కేటీఆర్... కౌశిక్ రెడ్డితో పాటు అక్కడ ఉన్న పార్టీ కార్యకర్తల భద్రత గురించి ఆరా తీశారు.

### మహిళా స్వయం సహాయక బృందాలకు
# గుడ్ న్యూస్ చెప్పిన సీతక్క

- మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు.
- ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు.



హైదరాబాద్, మే07: మహిళా స్వయం సహాయక బృందాలకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. ప్రతి ఒక గ్రూపునకు వడ్డీ లేని రుణాలు రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు పెంచుతున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించారు. గురువారం హైదరాబాద్‌లో మహిళా స్వయం సహాయక బృందాలతో మంత్రి సీతక్క సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. ప్రతి మహిళా సంఘం తీసుకునే రూ. 10 లక్షలు బ్యాంకు రుణాలకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోందని హామీ ఇచ్చారు. మహిళా సంఘాల రుణాలకు ఈ ఏడాది వడ్డీల కోసం రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తామని వివరించారు. మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి అన్న నినాదంతో మిగతా..2లో

### ఈనెల 20లోగా డబుల్ బెడ్ రూం
## ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

- ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు సకాలంలో విడుదల చేయాలని పొంగులేటి ఆదేశం
- ఈనెల 20లోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్న మంత్రి



ఢిల్లి : ఈనెల 20వ తేదీలోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. అర్హులైన పేదలను లబ్ధిదారులుగా ఎంపిక చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని మంత్రి సూచించారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం సేకరించి వినియోగించని భూముల్లో అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. మిగతా..2లో

## తిరుమల లడ్డు వ్యవహారంపై ఏపీ సర్కారు కీలక నిర్ణయం



- లడ్డూలో కల్తీ నెయ్యి అంశంపై
- ఇప్పటికే విచారణ జరిపిన ఏక సభ్య కమిటీ
- ఈ కమిటీ నివేదికను అధ్యయనం చేసేందుకు హైలెవెల్ కమిటీని నియమించిన ప్రభుత్వం
- వారంలోగా నివేదిక సమర్పించాలని
- ఉన్నత స్థాయి కమిటీకి ఆదేశం

అమరావతి : తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతతో పాటు ఇతర వివాదస్పద అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మిగతా..2లో

## ఉపరితల ద్రోణి.. రెండు తెలుగు రాష్ట్రాలకు 3 రోజుల పాటు వర్ష సూచన



- కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- ద్రోణి ప్రభావంతో మూడు రోజుల పాటు వర్షాలు పడతాయని వెల్లడించిన వాతావరణ శాఖ
- ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో భానుడి భగభగలతో అల్లాడుతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఉపశమనాన్ని కలిగించే వార్త చెప్పింది. కర్ణాటక నుండి రాయలసీమ, తెలంగాణ మీదుగా ఏర్పడిన ద్రోణి ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వాతావరణ మార్పుల వల్ల గత కొన్ని రోజులుగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గి, వాతావరణం చల్లబడే అవకాశం ఉంది. మిగతా..2లో

## అమరావతిలో కొత్త విద్యాశకం.. వైద్య కళాశాల, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఏపీ సీఆర్డీఏ ఒప్పందం



- ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని విద్యా రంగంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని విద్యా రంగంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి వైద్య విద్య, నైపుణ్యాధారిత శిక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి ఆదిత్య ఎడ్యుకేషనల్ సొసైటీతో ఏపీ సీఆర్డీఏ కీలక ఒప్పందం కుదుర్చుకుంది. రాజధానిలో మెడికల్ కాలేజీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు అంశంపై

### నేను కాదు మనం' - సింగపూర్ అత్యుత్తమ
# విధానాలతో మోడల్ జిల్లా

**సింగపూర్ తరహా అభివృద్ధికి ప్రణాళికలు**

ఆంధ్రప్రదేశ్ లో ఉన్న బలమైన వ్యవస్థలైన ఆర్టీజీఎస్, మీ భూమి, సింగిల్ డెస్క్ వంటి వాటిని సింగపూర్ మాదిరి ఒకదానితో ఒకటి అనుసంధానించాలన్న మంత్రులు




వివరాలు 2లో..

అమరావతి: సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో కలెక్టర్ల సదస్సు నిర్వహించారు. ఈ క్రమంలో సింగపూర్ వెళ్లొచ్చిన మంత్రులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సింగపూర్ తరహాలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు పలు సలహాలు ఇచ్చారు. ఆర్థికపరమైన సవాళ్లను అధిగమిస్తూ ఏపీ ముందుకు వెళ్తోందని కలెక్టర్ల కాన్ఫరెన్సులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. ప్రజలకు ఏం మేలు జరుగుతుందోననే అంశాన్ని ఆలోచించి ప్రతి పైసా ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన జీవితం కల్పించేలా ప్రాధాన్యతలను మార్చుకుంటూ వెళ్తున్నామన్నారు. వ్యవస్థలో లోపాలను సవరించుకుంటూ ఆదాయాలను పెంచుకోవాలని

## ఇక విద్యా శాఖ మొత్తానికీ ఒకే డ్యాష్‌బోర్డు
### మంత్రి నారా లోకేష్.కీలక ప్రకటన



- పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్యను ఒకే గొడుగు కిందకు తెచ్చే ప్రయత్నం
- హాజరు, ద్రాపవుట్లు, మధ్యాహ్న భోజనం వివరాలు డ్యాష్‌బోర్డులో అందుబాటు
- త్వరలో ప్రజలకు సైతం ఈ డ్యాష్‌బోర్డును అందుబాటులోకి తెస్తామని స్పష్టీకరణ
- ఉత్తమ విధానాలకు కలెక్టర్లను మెంటార్లుగా నియమిస్తామన్న సీఎం చంద్రబాబు

## మొదటి పేజి తరువాయి

## అమరావతిలో కొత్త విద్యాశకం.. వైద్య కళాశాల, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఏపీ సీఆర్డీఏ ఒప్పందం

గురువారం లీజ్ ఒప్పంద ప్రక్రియ అధికారికంగా పూర్తయింది. ఈ ప్రాజెక్టు కోసం మంగళగిరి మండలం నిడమర్రు గ్రామ పరిధిలో సుమారు 23 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన సీఆర్డీఏ కేటాయించింది. ఈ ఒప్పంద కార్యక్రమం సీఆర్డీఏ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీఆర్డీఏ డైరెక్టర్ చిరాన్ రాయ్, ఆదిత్య ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి ఆద్విక్ బొల్లినేని ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి, పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. అనంతరం ఆదిత్య ఎడ్యుకేషన్ ప్రతినిధులు తమ భవిష్యత్ కార్యాచరణను వెల్లడించారు. కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా.. మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాధారిత ఉన్నత విద్యను అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. విద్యార్థులకు విస్తృతమైన పరిశోధనలకు అవకాశం కల్పిస్తూ.. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ సంస్థలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

## ఇక విద్యా శాఖ మొత్తానికీ ఒకే డ్యాష్‌బోర్డు

అమరావతి : రాష్ట్ర విద్యాశాఖ మొత్తాన్ని ఒకే గొడుగు కిందకు తీసుకొస్తూ, ఒకే డ్యాష్‌బోర్డును రూపొందించబోతున్నట్టు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. పాఠశాల విద్య నుంచి ఉన్నత విద్య వరకు అన్ని విభాగాల పనితీరును దీని ద్వారా పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. అమరావతి సచివాలయంలో జరుగుతున్న 7వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. "విద్యాశాఖకు సంబంధించి ఒక సమగ్రమైన కేపీఐ (కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్) డ్యాష్‌బోర్డును రూపొందించాం. విద్యార్థుల హాజరు, డ్రాపవుట్లు, మధ్యాహ్న భోజనం వంటి కీలక అంశాలను ఇందులో పొందుపరిచాం. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో ఈ డ్యాష్‌బోర్డు కలెక్టర్లకు ఎంతగానో ఉపయోగపడుతుంది" అని వివరించారు. 'డెమాక్రటైజేషన్ ఆఫ్ డేటా' తమ లక్ష్యమని, త్వరలోనే ఈ డ్యాష్‌బోర్డును ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఇదే సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఉత్తమ విధానాలు (బెస్ట్ ప్రాక్టీసెస్) అమలు చేసేందుకు జిల్లాల కలెక్టర్లను మెంటార్లుగా నియమిస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా, స్కూళ్లలో స్మార్ట్ కిచెన్ల ఏర్పాటుకు మెంటార్‌గా కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్‌ను నియమిస్తున్నట్టు తెలిపారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిర్ణయాలు స్పష్టం చేస్తున్నాయి.

## గవర్నర్లు బీజేపీ ఏజెంట్లుగా పనిచేస్తున్నారు : కపిల్ సిబల్ కీలక వ్యాఖ్యలు

నిబంధనలు గురించి తెలుసు అనుకుంటున్నాను. కానీ ఎప్పుడైతే గవర్నర్లు బీజేపీ ఏజెంట్లుగా మారతారో అప్పుడు వారు బీజేపీ చెప్పినట్లు నడుచుకుంటారు. ఇప్పుడు తమిళనాడులో ప్రస్తుత పరిస్థితిపై గవర్నర్‌కు స్పష్టమైన అవగాహన ఉందని అనుకుంటున్నాను. ఆయన కచ్చితంగా సుప్రీం కోర్టు తీర్పు, సర్కారియా కమిషన్ సిఫార్సులను పాటించాలి. కారణం ఏమిటంటే సమయాన్ని వృథా చేస్తూ బీజేపీకి ఎన్నికల ప్రక్రియను తారుమారు చేసే అవకాశాన్ని ఇవ్వాలని చూస్తున్నారు. దాని ద్వారా ఎలాగైనా టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుండా అడ్డుకోవాలని ప్రయత్నిస్తున్నారు. టీవీకే నాయకుడు గవర్నర్‌ను కలిశారని నేను నమ్ముతున్నాను. గవర్నర్ ఆయనతో మీ మెజారిటీని నిరూపించుకోమన్నారు. మీకు మెజారిటీ లేదని చెప్పడం గవర్నర్ బాధ్యత కాదు. ఎందుకంటే రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన బొమ్మై కేసు తీర్పు ప్రకారం ఎవరికి మెజారిటీ ఉందో లేదో గవర్నర్ నిర్ణయించలేరని స్పష్టంగా ఉంది.

## గంగుల కార్యాలయం, కౌశిక్ రెడ్డి కారుపై దాడిని ఖండించిన కేటీఆర్, హరీశ్

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి (బండి సంజయ్) ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఆయన అనుచరులు ఇలా బహిరంగంగా దాడులకు పాల్పడటం అత్యంత దురదృష్టకరమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇది శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఈ ఘటనను 'ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి'గా అభివర్ణించారు. ఎమ్మెల్యే కార్యాలయంపై కర్రలు, రాళ్లతో దాడి చేసిన వారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో గూండాయిజం పెచ్చుమీరుతోందని, పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం సరికాదని హరీశ్ రావు మండిపడ్డారు.

## తిరుమల లడ్డు వ్యవహారంపై ఏపీ సర్కారు కీలక నిర్ణయం

ఇప్పటికే ఈ వ్యవహారంపై విచారణ జరిపిన ఏక సభ్య కమిటీ నివేదికను లోతుగా అధ్యయనం చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన హై లెవెల్ కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, డీజీపీ, న్యాయ శాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్నారు. నివేదికలోని సాంకేతిక, పరిపాలనాపరమైన, న్యాయపరమైన అంశాలను సమగ్రంగా సమీక్షించి, బాధ్యులపై తీసుకోవాల్సిన చర్యలపై ఈ కమిటీ మార్గదర్శకాలను రూపొందించనుంది. ఈ అత్యున్నత స్థాయి కమిటీ తన నివేదికను వారంలోగా ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశాలు అందాయి. లడ్డూ తయారీలో నిబంధనల ఉల్లంఘన ఎక్కడ జరిగింది, అందుకు గల కారణాలను విశ్లేషించి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యం.

## ఉపరితల ద్రోణి.. రెండు తెలుగు రాష్ట్రాలకు 3 రోజుల పాటు వర్ష సూచన

తెలంగాణ విషయానికి వస్తే... జోగులాంబ గద్వాల, ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ, మెదక్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అకాల వర్షాల నేపథ్యంలో ఉరుములు సంభవించే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయట తిరగవద్దని అధికారులు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీర ప్రాంతాల్లో ఉరుములతో కూడిన జల్లులు పడవచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ముఖ్యంగా రైతులు తమ కోతకు వచ్చిన పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు కోరారు.

## వేయి పూలు వికసించనీయండి!

మావోయిస్టు పార్టీ ఓటమిపై నేను వరసగా చేస్తున్న విశ్లేషణల నేపథ్యంలో కొంతమంది విప్లవాభిమానుల నుంచి డిఫరెంట్ ఫీడ్‌బ్యాక్ వచ్చింది. "పార్టీ ఓటమిపై మీరు చేస్తున్న సమీక్షలను, చెబుతున్న విషయాలను ఎవరూ కాదనలేరు.. మీ రచనలు ఆలోచింపదగినవిగా, భవిష్యత్ తరాలు గుణపాఠం నేర్చుకునే విధంగా ఉన్నాయి. అయితే, గత 60 ఏళ్లలో ఆ పార్టీ తెలుగు రాష్ట్రాల్లోని, ఇతర రాష్ట్రాల ఆదివాసీ ప్రాంతాల్లోని పేద, అట్టడుగు వర్గాల జీవితాల్లో, మొత్తం సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు రావడానికి కారణమైందనే కోణం మిస్సవుతున్న ఫీలింగ్ కలుగుతోంది. వాటి పైన కూడా రాస్తే బాగుంటుంది" అని అభిప్రాయపడ్డారు. ఈ ఫీడ్‌బ్యాక్ నన్ను ఆలోచింపజేసింది.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మౌలిక మార్పులు..

నిజమే.. నక్సలైట్, మావోయిస్టు ఉద్యమం తెలంగాణ ముఖ్యంగా ఉత్తర తెలంగాణ సమాజంలో కాలం చెల్లిన సామాజిక కట్టుబాట్లను కూల్చివేయడంలో ప్రధాన భూమిక పోషించింది. దొరల గడీల అరాచకాలను ఎదిరించి, దశాబ్దాల కాలంగా సాగుతున్న వెట్టి చాకిరిని అంతం చేయడంలో విజయం సాధించింది. భూస్వాముల కబ్జాలో ఉన్న వేలాది ఎకరాలను "దున్నేవారికే భూమి" లక్ష్యంతో పేదలకు పంపిణీ చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మౌలిక మార్పులకు పునాదులు వేసింది. ఈ క్రమంలో దళితులు, ఆదివాసులు, వెనుకబడిన వర్గాల్లో ఆత్మగౌరవం పెరిగింది. కుల వివక్షకు వ్యతిరేకంగా బలమైన సామాజిక చైతన్యం ఆవిర్భవించింది. ప్రధాన స్రవంతి రాజకీయాల్లో వాళ్లు చేరడానికి తోడ్పడింది.

ఆదివాసీలకు స్వయంపాలన పాఠాలు..

ఆదివాసీ ప్రాంతాల్లో నక్సలైట్ ఉద్యమం అటవీ హక్కుల పోరాటానికి శంఖం ఊదింది. ఛత్తీస్‌గఢ్, గడ్చిరోలి, ఒరిస్సా, జార్ఖండ్ తదితర ప్రాంతాల్లో జనతన సర్కార్లు, క్రాంతికారీ కిసాన్ కమిటీల రూపంలో ఆదివాసీలకు స్వయంపాలనపై, జల్-జంగల్-జమీన్‌పై తమకున్న హక్కులపై అవగాహన కల్పించింది. తునికాకు సేకరణ, ఇతర అటవీ ఉత్పత్తుల అమ్మకాల్లో కాంట్రాక్టర్ల దోపిడీని అడ్డుకుని, కూలీ రేట్లను గణనీయంగా పెంచడం ద్వారా వారి ఆర్థిక స్థితిగతులలో గొప్ప మార్పు తెచ్చింది. అబూజ్‌మాడ్ వంటి మారుమూల ప్రాంతాల్లో సైతం మహిళలను క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘం వంటి సంస్థల్లో చేర్చి, వారిని సామాజిక, రాజకీయ నిర్ణయాల్లో భాగస్వాములను చేసి పితృస్వామ్య పోకడలపై పోరాడింది.

సాంస్కృతిక, భావజాల రంగంలో ఈ ఉద్యమం ఒక నూతన సంప్రదాయాన్ని సృష్టించింది. జన నాట్య మండలి, విరసంలే కాకుండా ఎక్కడికక్కడే వేర్వేరు సాహితీ కళా సంస్థల ద్వారా కవులు, రచయితలు, కళాకారులు ఎన్నెన్నో సాహిత్య, జానపద రూపాలను విప్లవ భావజాలంతో జోడించి ప్రజల్లోకి తీసుకెళ్లారు. విప్లవ సాహిత్యం తెలుగు భాషకు కొత్త రూపాన్నిచ్చింది. లిపి లేని భాషలకు గొంతుకనిచ్చింది. సామాన్యుడి కష్టాలను పాటలుగా, కథలుగా, కవితలుగా మలిచింది.

రక్తచరిత్ర దారుల్లోనే సమాజాభివృద్ధి..

ఇలా చెపుతూ పోతుంటే ఎన్ని పేజీలైనా, ఎన్ని పుస్తకాలైనా సరిపోవు. ఎందరు రాసినా చాలదు. సుదీర్ఘకాలం నడిచిన ఒక సాయుధ ఉద్యమం కొన్ని ముఖ్యమైన స్వీయాత్మక(పార్టీ అంతర్గత నిర్ణయాలు), వస్తుగత(సామాజిక మార్పులు) లోపాల మూలంగా అనివార్య పరిస్థితుల్లో ఓటమి పాలైంది. అలాంటి ఓటమిని అన్ని కోణాల్లో విశ్లేషించి, కారణాలను వెలికి తీయడం, గుణపాఠాలు నేర్చుకోవడం

# 'నేను కాదు మనం' - సింగపూర్ అత్యుత్తమ విధానాలతో మోడల్ జిల్లా

### మొదటి పేజి తరువాయి

తెలిపారు. 'నేను కాదు మనం' అనే విధానం- సింగపూర్ అత్యుత్తమ విధానాలతో మోడల్ జిల్లా ఏర్పాటు: చంద్రబాబు అవసరమైన ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి: రాష్ట్రంలోని డిజిటల్ ఇన్‌ఫ్రాను సమర్థంగా వినియోగించుకోవాలన్నారు. వృధా ఖర్చులను తగ్గించుకుని అభివృద్ధి కోసం వ్యయాలను పెంచాల్సి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన ప్రాజెక్టులపై ఎక్కువ ఖర్చు పెట్టాలన్నారు. ప్రజలకు ఫలితాలను చూపించేలా పని చేయాలన్నారు. బడ్జెట్ ను దాటి ప్రతిపాదనలు చేయటం సరికాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు అనుగుణంగా ఏ ప్రాజెక్టులు అవసరమో దానిపై దృష్టి పెట్టాలని మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. 500 రకాల సేవలు: సింగపూర్ తన పనులను చాలా ఖచ్చితంగా, సమన్వయంతో చేయడంలో మేటి అని మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ తనకున్న విస్తృతమైన వ్యవస్థను, సింగపూర్ లాంటి ఖచ్చితత్వంతో కలిపి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్



సింగపూర్ పర్యటన అనుభవాలను పంచుకున్నారు. మనం 500 రకాల సేవలను అందిస్తున్నప్పటికీ సింగపూర్ లాగా వాటన్నింటినీ ఒకే చోట, సులభంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ లో ఉన్న బలమైన వ్యవస్థలైన ఆర్టీజీఎస్, మీ భూమి, సింగిల్ డెస్క్ వంటి వాటిని సింగపూర్ మాదిరి ఒకదానితో ఒకటి అనుసంధానించాలి. ఏపీ ప్రభుత్వం పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తున్నప్పటికీ సింగపూర్ ప్రభుత్వం మాదిరి పరిశ్రమలు రాక ముందే భూమిని, మౌళిక వసతులను సిద్ధం చేసి ఉంచేలా పని చేయాలి. ఏపీలో ప్రభుత్వ శాఖలు, జిల్లా పరిపాలన పటిష్టంగా ఉన్నప్పటికీ సింగపూర్ లాగా అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేసేలా చూసుకుంటే మంచి ఫలితాలు దక్కుతాయి.' -అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ మంత్రి సీఎం సూచనలు: మంత్రుల సింగపూర్ పర్యటనపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ప్రజెంటేషన్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నేర్చుకోవటం అనేది నిరంతర ప్రక్రియ, అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. సింగపూర్ లో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయన్నారు. సింగపూర్ లోని అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్ గా అభివృద్ధి చేద్దామని సూచించారు. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. 'నేను కాదు మనం' అనే విధానంలో ముందుకు వెళ్దాం, ఈ విధానం ఇవాళ్టీ నుంచి తనతో మొదలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు.

# ఈనెల 20లోగా డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

### మొదటి పేజి తరువాయి

హౌసింగ్, రెవెన్యూ అంశాలపై : లక్షకు పైగా జనాభా ఉన్న మండలాల్లో అదనపు తహశీల్దార్‌ను నియమించనున్నట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. జిల్లా కలెక్టర్లు దానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. ప్రతీ పేదవాడికి సొంత ఇల్లు, నిజమైన భూ యాజమానులకు చట్టపరంగా హక్కులను కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. హౌసింగ్, రెవెన్యూ అంశాలపై ఉమ్మడి నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కలెక్టర్లతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమావేశమయ్యారు. అక్రమాలకు తావులేకుండా : ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేరువ చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో ఎక్కువ అధికారాలను కలెక్టర్లకే ఇచ్చినట్లు మంత్రి వివరించారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన బిల్లులను సకాలంలో విడుదలయ్యేలా చూడాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా అర్హులకే ఫలాలు దక్కేలా చూడాలని ఎక్కడ పొరపాటు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నూతన భవనాలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రెవెన్యూ, అటవీ తదితర శాఖల మధ్య ఉన్న భూవివాదాల సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఆయా విభాగాలు ఉమ్మడిగా సర్వే చేయడమే మార్గమని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో కొత్త రిజిస్ట్రేషన్ ఆఫీసు, నల్గొండ అర్బన్, రూరల్ ఎమ్మార్వో కార్యాలయాలు ఏర్పాటు చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరగా మంత్రి పొంగులేటి దానికి అంగీకరించారు. ఈ సమావేశంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్,



ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ జి. చిన్నా రెడ్డి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాట గవర్నర్ తీరుపై విపక్షాల అసహనం- విజయ్‌కు సపోర్ట్ గా వ్యాఖ్యలు

### మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో టీవీకే అధినేత, సినీ నటుడు విజయ్ గురువారం మరోసారి గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను కలిశారు. కానీ గవర్నర్ వెంటనే అంగీకారం తెలపలేదని తెలుస్తోంది. ముందుగా 118 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని నిరూపించాలని విజయ్‌కు సూచించినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై రాజ్ భవన్ నుంచి గానీ, టీవీకే నుంచి గానీ అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇలాంటి పరిస్థితుల్లో విజయ్‌కు మద్దతుగా కొన్ని రాజకీయ పార్టీలు, నేతలు గళమెత్తుతున్నారు. వీసీకే చీఫ్ తొల్ తిరుమావళవన్ గురువారం గవర్నర్‌ను కలిసి, అతిపెద్ద పార్టీగా నిలిచిన టీవీకేకు ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ తమిళనాడు రాజకీయాల్లో జోక్యం చేసుకుని గందరగోళం సృష్టిస్తోందని ఆరోపించారు. "టీవీకేకు ప్రజలు అతిపెద్ద పార్టీగా తీర్పు ఇచ్చారు. అందువల్ల విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలి. మెజార్టీ ఉందా లేదా అన్నది అసెంబ్లీలో తేలాలి. గవర్నర్ ముందుగానే 118 మంది ఎమ్మెల్యేల మద్దతు చూపాలని అడగడం సరైంది కాదు" అని తిరుమావళవన్ వ్యాఖ్యానించారు. విజయ్ మద్దతు కోరుతూ తమ పార్టీకి లేఖ రాశారని, దీనిపై నిర్ణయం త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సీపీఐ డిమాండ్



సీపీఐ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేసింది. గవర్నర్ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా వ్యవహరించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ కోరింది. "అతిపెద్ద పార్టీగా నిలిచిన టీవీకేకు ముందుగా అవకాశం ఇవ్వాలి. ప్రమాణ స్వీకారం కంటే ముందే మెజార్టీ నిరూపించాలని అడగడం తగదు" అని సీపీఐ పేర్కొంది. సుప్రీంకోర్టు ఎస్ఆర్ బొమ్మై కేసులో ఇచ్చిన తీర్పును కూడా సీపీఐ ప్రస్తావించింది. మెజార్టీ నిరూపణ రాజ్ భవన్‌లో కాకుండా అసెంబ్లీలో జరగాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని గుర్తుచేసింది. అందువల్ల గవర్నర్ వెంటనే టీవీకేను ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆహ్వానించాలని డిమాండ్ చేసింది. సీపీఎం కూడా ఈ అంశంపై స్పందించింది. టీవీకే అధినేత విజయ్ తమ పార్టీకి మద్దతు కోరుతూ లేఖ పంపినట్లు సీపీఎం నేత పి. షణ్ముగం తెలిపారు. శుక్రవారం జరగనున్న పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

ఇక సినీ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత కమల్ హాసన్ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమిళనాడు ప్రజలు ఏ ఒక్క పార్టీకి పూర్తి మెజార్టీ ఇవ్వలేదని, కానీ టీవీకేను అతిపెద్ద పార్టీగా నిలబెట్టారని పేర్కొన్నారు. అలాంటి పరిస్థితిలో విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఆహ్వానించకపోవడం ప్రజా తీర్పును అవమానించడమే అవుతుందని వ్యాఖ్యానించారు.

### రూల్‌బుక్ ప్రకారమే నిర్ణయం

మరోవైపు తమిళనాడు బీజేపీ మాత్రం గవర్నర్ రాజ్యాంగ నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తారని స్పష్టం చేసింది. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నారాయణన్ తిరుపతి మాట్లాడుతూ, "గవర్నర్‌కు ఎలాంటి గందరగోళం లేదు. ఆయన రాజ్యాంగం, రూల్‌బుక్ ప్రకారమే నిర్ణయం తీసుకుంటారు" అని అన్నారు. ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతోనే ప్రస్తుతం ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఇతర పార్టీలు విజయ్‌కు మద్దతు ఇస్తే రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఇక తమిళనాడు ఎన్నికల్లో టీవీకే 108 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించింది. అయితే పూర్తి మెజార్టీకి కావాల్సిన సంఖ్య మాత్రం దక్కలేదు. విజయ్ గెలిచిన రెండు స్థానాల్లో ఒకదానికి రాజీనామా చేయనున్నందున అసెంబ్లీలో టీవీకే బలం 107కు తగ్గనుంది. కాంగ్రెస్ మద్దతుతో కలిపి ఈ కూటమి బలం 112కు చేరుతోంది. ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఇంకా ఐదుగురు ఎమ్మెల్యేల మద్దతు అవసరమవుతోంది.

# ఏ ఉగ్రస్థావరం సురక్షితం కాదు- ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదు ప్రారంభం

### మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: పాకిస్థాన్‌లోని ఏ ఉగ్రవాద స్థావరం సురక్షితం కాదని 'ఆపరేషన్ సిందూర్' నిరూపించిందని, ఇది ముగింపు కాదని కేవలం ఆరంభం మాత్రమేనని భారత సైన్యం వెల్లడించింది. సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న పాకిస్థాన్ ను శిక్షించడానికి, గత అర్ధ శతాబ్దంలో భారతదేశం చేపట్టిన అత్యంత విస్తృతమైన పోరాట మిషన్‌గా అభివర్ణించింది. ఆపరేషన్ సిందూర్ నిర్వహించి ఏడాది పూర్తైన నేపథ్యంలో అందుకు సంబంధించిన వివిధ అంశాలను వివరిస్తూ త్రివిధ దళాల అధిపతులు జైపూర్ లో సంయుక్త పత్రికా సమావేశం నిర్వహించారు.

ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదు ప్రారంభమని వెల్లడి

ఆపరేషన్ సిందూర్ ప్రపంచవ్యాప్తంగా సైనిక వ్యూహాలకు కొత్త పాఠంగా నిలిచిందని డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు నేటితో ఏడాది పూర్తి అయిన వేళ మాట్లాడిన జనరల్ రాజీవ్, సమాచార, నిఘా, దీఫీ, సైన్యం వంటి అన్ని విభాగాల మధ్య అద్భుతమైన సమన్వయం విజయానికి కారమణన్నారు. ఈ ఆపరేషన్‌లో బ్రహ్మోస్, ఆకాశ్‌తో సహా మరెన్నో స్వదేశీ ఆయుధాలు నిర్ణయాత్మక పాత్ర పోషించాయన్నారు. అత్యంత తక్కువ సమయంలో ఒక సంక్లిష్టమైన ఆపరేషన్‌కు ప్రణాళిక చేసి అమలు చేశామన్నారు. ఏ ఉగ్ర స్థావరం సురక్షితం కాదని ఆపరేషన్ సిందూర్‌తో స్పష్టమైన సందేశం ఇచ్చామని చెప్పారు. ప్రజలు, భద్రత, సార్వభౌమత్వాన్ని భారత్ కాపాడుకోగలదని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ ముగింపు కాదని, ప్రారంభమని జనరల్ రాజీవ్ ఉద్ఘాటించారు. "ఆపరేషన్ సిందూర్ జరిగి సరిగ్గా నేటికి ఏడాది పూర్తైంది. అప్పటి డీజీఎంవోగా దీనిని కేవలం ఒక సైనిక చర్యగా మాత్రమే కాకుండా, భారత్ వ్యూహాత్మక ప్రయాణంలో ఒక కీలక ఘట్టంగా భావిస్తున్నాను. ఆపరేషన్ సిందూర్‌తో భారత్ తన పాత పద్ధతులు, విధానాలను పక్కన పెట్టి ఖచ్చితత్వం, సమతుల్యత, స్పష్టమైన లక్ష్యంతో నియంత్రణ రేఖ వెంబడి, పాకిస్థాన్‌తో ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల్లో ఉగ్రవాదాన్ని లక్ష్యంగా చేసుకుంది. ఇది ఒక దేశం ప్రదర్శించిన సంకల్పం, బాధ్యత, వ్యూహాత్మక సంయమనానికి నిదర్శనం."

లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్

'13 పాకిస్థానీ విమానాలను ధ్వంసం చేశాం'

ఆపరేషన్ సిందూర్ వాయుశక్తి ప్రాధాన్యాన్ని పునరుద్ఘాటించిందని అప్పటి వైమానిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్, ఎయిర్ మార్షల్ ఎ.కె. భారతి అన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత బలగాలు 13 పాకిస్థానీ విమానాలను ధ్వంసం చేశాయని వెల్లడించారు. 11 ఎయిర్‌ఫీల్డ్‌లపై దాడి చేశామని, దీనికి సంబంధించిన రుజువులు అందరికీ అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు. "మే 7న పాకిస్థాన్ లోని 9 ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి వాటిని ధ్వంసం చేశాము. దానికి సంబంధించిన రుజువులు అందరూ చూసేందుకు అందుబాటులో ఉన్నాయి. మొత్తం 11 ఎయిర్‌ఫీల్డ్‌లపై దాడి చేశాం. నేలపైన లేదా గాలిలో ఉన్న వారి 13 విమానాలను ధ్వంసం చేశాం. అందులో 300 కిలోమీటర్లకు పైగా రికార్డు దూరంలో ఒక అత్యంత విలువైన వైమానిక ఆస్తిని కూడా కూల్చాం." అని ఆయన అన్నారు. భారత సైనిక లేదా పౌర మౌలిక సదుపాయాలకు ఎలాంటి గణనీయమైన నష్టాన్ని కలిగించడంలో పాకిస్థాన్ విఫలమైందని స్పష్టం చేశారు. పాకిస్థాన్ పదేపదే చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తోసిపుచ్చారు.

మహిళా స్వయం సహాయక బృందాలకు గుడ్ న్యూస్ చెప్పిన సీతక్క

తమ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం యజ్ఞంలా తామంతా పని చేస్తున్నామని వివరించారు. మహిళలు పేదరికం నుంచి బయటపడినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే వడ్డీ లేని రుణాలు ఇప్పించి ఆర్థికంగా మహిళలను ఎదిగేలా చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో తాము పనిచేస్తున్నామని తెలిపారు. అన్ని రంగాల్లో మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. 40 శాతం పంట కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు అప్పగించామని గుర్తు చేశారు. ఈ ఏడాది రూ. 26 వేల కోట్లకు పైగా మహిళలకు బ్యాంకు రుణాలుగా అందిస్తున్నట్లు మంత్రి సీతక్క వివరించారు. మహిళల ఆర్థిక సాధికారతలో ఇది ఒక మైలురాయి అని అభివర్ణించారు. ఇది లక్షలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. గతంలో మహిళలకు పట్టుమని రూ. పది వేల లోన్ ద్వారా లభించేవి కాదన్నారు. ఇప్పుడు అదే మహిళలకి బ్యాంకులు లక్షలాది రూపాయలు లోన్ రూపంలో అందిస్తున్నాయని వివరించారు. పేదరికం వల్లే తాను నక్సలైట్లలో చేరానని ఈ సందర్భంగా సీతక్క గుర్తు చేసుకున్నారు. వడ్డీ వ్యాపారుల దోపిడి కారణంగా సామాన్యులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి బాధ చూడ లేక తాను తుపాకీ పట్టానని వివరించారు. ఆ అనుభవంతోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు కల్పించాలనే సంకల్పంతో తాము పని చేస్తున్నామని మహిళా స్వయం సహాయక బృందాలకు మంత్రి సీతక్క తెలిపారు. ఇప్పటి వరకు అర్హత గల మహిళా సంఘాలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు కల్పించామన్నారు. ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచుతున్నామని వివరించారు. మహిళలపై భారాన్ని దించేందుకు వడ్డీ లేకుండా రెట్టింపు లోన్లు ఇస్తున్నామన్నారు. బ్యాంకులకు రీ పేమెంట్ బాగా చేస్తున్నారంటూ మహిళా సంఘాలపై ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రశంసలు కురిపించారు. నిర్మల్ జిల్లా జీరో ఎన్‌పీఏ సాధించిందని మంత్రి సీతక్క గుర్తు చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ విజయలక్ష్మిని మంత్రి సీతక్క అభినందించారు. నిర్మల్ జిల్లా తరహాలోనే అన్ని జిల్లాలు వంద శాతం బ్యాంకులకు రీపేమెంట్ చేయాలని సూచించారు. బ్యాంకర్ల నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టాలని మహిళా సంఘాలకు మంత్రి స్పష్టం చేశారు.

# ఆపరేషన్ సిందూర్‌'పై అమెరికా ఎందుకు ప్రకటన చేసిందో చెప్పండి?: కేంద్రానికి కాంగ్రెస్ సూటి ప్రశ్న

ఆపరేషన్ సిందూర్ తొలి వార్షికోత్సవం వేళ కేంద్ర సర్కారుపై కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శలు గుప్పించారు. భారత సాయుధ దళాలకు తాను వందనం చేస్తున్నానని, అయితే ఆపరేషన్ సిందూర్‌ను, దాని దౌత్యపరమైన పరిణామాలను మోదీ సర్కారు వ్యూహాత్మకంగా నిర్వహించలేక పోయిందని ఆరోపించారు. పాకిస్థాన్ – భారత్ కాల్పుల విరమణపై తొలిసారిగా 2025 మే 10న సాయంత్రం 5.37 గంటలకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటన విడుదల చేశారని ఆయన గుర్తుచేశారు. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ జోక్యం వల్లే భారత్ – పాక్ కాల్పుల విరమణ సాధ్యమైందని మార్కో రూబియో ఆనాడు చెప్పుకున్నారన్నారు. ఈ అంశంపై అమెరికా ఎందుకు ప్రకటన చేయాల్సి వచ్చిందో చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్‌ను తానే ఆపానని ప్రెసిడెంట్ ట్రంప్ వందలసార్లు వివిధ దేశాల్లో ప్రకటించుకున్నా, ఒక్కసారి కూడా భారత సర్కారు బహిరంగంగా తిరస్కరించలేదని ఆయన తెలిపారు. ట్రంప్‌కు మంచి స్నేహితుడైన ప్రధాని మోదీ సైతం దీనిపై స్పందించలేదని ఎద్దేవా చేశారు. ఈమేరకు జైరాం రమేశ్ ఒక ట్వీట్ చేశారు.

వ్యూహాత్మక తప్పిదాలతో ప్రారంభ నష్టాలు

"వ్యూహాత్మక తప్పిదాల కారణంగా ఆపరేషన్ సిందూర్‌లో ప్రారంభ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని 2025 మే 30న చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ సింగపూర్‌లో అంగీకరించారు. వెంటనే ఆ వ్యూహాత్మక పొరపాట్లను సమీక్షించుకొని, లోపాలను సరిదిద్దుకున్న తర్వాత పాకిస్థాన్ లోపలికి చొచ్చుకెళ్లి కచ్చితత్వంతో దాడులను చేయగలిగామని సీడీఎస్ ఆనాడు చెప్పారు. ఇండోనేషియాలోని భారత ఎంబసీలో సైనిక ప్రతినిధిగా వ్యవహరించే ఒక అధికారి సైతం 2025 జూన్ 10న జకార్తాలో జరిగిన సదస్సులో కీలక విషయాలను వెల్లడించారు. భారతదేశ రాజకీయ నాయకత్వం ఏర్పర్చిన పరిమితుల వల్లే 2025 మే 7న భారత్ ఒక యుద్ధ విమానాన్ని కోల్పోయిందని ఆ అధికారి వ్యాఖ్యానించారు" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు.

చైనాకు మోదీ ప్రభుత్వం లొంగిపోతోంది

"ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా కార్యాచరణపరమైన మద్దతును అందించిందని 2025 జూలై 4న డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ తెలిపారు. పాక్‌కు కీలకమైన పరికరాలు, మందుగుండు సామగ్రితో పాటు ఇంటెలిజెన్స్ సమాచారాన్ని, శాటిలైట్ ఆధారిత సహాయాన్ని చైనా అందించిందని ఆయన వెల్లడించారు. అయినప్పటికీ లడఖ్‌లో సైనిక గస్తీ హక్కులను భారత్ కోల్పోవడం, రికార్డు స్థాయిలో చైనా నుంచి దిగుమతులు చేసుకోవడం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) నిబంధనలను భారత్ సడలించడం వంటి చర్యలు చైనాకు మోదీ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా లొంగిపోతోందనే సంకేతాలను ఇస్తున్నాయి. ఇవి ఆందోళన కలిగించే పరిణామాలు" అని జైరాం రమేశ్ తెలిపారు.

పాక్‌ను ఏకాకి చేయలేకపోయాం

"2008 నవంబరులో ముంబయి ఉగ్రదాడి జరిగిన తర్వాత అంతర్జాతీయ సమాజంలో పాకిస్థాన్ ఏకాకిగా మారింది. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ విస్తృత దౌత్య ప్రయత్నాలు చేసినా పాకిస్థాన్ ఏకాకిగా మారలేదు.

# జొన్న పంట అగ్నికి ఆహుతి రైతుకు భారీ నష్టం



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని బలన్‌పూర్ గ్రామ శివారులో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు ఉయిక భీంరావ్‌కు చెందిన జొన్న పంట అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిబూడిదైంది. రైతు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 40 క్వింటాలు మేర సాగుచేసిన జొన్న పంట మంటల్లో దగ్ధమై భారీ నష్టం వాటిల్లింది. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే విషయంపై పూర్తి వివరాలు తెలియరాలేదు. అయితే ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రైతులు, గ్రామస్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించినప్పటికీ అప్పటికే పంట పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న తాను అప్పులు చేసి పంట సాగు చేశానని, ఇప్పుడు అగ్నిప్రమాదంతో మొత్తం పంట నష్టపోయానని రైతు ఉయిక భీంరావ్ కన్నీటి పర్యంతమయ్యాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. గ్రామస్థులు కూడా ప్రభుత్వ అధికారులు వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించి రైతుకు న్యాయం చేయాలని డిమాండ్.

# ఆస్పత్రిని సందర్శించిన టిఆర్పి జిల్లా అధ్యక్షులు రవి పటేల్



**విజేత: జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లో ప్రభుత్వ 100 పడకల ఆస్పత్రిని తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ సందర్శించి రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు జిల్లా పరిధిలోని వివిధ మారుమూల ప్రాంతాల నుండి పేద ప్రజలు 100 పడకల ఆస్పత్రికి వస్తే తమ ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని ఆశతో వస్తున్నారని, కానీ ఇక్కడ సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత ఐదు రోజులుగా ఆస్పత్రి బాత్రూమ్‌లకు నీటి సరఫరా లేకపోవడం, మంచినీటి సమస్య ఉండడం, డాక్టర్లు సమయానికి రాకపోవడం, వచ్చినా రోగులను సరిగా పరిశీలించడం లేదని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. అలాగే బెడ్లు సరిపడా లేకపోవడం, స్కానింగ్‌తో పాటు ఇతర వైద్య పరికరాలు పనిచేయకపోవడం, వాటికి సంబంధించిన టెక్నీషియన్లు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆస్పత్రి మొత్తం పరిశీలించి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే రెడు రోజులలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి శ్రీకాంత్, మడే సంతోష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు

# మొగుళ్ళపల్లి పెట్రోల్ బంక్‌లో తాగునీటి సౌకర్యం కల్పించాలంటూ టీఆర్‌పీ నాయకుల డిమాండ్ బోనగిరి రాజేష్, కాశెట్టి రాజేష్



**విజేత:మొగుళ్లపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో వినియోగదారులకు కనీస తాగునీటి సౌకర్యం కూడా లేకపోవడం బాధాకరమని టీఆర్‌పీ నాయకులు పేర్కొన్నారు. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో వాహనదారులు పెట్రోల్ బంక్‌ను వినియోగిస్తున్నప్పటికీ తాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పెట్రోల్ బంక్‌లో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని టీఆర్‌పీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు బోనగిరి రాజేష్, మండల నాయకులు కాశెట్టి రాజేష్ డిమాండ్ చేశారు. వినియోగదారులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడం ప్రతి పెట్రోల్ బంక్ యాజమాన్య బాధ్యత అని వారు పేర్కొన్నారు.

# కొనుగోలు కేంద్రం పరిశీలన చేసిన అదనపు కలెక్టర్



**విజేత ఇల్లంతకుంట :** కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే దాన్యాన్ని రైస్ మిల్లర్లు వెంట వెంటనే అన్ లోడింగ్ చేయించాలని కలెక్టర్ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మండలంలోని పెద్దలింగాపూర్, అనంతారంలోని కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గురువారం పరిశీలించారు. ధాన్యం రాశులు, కొనుగోలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రైస్ మిల్లర్లు తమ మిల్లుల్లో హమాలీల సంఖ్యను పెంచి కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే దాన్యం లారీలను అన్ లోడింగ్ చేయించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇల్లంతకుంట మండలం చింతలకుంటపల్లి లోని లక్ష్మీ సాయి రైస్ మిల్లు, తాళ్ళపల్లి లోని రాజ రాజేశ్వర రైస్ ఇండస్ట్రీస్ లో అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ లోడింగ్, హమాలీల సంఖ్య పెంపు తదితర అంశాలపై మిల్లర్లకు పలు సూచనలు చేశారు.

# కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై బిజెపి గుండాల దాడి









### కార్యాలయంలో హుజరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఉన్నారని సమాచారంతో

### దాడికి వచ్చిన బిజెపి కార్యకర్తలు

### కారు అద్దాలు క్యాంప్ ఆఫీస్ అద్దాలు పగలగొట్టి విధ్వంసం చేసిన బిజెపి అల్లరి మూకలు

**విజేత కరీంనగర్ ప్రతినిధి :** బండి సంజయ్ కేటీఆర్ పై అన్ పార్లమెంటరీ వర్డ్స్ వాడినందుకు నేడు కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి కౌశిక్ రెడ్డి ప్రశ్నిస్తూ మాకు సంస్కారం ఉంది కాబట్టి మీలాగా మేము మాట్లాడతలేము అంటే అంత కోపం వచ్చిందే బండి సంజయ్ నించ భాష కేటీఆర్ పై అన్నప్పుడు మాకు ఎంత కోపం రావాలి మేము దాటులు చేస్తే మీరు తట్టుకోగలరా అని మేము ప్రశ్నిస్తున్నాము దొంగతనం గురించి ప్రశ్నిస్తే కేటీఆర్ ని వ్యక్తిగతంగా విమర్శిస్తారా ఒక బాధ్యతగల మంత్రి పదవిలో ఉండి కేటీఆర్ జన్మ గురించి అసభ్యకరంగా మాట్లాడడం సిగ్గుచేటు ఇలాంటి వ్యక్తులకు మనం ఓట్లు వేసి గెలిపిస్తున్నందుకు సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది కరీంనగర్ నియోజకవర్గానికి బండి సంజయ్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజా వ్యతిరేకత విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించకుండా ప్రతిపక్షమైన టిఆర్ఎస్ పార్టీని విమర్శించడం వారి అవివేకానికి నిదర్శనం బండి సంజయ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహాయం మంత్రి నా లేకుంటే రేవంత్ రెడ్డి సహాయ మంత్రి నా తేల్చుకోవాలి ఆరు సంవత్సరాల గడుపుతున్న రైల్వే ఎవర్ బ్రిడ్జి ఇప్పటికీ పూర్తికాక నత్తనడకన నడుస్తున్న దానిపై శ్రద్ధ చూపకుండా కేటీఆర్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటు ఇదిగా కూడా తొలగిస్తానన్నాడు అది లేదు కరీంనగర్ ని కరీంనగర్ చేస్తా కరీంనగర్ చేస్తా అన్నాడు అది లేదు డంపింగ్ యార్డ్ తొలగిస్తానని ప్రజలను నమ్మించి గెలిచి ఈ సమస్యలను పక్కనపెట్టి ప్రతిపక్షాలనే టార్గెట్టా విమర్శలు చేస్తూ కాలయాపన చేస్తున్నారు గంగుల కమలాకర్ లేని సమయాన్ని చూసి క్యాంప్ ఆఫీస్ పై దాడి చేయడం పిరికిపంద చర్యగా మేము భావిస్తున్నాం. కరీంనగర్లో శాంతిభద్రతలకు క్షీణించాయి ఐదు రోజుల క్రితం భారీ దోపిడీ జరిగిన ఇప్పటివరకు దొంగలను పట్టుకోలేని పోలీసులు నేడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై బిజెపి గుండాలు దాడి చేస్తూ ఉంటే చోద్యం చూస్తున్నారు బిజెపి గుండాల దాడిని చూస్తూ ఉంటే కేటీఆర్ బండి సంజయ్ పై చేసిన ఆరోపణలు నిజమని నిరూపిస్తున్నాయి కేంద్ర హోమ్ శాఖ మంత్రి కి బండి సంజయ్ అల్లుడు కాదు శాంతిభద్రతలను కాపాడాల్సిన బండి సంజయ్ తన అనుచరులతో దాడి చేయించడం సిగ్గుచేటు సంజయ్ మంత్రి పదవి నుండి వెంటనే బర్త్ఢే ఆఫ్ చేయాలని మోడీ గారిని మేము డిమాండ్ చేస్తున్నాం లేనియెడల టిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ 10 నాడు హైదరాబాదులో జరగబోయే మోడీ సభను అడ్డుకుంటారని ఈ సందర్భంగా మేము హెచ్చరిస్తున్నాం

# పాపన్నపేట పీఏసీఎస్ చైర్మన్ గా భాద్యతలను స్వీకరించిన గునిశెట్టి మల్లేశం

### పాతవారికే పగ్గాలు

### కోర్టు తీర్పుతో 35 సంఘాల్లో బాధ్యతల స్వీకరణ

**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ గా గునిశెట్టి మల్లేశం భాద్యతలు స్వీకరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) పాలకవర్గాల పదవీ కాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించారు. దీంతో పదవి కోల్పోయిన వారు హైకోర్టును ఆశ్ర యించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించే వరకు తమనే కొనసాగించాలని విన్నవించారు. దీనికి సుముఖత వ్యక్తం చేసిన కోర్టు ఎన్నికలు జరిగే వరకు తాజా మాజీలనే కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 37 సహ కార సంఘాలు, 80 వేల మంది సభ్యులు ఉన్నారు. 2019 ఫిబ్రవరిలో జరి గిన ఎన్నికల్లో గెలుపొందిన సంఘాల చైర్మన్లు, సభ్యుల పదవీ కాలం 2025 ఫిబ్రవరితో ముగిసింది. ఆ సమయంలో ఎన్నికలు నిర్వహించకుండా వారి పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడిగించారు. ఈ గడువు 2025 ఆగస్టులో ముగిసిపోయినా మరో మారు వారినే కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం డిసెంబరు 19న ప్రభుత్వం పాలక మండళ్లను ఆకస్మికంగా రద్దు చేసి ప్రత్యేకాధికారులను నియమిం చింది. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లా లోని అధ్యక్షులు కోర్టును ఆశ్రయించారు. కొత్తవారు కొలువుదీరే వరకు కొనసాగించాలని కోరారు. గత పాలక వర్గాలనే కొనసా గించాలని ఉత్తర్వులు జారీ చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు. తిరిగి ఛైర్మన్ లు కోర్టు ధిక్కరణ కేసు వేయడంతో ప్రభుత్వం జీవో నం. 597ను ఉపసంహరించుకుంటూ పాత వారికే పగ్గాలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు జిల్లాలోని 35 పీఏసీఎస్ లలో



పాలకవర్గ చైర్మన్ లుగా బాధ్యతలు స్వీకరించారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది ఎమ్మెల్యే జీఎస్సార్



**విజేత:జయశంకర్ భూపాలపల్లి :** రైతులకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి అన్నారు. గురువారం హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి,భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి ,వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అందుకోసమే రైతులకు రుణమాఫీ చేశామని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి బోనస్ కూడా అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ విషయాలు తెలిసినా తెలియనట్టుగా ప్రతిపక్ష పార్టీల నాయకులు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బి.ఆర్.ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా జిల్లాల కలెక్టర్లు, చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేముల సాయి చరణ్ గౌడ్ కు మంత్రి కొండా సురేఖమ్మ ఆత్మీయ సన్మానం



**విజేత:జయశంకర్ భూపాలాపల్లి :** ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వేముల సాయి చరణ్ గౌడ్ ను తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖమ్మ గురువారం హన్మకొండలోని రామ్ నగర్ లో గల మంత్రి స్వగృహంలో పుష్పగుచ్చం అందించి..శాలువాతో ఆత్మీయంగా సన్మానం చేశారు. బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు..కొండా దంపతుల వీరాభిమాని వేముల మహేందర్ గౌడ్ తన తనయుడితో కలిసి గురువారం మంత్రి నివాసంలో కొండా సురేఖమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖమ్మ మహేందర్ గౌడ్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన తనయుడు వేముల సాయి చరణ్ ను పలకరించారు. ఏం చదువుకుంటున్నావు..పరీక్షలు బాగా రాశావా అంటూ పలకరించడంతో..వేముల సాయి చరణ్ మంత్రి కొండా సురేఖమ్మకు బదులిస్తూ..ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పూర్తయింది మేడం..ఇంటర్ మొదటి సంవత్సరంలో మంచి మార్కులతో ప్రతిభ కనబరిచానని తెలపడంతో..ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాణించి.. భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖమ్మ వేముల సాయి చరణ్ కు సూచించి ఆశీర్వదించారు. క్రమశిక్షణతో, పట్టుదలతో, కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి..అనుకున్న లక్ష్యాన్ని నెరవేరాలని, పుట్టిన ఊరికి, కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు, తోటి స్నేహితులకు, తోబుట్టువులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చి..సమాజంలో గుర్తింపు పొందాలని మంత్రి కొండా సురేఖమ్మ వేముల సాయి చరణ్ కు సూచించారు.

# సౌరశక్తి ఆధారిత వ్యవసాయ పంపుసెట్ల వినియోగంపై రైతులకు అవగాహన

**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని రైతువేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాయికోడ్ మండలంలోని రైతు వేదిక లో విద్యుత్ శాఖ,వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పీఎం కుసుమ్ (ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్షా ఏవం ఉత్తాన్ మహాభియాన్),వ్యవసాయ యాంత్రీకరణ,డ్రోన్ స్ప్రేయర్ల వినియోగంపై గురువారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ సత్యనారాయణ మాట్లాడుతూపొలాల్లో విద్యుత్ సమస్య తలెత్తకుండా,రైతులకులాభాలను చేకూరెందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కుసుమ్ అనే పథకం ప్రవేశపెట్టిందని ఈ పథకం ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించడం,అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించి అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని,ఈ సౌరశక్తి విద్యుత్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు లభిస్తుందనినిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని,డీజిల్ పంపుల వినియోగం తగ్గుతూ రైతుల ఆదాయం పెరుగుతుందని మరిన్ని వివరాలకు టిజిఆర్ ఈ డిసిఓ జిల్లా మేనేజర్ లేదా విద్యుత్ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఏఓ సారిక



మాట్లాడుతూ మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పంటలకు మందులు డ్రోన్ స్ప్రేయర్ల పిచికారీ చేయాలని,డ్రోన్ స్ప్రేయర్ల ద్వారా తక్కువ సమయంలో అధిక విస్తీర్ణంలో పిచికారీ చేయవచ్చని,దీని ద్వారా శ్రమ మరియు ఖర్చు తగ్గడమే కాకుండాపంటలపై



సమర్థవంతమైన మందుల పిచికారీ సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సత్యనారాయణ, ఏఓ సారిక,విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది,రాయికోడ్ మండల ఎఈఓ లు మరియు రైతులు పాల్గొన్నారు.



# గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మంత్రికి వినతి

**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మటూర్ గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,సర్పంచ్ కుమారుడు మాక్సూద్ గురువారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు.

ముఖ్యంగా నీటి ఎద్దడిని నివారించేందుకు బోరు మోటార్లు బాగు చేయడం,గ్రామంలో సీసీ రోడ్లు,మురికి కాలువల నిర్మాణం,పాఠశాల మరమ్మత్తులు తదితర సమస్యలను విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పోలవరంలో ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌కు ఘన సత్కారం

**వివాహ శుభకార్యానికి విచ్చేసిన**

**ఎంపీని మర్యాదపూర్వకంగా కలిసిన కొవ్వాసు జగదీశ్వరి**



**విజేత పోలవరం :** పోలవరం మండలంలోని ఏపీ ట్రైకర్ చైర్మన్ బోరగం శ్రీనివాసులు మేనల్లుడు వివాహ శుభకార్యానికి హాజరయ్యేందుకు వచ్చిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) పుట్టా మహేష్ యాదవ్‌ను ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగదీశ్వరి ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌కు శాలువాతో ఘనంగా సత్కరించి పూల మొక్కను బహూకరించారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై కూడా ఇరువురు స్వల్పంగా చర్చించినట్లు సమాచారం. పోలవరం ప్రాంత ప్రజలతో ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ ఆత్మీయంగా మమేకమయ్యారు. వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.

## వింజరం గ్రామంలో ఒకే నెల, ఒకే గ్రామం నాలుగు సందర్శనలు

**డిప్యూటీ తాసిల్దార్ కె. శ్రీనివాసరావు**



**విజేత పోలవరం :** పోలవరం మండలం వింజరం గ్రామంలో మండల డిప్యూటీ తాసిల్దార్ కంభంపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురువారం ఒకే నెల, ఒకే గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ మండల తాసిల్దార్ శ్రీనివాస రావు మాట్లాడుతూ... మండలంలో సగటున ఒక గ్రామంలో ఉన్న భూ సమస్యలను ఒక నెలలో పరిష్కరించేందుకు కొత్త కార్యక్రమం రూపొందించింది. 'ఒక నెల, ఒక గ్రామం, నాలుగు దఫాలుగా గ్రామ సందర్శన' పేరుతో ఈ కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అలాగే ఈ సదస్సులో రీ-సర్వే, మ్యుటేషన్, అడంగల్ సవరణలు, సరిహద్దు వివాదాలపై ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు, ఫారెస్ట్ ఎఫ్ ఎస్ ఓ సోమరాజు, ఎఫ్ బి ఓ నరసింహారావు, విఆర్ఓ సింగన్న దొర, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఏపిఓ శ్రీనివాస్



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని బలన్‌పూర్ గ్రామం లో ఉపాధి హామీ పథకం పనులను ఏపిఓ శ్రీనివాస్ పరిశీలించారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనుల ప్రగతిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించి కూలీలతో మాట్లాడారు. పనులు సమయానికి పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏపిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా కూలీలు ఉదయం తొందరగా పనులకు హాజరై ఎండ ఎక్కువ కాకముందే పనులు పూర్తి చేసుకొని నీడలో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కూలీల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తోందని, తాగునీరు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. అలాగే గ్రామ ప్రజలు, కూలీలు ఉపాధి హామీ పనుల్లో చురుకుగా పాల్గొని గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. పనుల నిర్వహణలో పారదర్శకత పాటిస్తూ ప్రతి కూలీకి సరైన వేతనం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజేందర్, మెట్ పెంట హన్మంతు, మెస్రం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన పలువురు కూలీలు కూడా హాజరై పనులపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు ప్రజలకు ఉపాధి కల్పించడమే కాకుండా గ్రామ అభివృద్ధికి దోహదపడుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు.



## వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్





**విజేత,సంగారెడ్డి ప్రతినిధి :** సదాశివపేట మండలం వేంటాపురం గ్రామంలో శ్రీ పద్మావతి గోదా సమేత అద్భుత వేంకటేశ్వర స్వామివారి చతుర్థ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులతో కలిసి బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలి

**బీజేవైఎం జిల్లా నాయకులు సంగ నరేష్**



**విజేత చొప్పదండి :** కేంద్ర హోం శాఖా సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై బీజేవైఎం జిల్లా నాయకులు సంగ నరేష్ తీవ్రంగా మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూకౌశిక్ రెడ్డి తన అహంకారాన్ని పక్కన పెట్టి, నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు.రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమని, కానీ వ్యక్తిగత దూషణలకు దిగడం కౌశిక్ రెడ్డి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని విమర్శించారు. ప్రజాప్రతినిధి హోదాలో ఉండి బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకోవాలని, ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే బిజెవైయం నాయకులు , కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.కౌశిక్ రెడ్డి మాటల్లో కనీస రాజకీయ సంస్కారం లేదని, యువతకు ఆయన ఇచ్చే సందేశం ఇదేనా అని ప్రశ్నించారు.అభివృద్ధి పనుల మీద దృష్టి పెట్టకుండా, కేవలం వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లోఉండాలనిప్రయత్నించడం సిగ్గుచేటన్నారు.ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే, జిల్లా వ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి పర్యటనలను అడ్డుకుంటామని, తగిన రీతిలో బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పిఎం కుసుం పథకం రైతులు వినియోగించుకోవాలి

**చొప్పదండి ఏఈ చంద్రయ్య**






**విజేత చొప్పదండి :** చొప్పదండి మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 99 రోజులప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలుకార్యక్రమం,వ్యవసాయ క్షేత్రాలు – సౌర విద్యుత్ కేంద్రాలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ చంద్రయ్య పీఎం కుసుం పథకం ద్వారా రైతులు రెండు మెగావాట్స్ సామర్థ్యం కలిగిన సౌరప్లాంట్ఏర్పాటుచేసుకోవచ్చని తెలిపారు,సహకార సంఘాలు కూడాఈపథకంఏర్పాటుచేసుకోవచ్చని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి మమత వ్యవసాయ యాంత్రికరణ పథకం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ రైతుల వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత మాట్లాడుతు వ్యవసాయ అవసరాలకు పీఎం కుసుమ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్యాక్స్ చైర్మన్ మల్లారెడ్డి ఉద్యాన శాఖ, విద్యుత్ శాఖ సలహాలను సూచనలనుపాటించాలని,సబ్సిడీలను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలోఏఇచొప్పదండిచంద్రయ్య,ఏఇఅర్ణకొండవిద్యాసాగర్ ,ఉద్యానవన శాఖ అధికారి రోహిత్, హాకా మేనేజర్ కృష్ణయ్య ,వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య జోష్న, కవిత ,సాయిప్రసన్న,సంపత్ ,రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి



**విజేత, ఏర్గట్ల :** ఏర్గట్ల గ్రామపంచాయతీ పరిధిలో ముసలమ్మ కుంట ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏర్గట్ల మండల ఎంపీడీవో వెంకటేశ్వర్లు పరిశీలించారు. పనులు జరుగుతున్న విధానాన్ని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలను, మేట్ లను అడిగి తెలుసుకున్నారు. పనులు జరిగే ప్రాంతంలో కచ్చితంగా ఫస్ట్ ఎయిడ్ కిట్, మంచినీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఉంచాలని గ్రామపంచాయతీ సిబ్బందిని, ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఉపాధి హామీ పనులను ఉదయం 7:00 నుంచి 10 గంటల వరకు చేయాలని తద్వారా ఎండ నుండి రక్షణ పొందాలని సూచించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పనికి హాజరుకావాలని లేనిచో జాబ్ కార్డు తొలగించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆయన వెంట గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి సిబ్బంది కూలీలు, మేట్లు పాల్గొన్నారు



## చెక్ పోస్ట్ ల దగ్గర అప్రమత్తంగా ఉండాలి

**డీఎస్పీ నల్లపు లింగయ్య**





**కృష్ణ విజేత :** కృష్ణ మండలకేంద్రంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలి అని నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలి. రబి సీజన్ లో వరి కొనుగోళ్ల సమయంలో ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణకు అక్రమంగా ధాన్యం రాకుండా నిరోధించేందుకు, అలాగే బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు సరిహద్దు ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడానికి జిల్లా పరిధిలో మొత్తం ఏడు చెక్పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు డీఎస్పీ తో పాటు కృష్ణ ఎస్సై ఎస్ ఏం నవీద్ ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు చేసేదేప్పుడు?



**విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు పేరుకే ప్రారంభించారని, ఇప్పటికీ వడ్ల కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదని బీజేపీ దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్ మండిపడ్డారు, ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి దాదాపు 15 నుండి 20 రోజులు గడిచినా ఇప్పటికీ రైతుల వడ్లకు తూకం వేయడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప రైతులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలుగా ఉన్న వడ్ల రాశు లు అకాల వర్షాలకు తడిసి రైతులకు భారీ నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వడ్లను పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## చలివేంద్ర ఏర్పాటు

**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని అనంతారం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం స్థానిక సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్ చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలం మండుతున్న ఎండల దృష్ట్యా గ్రామ పంచాయతీ కి వచ్చే ప్రజలకు దాహార్తి ని తీర్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కదం జయంత్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## జూదంపై టాస్క్‌ఫోర్స్, పోలీసుల సంయుక్త దాడి

**ఇద్దరు అరెస్ట్.. నగదు- సెల్‌ఫోన్లు స్వాధీనం**

**అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు**

**మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం అన్నారం గ్రామ శివారులోని ప్రకృతి వనం వెనుక పేకాట ఆడుతున్న వారిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడి నిర్వహించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరిని అదుపులోకి తీసుకుని నగదు, సెల్‌ఫోన్లు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అరెస్టైన వారిలో దర్శనం రాజు (32), దర్శనం వినోద్‌కుమార్ (29)లు ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.8,500 నగదు, రెండు సెల్‌ఫోన్లు, 52 పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. జిల్లాలో జూదం, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు సమన్వయంతో నిరంతరం దాడులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు.

## గుండాల లా దౌర్జన్యం ఏమిటి

**మనం అసలు ప్రజాస్వామ్యం లో ఉన్నామా?**



**విజేత చొప్పదండి :** కేంద్ర ప్రభుత్వం లో ఒక బాధ్యతాయుత మైన కేంద్ర మంత్రి హోదాలో ఉన్న బండి సంజయ్ కుమార్ అనుచరులు గుండాల లా,రౌడీల లా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఇంటి పై, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనం పై విచక్షణ రహితంగా దాడులు చేయడం చూస్తుంటే అసలు మనం ప్రజాస్వామ్యం లో ఉన్నామా అనిపిస్తుందని, వెంటనే దాడులు జరిపిన వారిని అరెస్ట్ చేసి కటినంగా శిక్షించాలని చొప్పదండి పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు బత్తిని సంపత్ కోరారు.ఈ మేరకు గురువారం చొప్పదండి లో విలేకరుల తో మాట్లాడుతూ బండి సంజయ్, రేవంత్ రెడ్డి లు బి ఆర్ ఎస్ అగ్ర నాయకులను ఉద్దేశించి నోటికి వచ్చినట్లు మాట్లాడిన, దాడులు జరిపిన పోలీసులు స్పందించక పోవడం విచారకరం అని సంపత్ అన్నారు. పోలీసుల సమక్షంలో దాడులు అంత భయంకరంగా జరిగిన చూస్తూ ఊరుకోవడం దారుణం అన్నారు. ఇలాంటి దాడుల కు మేము భయపడేది లేదని, ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటామని సంపత్ అన్నారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## పదవ తరగతిలో ప్రతిభ, విద్యార్థి సంతోష్ కుమార్‌కు అభినందనలు



**విజేత చిలకలూరిపేట :** ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో పట్టణానికి చెందిన అన్నపురెడ్డి సంతోష్ కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచారు. సంతోష్ కుమార్ మొత్తం 521 మార్కులు సాధించి తన సత్తా చాటారు. ఈ సందర్భంగా విద్యార్థి తన తండ్రితో కలిసి ప్రదాత మండలనేని చరణ్ తేజ ని వారి కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిశారు.సంతోష్ కుమార్ సాధించిన ఈ విజయానికి అభినందనలు తెలుపుతూ, చరణ్ తేజ విద్యార్థిని ప్రత్యేకంగా సత్కరించారు. విద్యార్థి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. చదువు పట్ల సంతోష్ కుమార్ చూపిన శ్రద్ధ, క్రమశిక్షణ ఇతర విద్యార్థులకు ఆదర్శమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమను ఆదరించి అభినందించినందుకు విద్యార్థి మరియు వారి తండ్రి చరణ్ తేజ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# రోడ్డుపై వెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు

స్థానికుల్లో భయాందోళన




**విజేత కృష్ణ :** కృష్ణ మండలం గుడెబాల్లూరు గ్రామ టైరోడ్డు ప్రధాన రహదారిపై గురువారం మధ్యాహ్నం వెళ్తున్న ఓ స్కార్పియో కారులో ఒక్కసారిగా పొగలు, మంటలు చెలరేగాయి. కర్ణాటక రిజిస్ట్రేషన్ నంబర్ గల ఈ వాహనం ఇంజన్ భాగంలో నుండి దట్టమైన పొగలు రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, రద్దీగా ఉన్న రోడ్డుపై వెళ్తుండగా కారు బానెట్ నుండి ఒక్కసారిగా పొగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే కారును పక్కకు ఆపాడు. విషయం గమనించిన స్థానిక యువకులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కొందరు ఇసుక, దుమ్ము చల్లి మంటలు అదుపు చేసే ప్రయత్నం చేశారు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు కారులో కుటుంబం సభ్యులు ఉన్నారు అయితే కారు ఇంజన్ భాగం పూర్తిగా దగ్ధమైనట్లు తెలుస్తోంది ఇంజన్ మరియు బ్యాటరీ ఓవర్ హీట్ అవ్వడం లేదా షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని భావిస్తున్నారు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వాహనాన్ని పరిశీలించారు పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది స్థానికులు వాహనాన్ని పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య వర్ధంతి



**విజేత జీలుగుమిల్లి :** మండల కేంద్రం జీలుగుమిల్లిలో దాసరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తొలి దళిత ముఖ్యమంత్రి, దాసు జాతి ముద్దుబిడ్డ దామోదరం సంజీవయ్య వర్ధంతి గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు నేలటూరి సత్య మాస్టర్ మాట్లాడుతూ యువకులంతా సంజీవయ్య స్ఫూర్తితో కష్టపడి చదివి స్థాయికి ఎదగాలని కోరారు. అదేవిధంగా అర్చకత్వమే ఉపాధిగా జీవిస్తున్న మాల దాసర్లు కు దేవాదాయ ధర్మాదాయ శాఖలో ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రి గా, పార్లమెంటేరియన్ గా, ఏఐసిసి అధ్యక్షుడిగా దేశానికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. దాసులంతా ఐక్యంగా ఉండి అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాసి సంక్షేమ సంఘం సభ్యులు గడ్డం రామదాసు, జెట్టి రామకృష్ణ, ఉర్ల బాబి, కిరణ్, కోరం చెన్నకేశవ, బట్టు సందీప్, రాకేష్, పాలకొండ నరసింహ, బంటి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందనలు, బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే షాజాహాన్ బాషా



**విజేతరామసముద్రం :** రామసముద్రం మండలంలోని ప్రభుత్వపాఠశాలల్లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను మదనపల్లి ఎమ్మెల్యే నివాసంలో గురువారం మదనపల్లి ఎమ్మెల్యే షాజాహాన్ బాషా అభినందనలు తెలిపి ఘనంగా సన్మానం చేసి బహుమతులు ప్రధానం చేసి ప్రశంసించారు . ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులకు అల్పా హార విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే షాజాహాన్ బాషా మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు చక్కటి విద్యాబోధన చేసి పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయడం వల్లె 2025 - 26 పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధ్యమైందని ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ బడుల్లో చదివి కూడ ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చని విద్యార్థులు నిరూపించారని, విద్యార్థులు భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు,విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనికీ జలధార, జలహారతి పనులను పరిశీలించిన ఎంపిడివో లతీఫ్ ఖాన్




**విజేతరామసముద్రం :** అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని ప్రభుత్వ వైద్యశాలను ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ గురువారం ఆకస్మిక తనికీ చేశారు, ఆసుపత్రిలో రిజిస్టర్ లను పరిశీలించి విధులు నిర్వహిస్తున్న డాక్టర్ లను వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆసుపత్రి లో వైద్యం చేసుకుంటున్న వారిని ఎలా వైద్యం అందిస్తున్నారు అడిగారు, ఆసుపత్రిలో డాక్టర్ లు సరైన సమయాల్లో వైద్యం అందిస్తున్నారని తెలిపారు, అలాగే ఆర్. నడింపల్లె గ్రామ పంచాయతీ లోని చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన జలధార జలహారతి పనులను మండల ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు .జలధార జలహారతి లో భాగంగా మండలంలో .ఆర్ నడింపల్లె గ్రామ సమీపంలోని జరుగుతున్న ఫిడర్ ఛానల్ పనుల ఎంపిడిఓ లతీఫ్ ఖాన్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ ఉపాధి హామీ కూలీల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని కూలీలకు చలువ పందిళ్ళు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ నిమ్మ జ్యూస్ లను వెంట తెచ్చుకోవాలని ఉపాధి కూలీలకు తెలియజేసారు,అనంతరం భూగర్భ జలాల ఏ స్థాయిలో ఉన్నాయి, ఏయే పంటలు పండిస్తున్నారు,వాటి ఆదాయ వ్యయాలను గూర్చి రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్,ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన రైతులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.మొక్కజొన్న

# ఇండ్ల గణన స్వీయ నమోదు చేసుకోవాలి

రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** భారత ప్రభుత్వం జన గణన - 2027లో భాగంగా ప్రారంభమయ్యే మొదటి దశ ఇండ్ల జాబితా ఇండ్ల గణన యొక్క స్వీయ నమోదు ప్రక్రియలో జిల్లా ప్రజలు, అధికారులు బాధ్యతగా పాల్గొనాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి తన ఛాంబర్ లో ఇండ్ల గణన యొక్క స్వీయ గణన ద్వారా తమ వివరాలను పోర్టల్ లో నమోదు చేశారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యావంతులు, ప్రజలు అందరూ ఇండ్ల గణన స్వీయ నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఇండ్ల గణన స్వీయ నమోదు కోసం మే 10వ తేదీ వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుందన్నారు. ష్ట్రీజూం://ంవ.ఎవఅ-ంబం.స్త్రశీజ.ఱఅ పోర్టల్ ద్వారా ఎవరికి వారు ఇండ్ల గణన స్వీయ నమోదు చేసుకోవచ్చని తెలిపారు. భారత ప్రభుత్వం జన గణన - 2027 ప్రక్రియను రెండు దశలలో చేపడుతోందని తెలిపారు. మొదటి దశలో మే 11 నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన చేస్తారని కలెక్టర్ వివరించారు. రెండవ దశలో 2027 ఫిబ్రవరి 9వ తేదీ నుండి 28 వ తేదీ వరకు జనాభా గణన, కులగణన ఉంటుందన్నారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ 26 నుండి ఇండ్ల గణన యొక్క స్వీయ గణన ప్రారంభం అయినదని అన్నారు. ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొనాలని ఆమె కోరారు. ఇండ్ల గణన కోసం 11 మే 2026 నుండి 09 మే 2026 వరకు మీ ఇంటి వద్దకు వచ్చే నమోదు అధికారికి అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు. జన గణన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజలందరూ తప్పనిసరిగా స్వీయ నమోదు చేసుకుని, ఇండ్ల గణనకు వచ్చే అధికారికి సరైన సమాచారాన్ని ఇచ్చి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కోరారు. స్వయంగా వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్ అనేది రాష్ట్రంలో ఇండ్ల గణన ప్రారంభం కావడానికి సరిగ్గా 15 రోజులు ముందు నుంచి ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వీయ గణనలో భాగంగా పౌరులు సెన్సస్ పోర్టల్ లో ఉన్న 33 ప్రశ్నలకు వివరాలను స్వయంగానమోదు చేసుకోవచ్చని తెలిపారు. స్వీయ గణన గురించి యువత, విద్యార్థులు అందరికీ అవగాహన కలిగించాలని అన్నారు. ఈ డేటా ఆధారంగానే ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు కార్యక్రమం




**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** మండలంలోని ఎర్రవరం,కొత్త ఎర్రవరం గ్రామాలలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే నమోదు కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.కొత్త ఎర్రవరం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని పి ఎం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.కన్నబాబు,ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.నెహ్రూ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న విద్యా విధానాలు, ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలు, విద్యార్థులకు లభిస్తున్న ప్రోత్సాహకాలను తల్లిదండ్రులకు వివరించారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించిన ఉత్తమ ప్రతిభను తెలియజేస్తూ బడి ఈడు కలిగిన ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మైరాల కనకారావు,ఆకుల నాని పాల్గొని ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ విద్యా ప్రాధాన్యతను వివరించి తల్లిదండ్రులను చైతన్య పరిచారు.ఈ సందర్భంగా పి ఎం శ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. కన్నబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో అత్యున్నత ప్రమాణాల విద్య అందిస్తున్నామని,తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు.అలాగే విద్యార్థుల నమోదు పరంగా ప్రభుత్వ పాఠశాలలు పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.జ్యోతి,దేవదేవి,అడబాల శ్రీనివాస్ పాల్గొన్నారు.అదేవిధంగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి





సత్తుపల్లి నుంచి ప్రత్యేక వాహన సదుపాయం: బీజేపీ నేతల పిలుపు

**విజేత,సత్తుపల్లి :** ఈ నెల 10 న ఆదివారం సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ప్రజాప్రయోజనాల కోసం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు, ఇప్పటికే పూర్తైన అనేక ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఈ సభకు హాజరవుతున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన ప్రధాని మోదీ పాల్గొననున్న ఈ సభ చారిత్రాత్మకంగా నిలవనుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. సభకు హాజరుకావాలనుకునే వారి కోసం సత్తుపల్లి నుంచి ప్రత్యేక వాహన సదుపాయం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆసక్తి గల వారు వివరాల కోసం పట్టణ అధ్యక్షుడు విజయ్ బానోత్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ విషయాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శులు మంద శివ యాదవ్, నాగమౌనిక, సాయి యాదవ్, సుబ్రమణ్యం, అశోక్, పెద్ది రాజు, ఎస్‌కే రహీమ్ తుల్ల, మన్నేని నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతుల ఆవేదన.. పంటకు నిప్పుపెట్టి నిరసన



**విజేత నల్లబెల్లి :** ఆరుగాలం కష్టపడి మొక్కజొన్న పండించిన రైతన్నకు చివరకు నిరాశే ఎదురైంది. రోజులు గడుస్తున్నా కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో ఆగ్రహం చెందిన రైతులు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో తమ పంటకు నిప్పుపెట్టి నిరసన వ్యక్తం చేశారు. అప్పులు తీర్చుకోవాలనే ఆశతో పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే, కొనుగోళ్లు లేక బస్తాల ఖర్చులు, రవాణా వ్యయాలతో మరింత అప్పుల్లో కూరుకుపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఈ క్రమంలో నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ట్రాక్టర్లు అడ్డంగా పెట్టి రైతులు రాస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కాంటాలు నిర్వహించి రైతుల పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మద్దతుగా వామపక్ష నాయకులు ధర్నాలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.సమాచారం అందుకున్న స్థానిక తహసిల్దార్ ఉప్పు కృష్ణ ఘటన స్థలానికి చేరుకుని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. రాస్తారోకో కారణంగా ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడగా, ఎస్సై సాయి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు దామ సాంబయ్య, మార్త నాగరాజు తదితరులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కరీంనగర్లో పోలీసులు లాటి చార్జ్



**విజేత, కరీంనగర్ :** కరీంనగర్లో టిఆర్ఎస్ బిజెపి నాయకులు మధ్య పోటాపోటీ ఆందోళనలు తీవ్ర ఘర్షణకు దారితీసాయి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాటి ఛార్జ్ చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు ప్రస్తుతం కరీంనగర్లో పోలీసులు భారీగా మోహరించి శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

# వైశాఖ బహుళ పంచమి సందర్భంగా శ్రీ గురు పీఠం లో ప్రత్యేక పూజలు!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరులోని శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం గురుపరంపర పంచవటి సహిత శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ప్రధాన అర్చకులు శ్రీ శాస్తుల నటరాజ్ శర్మ మరియు శ్రీ శాస్తుల శ్రీ హర్ష ఆధ్వర్యంలో ఉదయం ఆరు గంటల 30 నిమిషాలకు శ్రీ షిరిడి సాయిబాబా కాకడ ఆరతి ఇవ్వడం జరిగినది. తదుపరి శ్రీ శాసుల నటరాజ్ శర్మ చే బాబా అభిషేకము అలంకరణ మరియు బాబా గారి ఉత్సవ మూర్తికి అభిషేకం శతనామార్చన నివేదన అనంతరం ఆరతి సమర్పించడం అయినది. శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం లో శ్రీ శాస్త్రుల శ్రీ హర్ష చే మూలమూర్తుల అభిషేకము అలంకరణ అర్చన ఆరతి సమర్పించడమైనది. తదుపరి శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం ఉత్సవమూర్తులకు మహన్యాస పూర్వక అభిషేకం తదుపరి శతనామార్చిన నివేదన తో ఆరతి సమర్పించడం అయినది. శ్రీ పంచవటిలోని దత్తాత్రేయ స్వామి, శ్రీ ధన్వంతరి, శ్రీ మహాలక్ష్మి శ్రీ దుర్గా మాత, శ్రీకృష్ణ పరమాత్మ, వటపత్ర సాయి, శ్రీమహావిష్ణువు దివ్యమూర్తులకు అభిషేక అర్చన నివేదనతో ఆరతి సమర్పించడమైనది. మధ్యాహ్నం శ్రీ షిరిడి సాయిబాబా మధ్యాహ్న ఆరతి లో అశేష భక్తులు పాల్గొని బాబా రతిని ఆలపించారు . భక్తులందరూ కొద్ది సమయం సత్సంగంలో పాల్గొని శ్రీ సాయినాధుని ఆశీస్సులు తీర్థ ప్రసాదములు స్వీకరించడం అయినది. తదనంతరం శ్రీ గురు పీఠంలో నిరంతరంగా ప్రతి గురువారం జరిగే అన్న ప్రసాద వివరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి శ్రీ గురు పీఠం ట్రస్ట్ సభ్యులు శ్రీ జిన్నారం పెద్దగౌని సూర్య కుమార్ గౌడ్, ఉమారాణి, స్వరాజ్యలక్ష్మి, గూడూరు గ్రామపంచాయతీ సర్పంచ్ బేగరి నర్సయ్య కొండల్,కుమ్మరి శ్రీకాంత్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొనడం జరిగింది. భక్తులందరికీ శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ శ్రీ శివ కుమార్ గౌడ్ రమాదేవి దంపతులు అభినందనలు తెలిపారు.



# సౌరవిద్యుత్ పథకాలతో రైతులకు ఎంతో మేలు!




**విజేత మామడ:** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు సంయుక్తంగా మండలంలోని కొరిటికల్ గ్రామంలో రైతువారం కార్యక్రమం నిర్వహించారు.అన్నదాత - విద్యుత్ ప్రధాత గా వివరిస్తూ సోలార్ పంప్ సెట్ ప్రదర్శన నిర్వహించారు.పంపుసెట్లకు సౌర విద్యుత్ వినియోగం ద్వారా విద్యుత్ వ్యయం తగ్గడమే కాకుండా అదనపు విద్యుత్ ను సరఫరా చేసి రైతులు అదనపు ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. సౌర విద్యుత్ వినియోగం పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో బాలు నాయక్ (వ్యవసాయ జాయింట్ డైరెక్టర్) అంజు ప్రసాద్( జిల్లా వ్యవసాయ అధికారి)రమేష్ రెడ్డి (డిసిసి కార్యదర్శి) నిర్మల్ చిన్నారెడ్డి (పీఏసీఎస్ చైర్మన్)సోమ బీమ్ రెడ్డి (ఏఎంసీచైర్మన్) రాజేశ్వర్ సర్పంచ్‌భీమ్ రెడ్డి (నిర్మాతల సంస్థ మాజీ ప్రతినిధి)లింగా రెడ్డి (ఆత్మ డైరెక్టర్ ) మరియు రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్తు కేంద్రాలుగా మారాలి

**గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి. రైతులకు తక్కువ ఖర్చుతో విద్యుత్ సరఫరా అందుతుంది.**




**విజేత, ఇబ్రహీంపట్నం :-** వ్యవసాయ క్షేత్రాలు సౌర విద్యుత్తు కేంద్రాలుగా మారాలని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా అబ్దుల్లాపూర్ మెట్ రైతు వేదిక లో నిర్వహించిన అన్నదాత – విద్యుత్ ప్రదాత పై రైతులకు ప్రజలకు విద్యుత్ పంపిణీ కి సంబంధించిన ప్రభుత్వ పథకాలపై విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశం లో చిలుక మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎం – కుసుమ్ పథకం ద్వారా సౌర విద్యుత్తును రైతుల భూమిలో సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం నుండి మంచి సబ్సిడీ వస్తుందని అన్నారు. దీని ద్వారా ప్రభుత్వంకి విద్యుత్ సరఫరా చేయవచ్చని దాని ద్వారా రైతులకు లక్షల రూపాయల ఆదాయం వస్తుందని తెలిపారు. ఇప్పటికే ప్రజా ప్రభుత్వంలో గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల విద్యుత్ ను ఉచితంగా అందిస్తోంది అన్నారు. ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలని చూడడమే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని అన్నారు. విద్యుత్ అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు అందుబాటులో ఉండేలా పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర చారి, సర్పంచ్ లు జక్క రవీందర్ రెడ్డి, కోట ప్రభాకర్ రెడ్డి, అల్లే ఐలయ్య యాదవ్, ఏడిఈ శ్రీనివాస్, ఏఈ లు నరేందర్, రాములు, మండల వ్యవసాయ శాఖ అధికారి పల్లవి తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్' ఉంటేనే వేగవంతమైన అభివృద్ధి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి**

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పశ్చిమ బెంగాల్, అస్సాం, పాండిచ్చేరి తరహాలోనే తెలంగాణలో కూడా 'డబుల్ ఇంజన్ సర్కార్' ఉంటేనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అన్నారు. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తెలంగాణ పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా మే 10 న మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ఇందూర్ జిల్లా నుండి ఎంపీ అర్వింద్ ధర్మపురి ఆధ్వర్యంలో సుమారు 15,000 మంది కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లనున్నారని తెలిపారు. అలాగే ఈ చారిత్రాత్మక బహిరంగ సభకు నిజామాబాద్ జిల్లాలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఒక్కో ఇంటికి రూ.1,60,000 తో పాటు ఈజీఎస్ కింద మరో రూ.60,000 మొత్తంగా రూ.2,20,000 అందిస్తోందని, కేంద్రం ఇస్తున్న నిధులను ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తన వంతుగా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్రం నేరుగా సర్పంచుల ఖాతాల్లో వేస్తున్న నిధులను, రాష్ట్ర ప్రభుత్వం తన ఖజానా ఖాళీ అవ్వడంతో అక్రమంగా ఫ్రీజ్ చేసి మళ్లించుకుంటోందన్నారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాలను చూసి ప్రస్తుత రేవంత్ ఉద్దీన్ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే రాష్ట్రంలో లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించడానికి వెనుకాడుతోందని ఎద్దేవా చేశారు. 2016 లో కేవలం 3 సీట్లు ఉన్న పశ్చిమ బెంగాల్‌లో కార్యకర్తల కష్టంతో 2026 నాటికి 200 పైచిలుకు సీట్లు ఎలా సాధించామో, తెలంగాణలో కూడా ప్రస్తుతం ఉన్న 8 సీట్ల నుండి వచ్చే ఎన్నికల్లో 80 కాదు.. ఏకంగా సెంచరీ (100o) సీట్లతో అధికారంలోకి రావడం ఖాయమన ధీమా వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో పోతన్ కార్ లక్ష్మీనారాయణ, నగ్గోల్ల లక్ష్మీనారాయణ, న్యాలం రాజు, ప్రమోద్ కుమార్, నాయిడి రాజన్న, బద్దంకిషన్, పుట్ట వీరేందర్, బీలోజి నాయక్, అనంతరెడ్డి, పడాల భూపతి, అంబదాస్ రావు, పసునూరి రమేష్, ఇప్పాకాయల కిషోర్, యాదాల నరేష్, అమంద్ విజయ్ కృష్ణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ పార్టీలో చేరిన అర్వాయ్యపల్లి సర్పంచ్ మాలోతు రామ్‌లాల్



**విజేత నల్లబెల్లి :** నల్లబెల్లి మండలం అర్వాయ్యపల్లి గ్రామపంచాయతీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ మాలోతు రామ్‌లాల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామ్‌లాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు మరింత దగ్గరగా ఉండి సేవ చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్‌లో చేరుతున్నానన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పనిచేసే పార్టీ అని, గ్రామస్థాయిలో పార్టీ మరింత బలపడుతోందని తెలిపారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. రామ్‌లాల్ వంటి ప్రజాబలం ఉన్న నాయకుడు పార్టీలో చేరడం వల్ల అర్వాయ్యపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాలోతు రమేష్, టీ సమ్మయ్య నాయక్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. రామ్‌లాల్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఫాగింగ్ మిస్ట్ యంత్రాలను ప్రారంభించిన సీపీ







**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఫాగింగ్ మిస్ట్ యంత్రాల ద్వారా సుమారుగా మూడు నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతను తగ్గించుకోవచ్చని వేసవి నుంచి కాస్త ఉపశమనం లభిస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. వేసవి కాలంలో తీవ్ర ఎండల ప్రభావంతో ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నగరంలో పలు కూడళ్ల వద్ద ఎండ తీవ్రతను తగ్గించడానికి ఫాగింగ్ మిస్ట్ యంత్రాలను ఏర్పాటు చేయించారు. కోర్ట్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేయించిన యంత్రాన్ని గురువారం సీపీ ప్రారంభించారు. కమిషనర్ ఏర్పాటు చేసినటువంటి మిస్ట్ యంత్రాల పనితీరును ట్రాఫిక్ సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బందికి ఎల్లవేళలా ఆరోగ్య రీత్యా ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడానికి తగు చర్యలు తీసుకొని, సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. మిస్ట్ యంత్రాలను ఏర్పాటు చేయడానికి సహకరించిన వాసవి క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ప్రసాద్, అశోక్ సిబ్బంది అనిల్, రహీం, నరేష్ షాకీర్, గాంధీ శంకర్ లు పాల్గొన్నారు.

# రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ భవేష్ మిశ్రా..



**విజేత మామడ:** మండలంలోని రాయదారి గ్రామ సమీపంలోని రైస్ మిల్లును గురువారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులోని స్టాక్ వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా ధాన్యన్ని కొనుగోలు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత స్థానాలకు చేరుకుంటారు

**గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు**

**ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి టాపర్లకు సత్కారం**





**విజేత. గోపాలపురం :** విద్య తోనే సమాజంలో గుర్తింపు మంచి స్థానం లభిస్తుందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారుప్రకాశరావుపాలెం గ్రామంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు.పదవ తరగతిలో 550 పైగా మార్కులు సాధించి ప్రతి పాఠశాలలో మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ఎమ్మెల్యే అభినందించారు."కష్టపడి చదివితే జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవచ్చుమన జీవితాన్ని మార్చేది చదువే అని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు.విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం అందిస్తూ ప్రతి ఒక్కరికీ గిఫ్ట్‌లు, భోజన వసతి ఏర్పాటు చేసి ఆత్మీయంగా సత్కరించారు.

# బిజెపి జనాగ్రహ సభను విజయవంతం చేయాలి

**బిజెపి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప**



**విజేత కృష్ణ :** కృష్ణ మండలంలోని కృష్ణ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమం లో హైదరాబాదులోని సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో మే 10న ఏర్పాటు చేసిన జనాగ్రహ సభను విజయవంతం చేయాలని బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ దీక్షిత్ కుమార్ మరియు మండల బిజెపి అధ్యక్షులు నల్లే నర్సప్ప అధ్యక్షతన చలో పెరేడ్ గ్రౌండ్ వాల్ పోస్టర్ ను విడుదల చేస్తూ మండల పార్టీ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు జనాగ్రహ సభకు ముఖ్యఅతిథిగా వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీగారు రాష్ట్రంలో దాదాపు 7800 – 8000 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయనున్నారని ఆయన తెలిపారు మహబూబ్నగర్ పార్లమెంట్ లోనే దాదాపుగా 300 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేయనున్నారని వారు తెలిపారు ముఖ్యంగా కృష్ణ మండలం లోని గుడేబల్లూర్ నుండి మహబూబ్నగర్ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి పనుల ప్రారంభోత్సవం మరియు కృష్ణ మీదుగా వెళ్లే వాడి నుండి గుంతకల్లు వరకు వెళ్లే నాలుగు రైల్వే లైన్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన అంకురార్పణ చేస్తారు కాబట్టి పార్టీ శ్రేణులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ జనాగ్రహ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమం లో బిజెపి జాతీయ మరియు మండలం నాయకులు పాల్గొన్నారు

# అకాలవర్షంతో అన్నదాతల ఆందోళన



**విజేత మామడ:** గురువారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా చల్లబడి ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది.జనాలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.దీంతో మండల కేంద్రంతో పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అప్రమత్తమై ధాన్యం తడవకుండా నానా తంటాలు పడి టార్పాలిన్ కవర్లు కప్పారు. సరిగ్గా పంట కోతకొచ్చి చేతికి అందీ అందగానే అకాల వర్షం ద్వారా రైతులు ఆందోళన చెందుతున్నారు.

# నల్లబెల్లి మండలానికి ఆధార్ సెంటర్ అవసరం ప్రజలు ఇబ్బందులతో అలమటింపు







**నల్లబెల్లి విజేత :** 29 గ్రామపంచాయతీలు, దాదాపు 60 వేల జనాభా ఉన్న నల్లబెల్లి మండలంలో ఆధార్ సెంటర్ లేకపోవడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు దారితీస్తోంది. చిన్న చిన్న సవరణలకైనా దూరంలోని పట్టణాలకు వెళ్లాల్సి రావడంతో వృద్ధులు, మహిళలు, విద్యార్థులు భారీ కష్టాలు పడుతున్నారు. రోజువారీ కూలీలు ఆధార్ సేవల కోసం పని మానుకుని వెళ్లే పరిస్థితి ఏర్పడింది. సమీప కేంద్రాల్లో పెరిగిన రద్దీ వల్ల గంటల తరబడి క్యూ లైన్లలో నిలబడాల్సి వస్తోంది. అత్యవసర అవసరాల్లో ఆధార్ సవరణలు ఆలస్యమవడంతో ప్రభుత్వ పథకాలు పొందడంలో కూడా అవరోధాలు ఎదురవుతున్నాయి. పుట్టిన తేదీ, చిరునామా, బయోమెట్రిక్ నవీకరణ కోసం ప్రజలు తీవ్ర ఆర్థిక భారం భరిస్తున్నారు. నల్లబెల్లి వంటి పెద్ద మండలంలో ఆధార్ సెంటర్ లేకపోవడం అమానుషంగా ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మండల కేంద్రంలో స్థిర ఆధార్ సెంటర్‌ను మంజూరు చేసి వేలాది కుటుంబాల ఇబ్బందులను తొలగించాలని నివాసితులు డిమాండ్ చేస్తున్నారు.ద

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు




**విజేత,సత్తుపల్లి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వ్యవసాయ మార్కెటింగ్ మరియు సహకార పరపతి సంఘాల ఆధ్వర్యంలోని కొత్తూరు లోని రైతు వారోత్సవాల్లో, సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. రైతుల ఆర్థికాభివృద్ధి, పంటలకు గిట్టుబాటు ధరలు, మార్కెటింగ్ సదుపాయాల మెరుగుదల కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయరంగ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.

# బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత!

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జాలిగం రాకేష్!!**





**విజేత,శివంపేట :** అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. 131- కుత్బుల్లాపూర్ డివిజన్ కు చెందిన సీ.నారాయణ తండ్రి లేట్ సత్యమ నాయుడు కు రూ.2,00,000/- (రెండు లక్షలు) మంజూరు కాగా ఎల్వోసీ పత్రాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో పాటు జాలిగం రాకేష్ బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజక యూత్ మాజీ అధ్యక్షులు దూదుమెట్ల సోమేశ్ యాదవ్,కిషోర్ చారి, సత్తిరెడ్డి, నరసింహ రెడ్డి, నజీర్,ఆంజనేయులు, అజయ్,వెంకట్, రమణారెడ్డి, రవి,రాము,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సాలూరా చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల సాలూర గ్రామ సరిహద్దు లోని చెక్ పోస్ట్ ను గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. బక్రీద్ పండుగలో మూగ జీవాలు, వరి ధాన్యం ట్రాన్స్ పోర్టు నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అక్రమ రవాణా, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ముఖ్యంగా అనుమానాస్పద వస్తువులు, నిషేధిత పదార్థాలు, అక్రమ నగదు రవాణా, ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. తనిఖీల సమయంలో ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి, సరైన భద్రతా పరికరాలు ఉపయోగించాలని సూచించారు అదేవిధంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ భద్రత విషయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని, రిఫ్లెక్టర్ జాకెట్లు ధరించడం, ట్రాఫిక్ నియంత్రణలో సమన్వయంతో వ్యవహరించడం అవసరమని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో చెక్‌పోస్టులు కీలక పాత్ర పోషిస్తాయని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీలలో బోధన్ ఏ.సి.పి శ్రీనివాస్, బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందేర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారి వైద్యానికి ఐదు లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే సత్యం



**విజేత, కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఉప్పర మల్యాలకి చెందిన లంక దాసరి శంకర్ కుమార్తె రిసాశ్రీ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్పందించారు నిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూపాయలు ఐదు లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అందజేశారు పేదలకు వైద్యం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సత్యం తెలిపారు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# రంగాపురంలో కాంగ్రెస్ జోష్ బిఆర్ఎస్, బీజేపీకి భారీ షాక్



**నల్లబెల్లి విజేత :** మండలం రంగాపురం గ్రామంలో రాజకీయ వేడి పెరిగింది. గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్, బీజేపీ నాయకులు నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్, జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన చేరికలు గ్రామంలో రాజకీయ సంచలనంగా మారాయి.బీజేపీకి చెందిన రాపర్తి రాజు, బలభద్ర రాజు, రాపర్తి అనిల్, చీకటి మురళి, ఉప్పుల ప్రణీత్, పెండ్యాల అనిల్ కాంగ్రెస్ కండువా కప్పుకోగా,బిఆర్ఎస్‌కు చెందిన కాలువ రాజిరెడ్డి, కాల్వ శ్రీనివాస్ రెడ్డి, క్యాతం రాజశేఖర్, కందకట్ల యాదగిరి, పెద్దోజు సంతోష్ చారి, క్యాతం శ్యామ్, కందగట్ల సంతోష్, గుగ్గిల రాఘవేంద్ర చారి, కోడేపాక మల్లయ్య, ఉప్పుల సాంబయ్య, పోలోజు తిరుపతి, ఐర్నేని సరళ, కారం నిర్మల, బండారి రాజు, ఉప్పుల శ్రీను, పసుపులేటి సారయ్య, లౌడియా రమేష్, కందగట్ల సమ్మయ్య, దోర్నాల రవి, కోటగిరి విజయ్ తదితరులు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జెట్టి రామ్మూర్తి, కుసుంబ రఘుపతి, సర్పంచ్ ఒరుగంటి మాధురి రాజు, గూగులోత్ రాజు, కోడేపాక పోశాలు, మందల సుజాత సతీష్, మార్త రాజేందర్, రాపర్తి మల్లయ్య, గూగులోతు హేమ నాయక్, కోడేపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ కు ఆవులను వధించవద్దు గీయాస్ మొహీనుద్దీన్ పిలుపు.



**విజేత, కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు రేకుర్తి మదర్స ప్రిన్సిపాల్ ముక్తి మహమ్మద్ గియాస్ మొహిద్దీన్ బక్రీద్ సందర్భంగా ముస్లిం సమాజానికి చట్టాలను గౌరవించాలని పిలుపునిచ్చారు ఖుర్బనిలో ఆవులను వదించడం చట్టరీత్యా నేరమణి ఇతర మతాల మనోభావాలక భంగం కలగకుండా ఇస్లాం బోధనలు పాటించాలని సూచించారు బక్రీద్ సమయంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని గోవుల విక్రాయ లపై జాగ్రత్తలు తీసుకోవాలని చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# గణపురం నిరుపేద మృతుల కుటుంబాలకు హైదరాబాద్ ప్రవీణ్ రెడ్డి చేయూత







## మానవత్వం చాటుకున్న డాక్టర్ సత్యనారాయణ తనయుడు

**విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన నిరుపేదమృతుల కుటుంబాలకుహైదరాబాద్‌లో నివసిస్తున్నప్రవీణ్ రెడ్డి తన మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందించారు. డాక్టర్ సత్యనారాయణ కుమారుడైన ప్రవీణ్ రెడ్డి ఆ కుటుంబాల కష్టాలు తెలుసుకుని స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.ప్రవీణ్ రెడ్డి సూచన మేరకు వారి మిత్రబృందం దిండు ప్రకాష్,పోషల మహేష్ గౌడ్ గడ్డమీది హరీష్ , బీసీ సంఘం జిల్లా నాయకులుఅవుసుల దేవేందర్.ఈ కార్యక్రమంలో పాల్గొనిమృతుల కుటుంబ సభ్యులకునేరుగా ఆర్థిక సహాయం అందజేశారు. సహాయం అందుకున్న కుటుంబాలు ప్రవీణ్ రెడ్డితో పాటు సహకరించిన మిత్రబృందానికి కృతజ్ఞతలు తెలిపారు. దుఃఖంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచి మానవత్వం చాటుకోవడంఅభినందనీయమని గ్రామస్తులు అన్నారు.

# ప్రమాద బాధితులను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బోడా వెంకట్



**విజేత గోపాలపురం :** గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలశీ చిన్నయిగూడెం లో నిన్న కూలీలతో వెళ్తున్న ఆటో బోల్తాపడిన నేపథ్యంలో క్షతగాత్రులను కొయ్యలగూడెం లలిత ప్రియా హాస్పిటల్ లో చికిత్సపొందుతున్న వారిని మరియు డిశ్చార్జ్ అయిన వారిని చిన్నాయగూడెం లోని వారి స్వగృహాల్లో పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బోడా వెంకట్, కేకేసి ఉపాధ్యక్షుడు విల్లూరి వెంకట రమేష్, పిసిసి సభ్యులు జ్యేష్ఠ సతీష్ బాబు, డిసిసి ప్రధానకార్యదర్శి పట్నాల శ్రీనివాస్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దుదీపాల్ల వెంకటకృష్ణ(బాబీ), మోర్త అబ్బులు, ఇజ్జరపు సత్యనారాయణ,గద్దె రామారావు, గద్దె శ్రీమనారాయణ, వెలగన దుర్గాప్రసాద్, ఈర్ల గంగాధరం తదితరులు పరామర్శించారు హాస్పిటల్ లో ఉన్నవారు సవలం శివాజీ, సవలం సీత, మెడిబోయిన శిరీష, నీలపాల ఆదిలక్ష్మి.ఇంటిదగ్గర ఉన్నవారు..మద్దిరాల లక్ష్మి, మద్దిరాల మంగ, నీలపాల దుర్గ, కంబాల మంగ. తదితరులను పరామర్శించారు

# ధాన్యం నిల్వ సామర్థ్యాన్ని పరిశీలించిన కలెక్టర్ ధాన్యం సేకరణ ప్రక్రియ సమర్థవంతంగానిర్వహించాలని సూచన



**విజేత మామడ:**జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు, సేకరించిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మామడ, లక్ష్మణచాంద మండలాల్లో పర్యటించిన కలెక్టర్, ధాన్యం నిల్వకు అందుబాటులో ఉన్న గోదాములు, రైస్ మిల్లులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మామడ మండల కేంద్రంతో పాటు లక్ష్మణచాంద మండలంలోని తిరుపెల్లి గ్రామంలో ఉన్న రైస్ మిల్లుల ఆవరణలను కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి గోదాముల నిల్వ సామర్థ్యం, ధాన్యం భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మిల్లుల వద్ద సరిపడా టార్పాలిన్లు, ఇతర అవసరమైన వసతులు సిద్ధంగా ఉంచుకోవాలని మిల్లర్లకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నిల్వ సామర్థ్యం విషయంలో ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, తహసీల్దార్ సరిత, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతమెగా జాబ్ మేళానుసద్వి నియోగంచేసుకోవాలి

## జిల్లా యువజన క్రీడా శాఖఅధికారి చిర్ర రఘు



**విజేత, గణపురం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 90 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా యువజన మరియు క్రీడల శాఖటాస్క్ డిఫ్ట్ సంయుక్తంగా తేదీ:08 -05-2026 కాళోజీ కళాక్షేత్రం, బాలసముద్రంహన్మకొండ నందు ఉమ్మడి వరంగల్ జిల్లా కి చెందిన నిరుద్యోగులకు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది.ఈ మెగా జాబ్ మేళా నందు జిల్లాలోని ప్రముఖ పరిశ్రమలు మరియు హైదరాబాద్ నుండి పలు ఐటి కంపెనీలు,ఇతర సేవా రంగ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారు. ఇందులో పాల్గొన్న ఉద్యోగార్థులకు ఎంపికైనచో వెంటనే నియామక పత్రాలు ఇవ్వబడతాయిఅని తెలియజేశారు.కావున అర్హులైన నిరుద్యోగ యువతి యువకులందరూ ఈ అవకాశాన్నిhttps://satg.telangana.gov.in/prajapalana weblink ద్వారా రిజిస్టర్ చేసుకోని హాజరు కావాలని అన్నారు వ్యక్తిగతంగా కూడా హాజరుకాగలరని జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి చిర్రరఘు తెలిపారు.

# గిరిజన సంక్షేమ వసతి గృహాలలో సరుకుల పంపిణీ దారుని అవినీతిపై సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలి - ఎస్ రామ్మోహన్ డిమాండ్



**విజేత .బుట్టాయగూడెం :** రెండు దశాబ్దాలుగా గిరిజన సంక్షేమ వసతి గృహాలలో సరుకులు పంపిణీ దారుడు , కూరగాయలు, పాలు, కోడి మాంసం, స్నా క్స్, సరుకులు పంపిణీ నాసిరకం సరుకులు పంపిణీ చేస్తూ తీవ్ర అవినీతికి పాల్పడ్డారు, ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇష్టారాజ్యంగా గిరిజన విద్యార్థులకు ఇవ్వవలసిన మెనూ ఆహార సరుకుల ద్వారా అవినీతికి పాలపడుతున్న గుత్తేదారుడుపై కఠిన చర్యలకు అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్, సి బి సి ఐ డి ద్వారా సమగ్ర విచారణ చేస్తే వాస్తవాలు బయటపడతాయని ,అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిల భారత ఆదివాసి వేదిక ( ఏ ఐ టీ ఎఫ్) జాతీయ కన్వీనర్ రామ్మోహన్ డిమాండ్ చేశారు. బుధవారం ఐ టి డి ఏ , కోట రామచంద్రపురం లో గిరిజన దర్బార్ లో ప్రాజెక్టు ఆఫీసర్ పి ఓ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ సుమారు 20 సంవత్సరాల కాలం నుండి తాను గుత్తేదారుడుగా పంపిణీ చేసిన కాలంలో తన ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన టెండర్ల సమయంలో కూరగాయల రాజు ను తన ఏజెన్సీ సంస్థను నిషేధ జాబితాలో ఉంచాలని, నూతన టెండరులో అతనికి ఇవ్వవద్దని డిమాండ్ చేశారు. ఈ కూరగాయల రాజు పై జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విద్యాశాఖ మంత్రివర్యులు లోకేష్ కు ఫిర్యాదు చేస్తామని రామ్మోహన్ అన్నారు.

# నల్లబెల్లిలో అప్రకటిత కరెంటు కోతలు ప్రజల జీవితాలు అస్తవ్యస్తం



**నల్లబెల్లి, విజేత :** మండలంలో గత వారం రోజులుగా అప్రకటిత కరెంటు కోతలు తీవ్రమయ్యాయి. రాత్రివేళల్లో ఒక్కసారిగా కరెంటు వెళ్లిపోవడంతో ఇళ్లలో వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పగటికాలంలో విద్యుత్ కోతలతో మండుతున్న వేడి ప్రజలను మరింతగా వేధిస్తోంది. ప్రకటిత కోతల పేరిట విద్యుత్ శాఖ అనుసరిస్తున్న తీరుపై ప్రజల్లో ఆగ్రహం ఉబికి వస్తోంది. గ్రామాల్లో మోటార్లు ఆగిపోవడంతో రైతుల సాగు పనులు నిలిచిపోయాయి. బోర్లలో నీరు తగ్గిపోగా పంటలపై ప్రభావం పడుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే కంప్యూటర్లు, ప్రింటర్లు పనిచేయక పనులు నిలిచిపోతున్నాయి. బ్యాంకుల వద్ద ట్రాన్సాక్షన్లు కూడా అంతరాయం కలుగుతున్నాయి. వ్యాపారులు కస్టమర్ల లేక అమ్మకాలు పడిపోతున్నాయని బాధపడుతున్నారు. రోడ్లపై చీకటి వ్యాపించడంతో రాత్రివేళల్లో మహిళలు, విద్యార్థులు బయటకు రావడానికి భయపడుతున్నారు. ప్రజల పునరావృత ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కార దిశగా చర్యలు కనిపించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కరెంటు కోతలు కొనసాగితే ఆందోళనలు చేపట్టే పరిస్థితి వస్తుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ఈ పండ్లు మీకు ఎక్కడైనా కనిపించాయా..? విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి.. ఎందుకంటే..?



సాధారణంగా చాలా మంది తమకు తెలిసిన పండ్లనే తరచూ తింటుంటారు. వాటిల్లో సీజనల్ పండ్లు కూడా ఉంటాయి. అయితే తెలియని పండ్లు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నా వాటి గురించి అంతగా పట్టించుకోరు. కానీ అవే అనేక లాభాలను అందిస్తాయి. అలాంటి పండ్లను తినకపోతే అనేక ఆరోగ్య ప్రయోజనాలను కోల్పోతారు. అలాంటి పండ్లలో మల్బెర్రీ పండ్లు కూడా ఒకటి. ఇవి మనకు చాలా చోట్ల లభిస్తున్నాయి. సూపర్ మార్కెట్లతోపాటు బయట పండ్ల దుకాణాల్లోనూ చిన్న చిన్న బాక్సుల్లో ఈ పండ్లను ఉంచి విక్రయిస్తున్నారు. ఇవి అంత తియ్యగా ఉండవు. కానీ రుచిగానే ఉంటాయి. ఈ పండ్లు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. వీటిని పోషకాలకు నిలయంగా చెబుతుంటారు. ఈ పండ్లను తింటే పలు వ్యాధులను నయం చేసుకోవడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

## దంతాలు పచ్చగా ఎందుకు మారుతాయి..?

### కారణాలు తెలిస్తే అవాక్కే..



తరచుగా బ్రష్ చేస్తున్నప్పటికీ మీ దంతాలు పసుపు రంగులో కనిపిస్తే..దానికి రెండు కారణాలు ఉండవచ్చు. పసుపు దంతాలు నోటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా ఆత్మవిశ్వాసాన్ని కూడా తగ్గిస్తాయి. అటువంటి పరిస్థితిలో దంతాలు పసుపు రంగులోకి మారడానికి కారణం ఏమిటో..? నిపుణుల ఏమంటున్నారో..? ఈ స్టోరీలో తెలుసుకుందాం.. మంచి చిరునవ్వు మన ఆత్మవిశ్వాస స్థాయిని పెంచడానికి పనిచేస్తుంది. కానీ దంతాలు పసుపు రంగులో ఉన్నప్పుడు ఇబ్బంది పడతాం. ఈ రోజుల్లో దంతాలు పసుపు రంగులోకి మారడం ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది ఆత్మవిశ్వాసాన్ని తగ్గించడమే కాకుండా నోటి ఆరోగ్యానికి కూడా హానికరం. ఎక్కువ టీ, కాఫీ, సరిగ్గా బ్రష్ చేయకపోవడం వల్ల దంతాలపై పసుపు పొర ఏర్పడుతుంది. దంతాలు ఈ కారణాల వల్ల మాత్రమే పసుపు రంగులోకి మారవు. దాని వెనుక ఇంకా 2 కారణాలు ఉన్నాయి.మీ దంతాలు కూడా పసుపు రంగులో ఉంటే కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలి.

**దంతాలు ఎందుకు పసుపు రంగులోకి మారుతాయి..?**

దంతాల పసుపు రంగులోకి మారడం రెండు కారణాల వల్ల జరుగుతుంది. ఒకటి బాహ్య మరకలు, అంతర్గత మరకలు. నోటి పరిశుభ్రత సరిగా లేకపోవడం వల్ల బాహ్య మరకలు వస్తాయి. మరికొన్ని ఆహారపు అలవాట్ల వల్ల కూడా సంభవించవచ్చు. పసుపు ఎక్కువగా తినడం, టీ లేదా కాఫీ ఎక్కువగా తాగడం లేదా ఏదైనా ఐరన్ మందు తీసుకోవడం వంటివి. మీరు పొగాకు లేదా పొగ తింటే, దాని వల్ల కూడా దంతాలు పసుపు రంగులోకి మారడం ప్రారంభిస్తాయి. అదే సమయంలో దంతాలను పసుపు రంగులోకి మార్చే కొన్ని మందులు ఉన్నాయి. దీనికి మరొక కారణం దంతాల ఎనామిల్ అరిగిపోవడం. మీ వయస్సు పెరిగే కొద్దీ, దంతాల ఎనామిల్ తగ్గిపోయే కొద్దీ.. దంతాల రంగు మారుతుంది. కొంతమందికి దంతాలలో జన్యుపరంగా పసుపు రంగు ఉంటుంది. తెల్లటి రంగు ఉన్నవారికి చాలా తెల్లటి దంతాలు ఉండవు. అదే సమయంలో ముదురు రంగులో ఉన్నవారి దంతాలలో కొంచెం ఎక్కువ తెల్లదనం ఉంటుంది. నీటిలో ఫ్లోరోసిస్ అధికంగా ఉండటం వల్ల దంతాల రంగు కూడా ప్రభావితం అవుతుంది. అదే సమయంలో బాల్యంలో దంతాల అభివృద్ధి సరిగ్గా జరగకపోతే, దాని కారణంగా దంతాల రంగు కూడా పసుపు రంగులోకి మారుతుంది.

**దంతాల పసుపును ఎలా తొలగించాలి?**

దంతాల పసుపును తొలగించడానికి.. వైద్యులను సంప్రదించాలి. వారు బ్లీచింగ్ ఏజెంట్లతో దంతాల పసుపును తొలగిస్తారు. దీంతో పాటు మీరు ఇంట్లో బేకింగ్ సోడా, కొబ్బరి నూనె, పసుపు ఉపయోగించి దంతాలను తెల్లగా చేసుకోవచ్చు.

## ట్రంప్ పేక మేడ కూలడం ఖాయం..

### ఆయన స్వీయ విధ్వంసానికి పాల్పడుతున్నారు

అమెరికా ఆర్థికవేత్త స్టేవ్ హాంకె తీవ్ర విమర్శలు



ఇతర దేశాలతో వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వీయ విధ్వంసానికి పాల్పడుతున్నారని అమెరికన్ ఆర్థికవేత్త, జాన్ హాప్‌కిన్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ స్టేవ్ హాంకె తెలిపారు. సుంకాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయాన్ని పనికిమాలినదిగా ఆయన అభివర్ణించారు. ట్రంప్ లెక్కలన్నీ తప్పుడు తడకలని ఆయన విమర్శించారు. ట్రంప్ కట్టిన పేక మేడ కూలిపోవడం ఖాయమని, సుంకాల కారణంగా ఏర్పడిన ఆర్థిక ప్రకంపనలు ట్రంప్ పేకమేడను కూల్చివేస్తాయని ఆయన తెలిపారు. అమెరికా అధ్యక్షుడు భారత్‌పై విధించిన సుంకాన్ని 50 శాతానికి పెంచిన నేపథ్యంలో ప్రొఫెసర్ హాంక్ ఎన్‌డీటీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. నెపోలియన్ సలహాను పాటించడం అత్యుత్తమని ఆయన అన్నారు. తనను తాను నాశనం చేసుకునే ప్రక్రియలో శత్రువు విషయంలో ఎన్నడూ కల్పించుకోరాదని నెపోలియన్ చెప్పారని, ఇప్పుడు ట్రంప్ తనను తాను నాశనం చేసుకుంటున్నారని తాను భావిస్తున్నానని ప్రొఫెసర్ చెప్పారు. భారత్ విషయానికి వస్తే ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కొద్దికాలం మౌనంగా వేచి ఉండడం మంచిదని సలహా ఇచ్చారు. జీడీపీ కన్నా అధికంగా అమెరికా ప్రభుత్వం ఖర్చు చేస్తున్న కారణంగా భారీ వాణిజ్య లోటును ఎదుర్కొంటుందని ఆయన తెలిపారు.

**అమెరికా భారీ మూల్యం చెల్లించుకోవాల్సిందే**

రష్యా, చైనా నుంచి భారత్‌ను దూరం చేసేందుకు దశాబ్దాలుగా అమెరికా చేస్తున్న ప్రయత్నాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దెబ్బ తీశారని అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు, ట్రంప్ మాజీ సహాయకుడు జాన్ బోల్టన్ వ్యాఖ్యానించారు. రష్యా చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై భారీ సుంకాలను విధించడం.. భారత్‌ను కాదని చైనా పట్ల పక్షపాతం చూపడమేనని ఆయన విమర్శించారు. 01 ట్రంప్ చర్యలు తీవ్ర తప్పిదంగా ఆయన అభివర్ణిస్తూ అమెరికా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సుంకాల విధింపుతో అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలిందని, చైనాకు తక్కువ సుంకాలు విధించి తమకు భారీ సుంకాలు విధించడంపై భారత్ తీవ్రంగా ప్రతిస్పందించిందని ఆయన అన్నారు. ఆ మూడు దేశాలు అమెరికాకు వ్యతిరేకంగా చేతులు కలిపే అవకాశం ఉందన్నారు.

## అమ్మాయిల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష ఈ జ్యూస్..!

# రోజుకో గ్లాసుడు తాగారంటే చిక్కులన్నీ పరార్..









బీట్‌రూట్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బీట్‌రూట్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, భాస్వరం ఉండటం వల్ల ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ముఖ్యంగా బీట్‌రూట్ మహిళల ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా ఉపకరిస్తుంది. ఇందులోని పోషకాలు..

బీట్‌రూట్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బీట్‌రూట్‌లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్‌ను పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, భాస్వరం ఉండటం వల్ల ఇది ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ముఖ్యంగా బీట్‌రూట్ మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది.

రక్త పరిమాణాన్ని పెంచడంలో సహాయపడుతుంది. బీట్‌రూట్‌లో ఐరన్ మహిళల్లో రక్తహీనతను తొలగించడంలో భలేగా పని చేస్తుంది. హార్మోన్ల సమతుల్యతను కాపాడుతుంది. బీట్‌రూట్‌లోని యాంటీఆక్సిడెంట్లు, పోషకాలు మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడతాయి.

2 / 5

పీరియడ్స్ సమయంలో నొప్పిని తగ్గిస్తుంది. బీట్‌రూట్‌లోని శోథ నిరోధక లక్షణాలు ఈ సమయంలో సంభవించే కడుపు నొప్పి, వాపును తగ్గిస్తాయి. బీట్‌రూట్‌లో నైట్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరంలో రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. అలసట నుంచి ఉపశమనం కలిగిస్తాయి. శక్తిని పెంచుతాయి.



బీట్‌రూట్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులోని పోషకాలు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. తద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది.

జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో, మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది.

# వరదను వదిలి బురద రాజకీయం

తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుటిల రాజకీయాలు పరాకాష్ఠకు చేరుకున్నాయి. లక్షల క్యూసెక్కుల వరదను సైతం తట్టుకొని నిలబడి, తెలంగాణ ప్రజల బతుకులను నిలబెడుతున్న బహుళార్థ సాధక ప్రాజెక్టును కూల్చేందుకు హస్తం పాలకులు చేస్తున్న కుట్రలు కుళ్లి కంపు కొడుతున్నాయి. కమిటీల మీద కమిటీలు, కమిషన్ల మీద కమిషన్లు వేస్తూ కొండను తవ్వి ఎలుకను అయినా పట్టుకోలేకపోయామని తెగ బాధ పడిపోతున్న హస్తం ప్రభుత్వాన్ని చూసి తెలంగాణ సమాజం అసహ్యించుకున్నది. కరువు నేలపై సిరులు పండించిన ప్రాజెక్టును పండబెట్టేందుకు, తెలంగాణను ఎండబెట్టేందుకు పాలకులు చేస్తున్న కుతంత్రాల సాగును చూసి సాగుదారులు సలసల మరిగిపోతున్నారు. గోదావరి వరదను వదిలి బురద రాజకీయాలు చేస్తూ కరువును ఆహ్వానిస్తున్న తీరుపై కర్షకులు కన్నెర్ర జేస్తున్నారు. ఒకప్పటి నా తెలంగాణ కరువుకు కేరాఫ్ అడ్రస్, వలస పాలకుల పాపాలకు చితికిపోయి చితికి చేరే అన్నదాతలకు శాశ్వత చిరునామా. తలాపున గోదారి పారుతున్నా గొంతు తడారని దుస్థితి. ఆరు దశాబ్దాల పాటు మనపై అధికారం చెలాయించిన వలస పాలకులు రోత చేశారే తప్ప, మన రాత మార్చలేదు. మనల్ని గోసపుచ్చారే తప్ప, మన గోడు తీర్చలేదు. పంటలు పండక, కడుపులు నిండక, డొక్కలు ఎండిన తెలంగాణ బిడ్డలకు కాటికి దారులు వేశారే తప్ప, కన్నీళ్లు తుడవలేదు. మన దుఃఖంతో నిండి పరుగులు పెడుతున్న గోదారికి అడ్డుకట్ట వెయ్యలేదు కానీ, వాళ్లు మాత్రం ఆనకట్టలు కట్టుకున్నారు. అలాంటి దుర్భర పరిస్థితుల్లోనే ఉద్యమనేత కేసీఆర్ నీళ్లను ఒక ఉద్యమ నినాదంగా మలిచారు. మన నరనరాన పారించారు. మన కన్నీళ్లనే నీళ్లుగా తలచి తెలంగాణ ఉద్యమ సాగు చేశారు. క'నీళ్ల' సాగుబడితో వచ్చిన దిగుబడి మన తెలంగాణ. కాబట్టి, స్వరాష్ట్రంలో నీళ్లను తొలి ప్రాధాన్య అంశంగా తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్నారు. పాలనా పగ్గాలు చేపట్టిన తొలి రోజు నుంచే గంగమ్మను దివి నుంచి భువికి తేవాలని సంకల్పించారు. అభినవ భగీరథుడి అవతారమెత్తారు. నిత్యం మేధోమథనం చేసి, రేయింబవళ్లు శ్రమించి గంగమ్మను నెత్తిన మోస్తున్న కాళేశ్వరుడి పేరిట కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. గోదారమ్మను తెలంగాణ తల్లి ఒడికి చేర్చారు. పాతాళంలో పారుతున్న గోదారికి తెలంగాణకు దారి చూపించారు. ఆ గోదారమ్మ రాకతోనే తెలంగాణ ఇంట సిరుల పంట పండింది. అట్లాంటి ప్రాజెక్టుపైనే నేడు కాంగ్రెస్ పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. ఆరోపణల అబాంఢాలు వేసి కూలగొట్టాలని చూస్తున్నారు. పచ్చని తెలంగాణ మోడుబారేలా చేయాలని కుట్రలు పన్నుతున్నారు. అందులో భాగంగానే కమిషన్ పేరు చెప్పుకొని, పనికిరాని కాగితాలను ముందటేసుకొని కారుకూతలు కూస్తున్నారు.



తెలంగాణను నిలబెట్టిన ప్రాజెక్టును పడగొట్టాలని కాంగ్రెస్ సర్కారు టక్కు టమార విద్యలన్నీ ప్రదర్శిస్తున్నది. లక్షల ఎకరాల బీడు భూమి గొంతు తడిపిన ప్రాజెక్టుపై, కోట్ల మందికి అన్నం పెట్టిన ప్రాజెక్టుపై ఎన్నో కమిటీలు, కమిషన్లు వేస్తున్నది. ఇప్పటి ఘోష్ కమిషన్ మాత్రమే కాదు, గతంలో అనేక కమిటీలు కాళేశ్వరాన్ని కదిలించలేక చతికిల పడ్డాయి. మేడిగడ్డ ప్రమాదం జరిగిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) హడావుడిగా పరుగులు పెడుతూ తెలంగాణలో వాలింది. కేసీఆర్‌పై బట్టకాల్చి మీద వేసేందుకు మేడిగడ్డ ఏడవ బ్లాక్‌లో కుంగిన పిల్లర్ల పర్రెల మధ్య పుర్రెలు పెట్టి వెతికింది. వాళ్లకేం కానరాకపోవడంతో నిందలేసి వెళ్తూ వెళ్తూ చంద్రశేఖర్ అయ్యర్ ఆధ్వర్యంలో నైపుణ్యం లేని నిపుణుల కమిటీని వేసింది. దారినపోయే దానయ్య చెప్పే కాకమ్మ కబుర్లు చెబుతూ ఆ కమిటీ ఒక నివేదిక ఇచ్చింది. కోడిగుడ్డు మీద ఈకలు పీకినట్టు ఆ నివేదికలో ఏముందో భూతద్దం పెట్టి వెతకాలని ఇరిగేషన్ శాఖ అధికారులతో ఒక కమిటీ, ఇతర నిపుణులతో మరో కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిం ది. ఆ కమిటీలు ఏం చెప్పాయో ఇప్పటికీ తెలువదు. అదీ చాలాదన్నట్టు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో సర్కారు మరో విచారణ చేయించింది అయినా సంతృప్తి పడని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ ఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఏడాదికి పైగా సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఆ కమిషన్ నివేదిక ఇచ్చింది. ఆ నివేదికను పీల్చి పిప్పి చేసి తమకు కావలసిన కట్టు కథలు తయారు చేసి ఇచ్చేందుకు అధికారుల కమిటీని వేసింది. ఆ కమిటీ కూడా నివేదిక ఇచ్చేసింది. ఒక్క ప్రాజెక్టు కోసం పదుల సంఖ్యలో కమిటీలు, కమిషన్లు. అయినా ఒక్క కమిటీ కూడా పర్రెలను పూడ్చే మార్గం చెప్పలే. బాగు చేయాలన్న బుద్ధి సర్కారుకు లేనప్పుడు.. కమిటీలకు ఎక్కడి నుంచి వస్తుంది? అయినా ఈ కమిటీలన్నీ వేసింది.. బురద జల్లేందుకే తప్ప, మరమ్మతుల మార్గం చూపడానికి కాదు కదా?

ప్రమాదం జరిగింది ఒక్క మేడిగడ్డ ప్రాజెక్టులో మాత్రమే. అందులోనూ ఏడవ బ్లాక్‌లోనే. ఏడో బ్లాక్‌లో ఒకటో, రెండో పిల్లర్‌లు మాత్రమే కుంగిపోయాయి. ఇంకా సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు మహా కట్టడాల వలె నిలబడే ఉన్నాయి. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ మాత్రమే కాదు. మూడు బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్‌స్టేషన్లు, 203 కిలోమీటర్ల పొడవైన టన్నెల్, వందల కిలోమీటర్ల పొడవైన కాలువలు, 141 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం, 240 టీఎంసీల నీటిని తోడే సౌలభ్యం. ఇదీ సమగ్రంగా కాళేశ్వరం స్వరూపం. కాళేశ్వరం రూపుదిద్దుకున్నాకే ఎస్సారెస్పీ ప్రాజెక్టు బతికి బట్టకట్టి నల్లగొండ, సూర్యాపేట చివరి అంచులకు పరుగులు పెట్టింది. కొండపోచమ్మసాగర్, మల్లన్నసాగర్, అన్నపూర్ణ, రంగనాయకసాగర్.. ఇలా ఎన్నో రిజర్వాయర్లు తెలంగాణ తల్లికి జలహారతి పట్టాయి. ఒక బ్యారేజీకి చిన్న ప్రమాదం జరిగినంత మాత్రాన ప్రాజెక్టు మొత్తం పనికి రాకుండా పోతుందా? మేడిగడ్డకు జరిగిన ప్రమాదం మహాసముద్రంలోని ఒక నీటి బిందువు లాంటిది. కాళేశ్వరం ప్రాజెక్టు పనికిరాదని చెబుతూనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గంధమల్లకు శంకుస్థాపన చేయలేదా? మల్లన్నసాగర్ నీళ్లతో మూసీ మురికిని కడుగుతానని ప్రగల్భాలు పలకలేదా? ఇవన్నీ కాళేశ్వరం ఫలాలు కావా? ఎఇప్పుడు కూడా ఎగువ గోదారి, కడెం నది ఎండిపోయి ఉన్నాయి. కానీ, దిగువ గోదావరిలో సంద్రం దిశగా ప్రాణహిత పరుగులు పెడుతున్నది. ఇలాంటి సందర్భంలోనే కదా కాళేశ్వరాన్ని ఉపయోగించుకోవాల్సింది. కన్నెపల్లి పంప్‌హౌజ్ మోటర్లను రన్ చేసి గోదావరిని ఎగువకు పరుగులు పెట్టించాల్సింది ఇప్పుడే కదా? గోదారిని ఎత్తిపోసి అన్నారానికి, అక్కడినుంచి సుందిళ్లకు, తద్వారా రిజర్వాయర్లు, కుంటలు, చెరువులు నింపుకోవాల్సింది. అప్పుడే చెరువులు మత్తళ్లు దుంకుతాయి. పంటలు పండుతాయి. కాళేశ్వరం ప్రాజెక్టును బద్నాం చేయాలనే కుట్రతో కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది నీళ్లను ఎత్తిపోయలేదు. వర్షాకాలంలో సమృద్ధిగా వాన పడటంతో నీళ్లు సరిపోయాయి. కానీ, యాసంగికి వచ్చేసరికి లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. పశువులకు గడ్డి కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. ఈ యేడు వర్షాలు కూడా లేవు. ఆగస్టులోనే పంటలు ఎండిపోతున్నాయి. చాలా చోట్ల విత్తిన విత్తు భూమిలోనే మాడిపోతున్నాయి. ఇప్పుడు కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్లను ఎత్తిపోసి చెరువులు నింపకపోతే రాబోయే రోజుల్లో దుర్భర పరిస్థితులు ఎదుర్కోక తప్పదు. నీళ్లున్నప్పుడే దారి మళ్లించాలి. లేకపోతే ఆ నీళ్ల కోసం రాష్ట్రాలతో కాదు, మనలో మనమే కొట్లాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి బురద రాజకీయాలు మాని, ప్రాణహిత వరదను తెలంగాణ భూములకు మళ్లించాలి. ఇప్పుడు కూడా ఎగువ గోదారి, కడెం నది ఎండిపోయి ఉన్నాయి. కానీ, దిగువ గోదావరిలో సంద్రం దిశగా ప్రాణహిత పరుగులు పెడుతున్నది. ఇలాంటి సందర్భంలోనే కదా కాళేశ్వరాన్ని ఉపయోగించుకోవాల్సింది. కన్నెపల్లి పంప్ హౌజ్ మోటర్లను రన్ చేసి గోదావరిని ఎగువకు పరుగులు పెట్టించాల్సింది ఇప్పుడే కదా? గోదారిని ఎత్తిపోసి అన్నారానికి, అక్కడినుంచి సుందిళ్లకు, తద్వారా రిజర్వాయర్లు, కుంటలు, చెరువులు నింపుకోవాల్సింది. అప్పుడే చెరువులు మత్తళ్లు దుంకుతాయి.

# బాధల కడలిలో బ్రాహ్మణ పరిషత్




అగ్రవర్ణంగా పరిగణింపబడే బ్రాహ్మణ కులంలోని పేదలను దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏండ్లకు కేసీఆర్ ప్రభుత్వం ఆదుకున్నది. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను ఏర్పాటుచేసి పేద బ్రాహ్మణ విద్యార్థులకు, నిరుద్యోగులకు ఆర్థిక సాయం అందించాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. 2018-2023 వరకు ఏటా రూ.100 కోట్లు మంజూరు చేస్తూ పేద బ్రాహ్మణుల స్థితిగతులు మెరుగుపడటానికి దోహదపడింది. ఇతర వెనుకబడిన తరగతులు, దళితులు, మైనారిటీలకు సాయపడినట్లే పేద బ్రాహ్మణులకు పలు రకాల పథకాలను ఆమలుచేసి వారి చీకటి బతుకుల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేసింది. వాటిలో విదేశీ విద్య కోసం అమలు చేసిన వివేకానంద ఓవర్సీస్ స్కీం ముఖ్యమైనది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉండాలి. సమన్యాయం పాటించాలి. కుల ద్వేషం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం. కానీ, ప్రస్తుత అధికార పార్టీ నేతలు మాత్రం అందరి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని వేదికల మీద చెవులు కోసిన మేకలా అరిచి మరి ఉపన్యసిస్తూ అగ్ర వర్ణ పేదలను మాటలతో మభ్యపెడుతున్నారు. ఒక్క పైసా, అదీ ఎడమచేతితో కూడా విదిలించడం లేదు. పేపర్లలో 'అన్ని కోట్లు ఇచ్చాం, ఇన్ని కోట్లిచ్చాం' అని గొప్పగా చెబుతూ ప్రచారం చేసుకుంటున్నారు. కొట్టి ఏడ్చే వాడితో తిట్టి నవ్వే వాడితో నెగ్గడం కష్టం. ముఖ్యంగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ విషయంలో అత్యంత ఉదాసీనంగా వ్యవహరిస్తుండటం విచారకరం. ఈ పరిషత్ అమలు చేసే పథకాలను అటక మీదకు ఎక్కిస్తున్నారని వారి వ్యవహారశైలి తెలియజేస్తున్నది. ఉదాహరణకు విదేశీ విద్యా పథకం కింద 2023లోనే మంజూరైన 300 మంది లబ్ధిదారులకు రెండున్నర సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా అందించిన దాఖలా లేదు. ఈ పథకం ప్రకారం ప్రతి విద్యార్థికి నిబంధనల మేరకు రూ.20 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తారు. 2022-23లో అమెరికా తదితర దేశాలకు మాస్టర్ డిగ్రీ చేయడానికి వెళ్లిన విద్యార్థులు బ్యాంకుల్లో రూ.40 లక్షల వరకు లోన్ తీసుకున్నారు. వారి చదువు ముగిసింది. కానీ, దురదృష్టవశాత్తు అమెరికాలో ట్రంప్ విధానాలు విద్యార్థుల భవితవ్యానికి సవాలుగా మారాయి. పార్ట్ టైం జాబులు చేయనీయటం లేదు. దాదాపు 75 శాతం విద్యార్థులు నిరుద్యోగ నిర్వేదంలో ఉన్నారు. మూడు సంవత్సరాల కాలం ముగుస్తుండటంతో హెచ్-1బీ ఆధారిత ఉద్యోగాలు రాక, తీవ్ర నిరాశకు గురవుతున్నారు. అమెరికా ప్రభుత్వ నియమాల ప్రకారం మూడు ప్రయత్నాల్లో కూడా హెచ్-1బీ వీసా రాకపోతే అక్కడ ఉండటానికి వీలుండదు. వారు తిరిగివస్తే అప్పులు తీర్చడం కష్టమవుతుంది. అందువల్ల విద్యార్థులు మరో కోర్సులో చేరుతున్నారు.

ఈ విధంగా ఉద్యోగాలు రాక, అప్పులు, ఈఎంఐలు చెల్లించలేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నరకం అనుభవిస్తున్నారు. కాబట్టి, ఈ లోపు రెండు సంవత్సరాల గ్రేస్ పీరియడ్ ముగియడంతో లోన్ తాలూకు ఈఎంఐలు ప్రారంభమయ్యాయి. దాంతో తల్లిదండ్రులు అతికష్టం మీద కడుతున్నారు. ఈ ఇబ్బందుల గురించి ముఖ్యమంత్రికి కనీసం చీమ కుట్టినట్లు కూడా లేదు. కారణం బ్రాహ్మణులు ధర్నాలు చేయరు, కనీసం గట్టిగా అడగలేరు. గుండెలు మండుతున్నా, తామే కాలిపోతున్నా అంతా విధి లీల అని నిట్టూర్పులు విడిచే లక్షణం కలిగినవారు. వీళ్ల మనస్తత్వం ఎరిగిన హరీశ్‌రావు స్వయంగా చొరవ తీసుకొని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. ప్రతిపక్షాల ఒత్తిడి భరించలేక 2025 మార్చిలో రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి, రూ.50 కోట్లయినా ఇస్తామని మాట మార్చి, రూ.25 కోట్లు కేటాయించి, చివరకు మార్చి 21న రూ.12.5 కోట్లు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు నిధులు విడుదల చేశారు. ఆ నిధులను అందరికీ సమానంగా పంపిణీ చేయాలని వైస్ చైర్మన్ శైలజ రామయ్యర్ నిర్ణయించారు. ప్రతి విద్యార్థికి రూ.4,30,000 అందిస్తామని చెప్పి బ్యాంక్ అకౌంట్ వివరాలు తీసుకున్నారు. ఏప్రిల్ మొదటి వారంలో వేస్తామని హామీ ఇచ్చారు. కానీ, మూడు వారాలు గడిచిపోయాక ఆ నిధులను ఏలికలు తిరిగి వెనక్కి తీసుకోవడం శోచనీయం. ఇటీవల జూన్‌లో రూ.25 కోట్లు నిధులు విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంతా సంబురాలు జరుపుకొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మనసున్న మారాజు అని కీర్తించారు. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఫొటోలకు అస్మదీయులు క్షీరాభిషేకాలు చేశారు. జూన్ పోయి ఆగస్టులోకి వచ్చేశాం. లబ్ధిదారుల ఖాతాల్లో ఇంతవరకు నగదు జమ కాలేదు. మళ్లీ ఆ ఫండ్స్‌ను వాపస్ తీసుకుంటారేమోనని విద్యార్థులు ఆందోళన పడుతున్నారు. విదేశాల్లో విద్య కోసం వెళ్లిన బ్రాహ్మణ పేద విద్యార్థులకు అక్కడ అంట్లు తోమడానికి కూడా అనుమతి దొరకడం లేదు. అందాల పోటీలకు రూ.250 కోట్లు ఖర్చు పెట్టిన సర్కారు, కనీసం విద్యార్థులకు రూ.25 కోట్లు ఇవ్వడానికి వెనుకాడుతుండటం విచారకరం. అధికార పార్టీ బ్రాహ్మణుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ, వారి పట్ల గల కుల ద్వేషాన్ని బహిరంగంగానే వెళ్లగక్కుతున్నది. బ్రాహ్మణులు కూడా సమాజంలో ఒక భాగమని పాలకులు గ్రహిస్తే మంచిది. బ్రాహ్మణులే కాదు, కులాలన్నిటి పట్ల ప్రభుత్వం సమన్యాయం పాటించాలి.

# వందే భారత్? స్లీపర్?లో బ్లాంకెట్స్? చూడండి ఎలా ఉన్నాయో! ఓ ప్రయాణికుడి ఫస్ట్? రివ్యూ..




సాధారణంగా రైళ్లలో ఇచ్చే దుప్పట్ల పరిశుభ్రతపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు, భారతీయ రైల్వే వినూత్న రీమూవబుల్ బ్లాంకెట్ కవర్?ను ప్రవేశపెట్టింది. దీనివల్ల ప్రయాణికులకు శుభ్రమైన దుప్పట్లు అందుబాటులో ఉంటాయి. ఆ విధంగా వందే భారత్? స్లీపర్? రైళ్లలో తీసుకొచ్చిన కొత్త రకమైన బ్లాంకెట్లపై ఓ ప్రయాణికుడు చేసిన రివ్యూ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ఈ నెల 17న ప్రధాని నరేంద్ర మోదీ వందే భారత్? స్లీపర్? రైలును ప్రారంభించారు. కోల్?కతా -- గౌహతి మధ్య నడిచే రైలును ప్రధాని లాంచ్? చేశారు. భారతీయ రైల్వేలో ఎంతో ప్రత్యేకంగా నిలిచేలా ఈ వందే భారత్? స్లీపర్? రైలును రూపొందించారు. ముఖ్యంగా రాత్రిపూట, సుదూర ప్రయాణాల కోసం దీన్ని తీసుకొచ్చారు. సీటింగ్-ఓన్లీ కోచ్?లతో చిన్న ప్రయాణాలపై దృష్టి సారించిన మునుపటి వందే భారత్ సేవల మాదిరిగా కాకుండా, ఈ వెర్షన్ ఎయిర్ కండిషన్డ్ స్లీపర్ బెర్త్?లతో తీసుకొచ్చారు. రాత్రిపూట రైలు ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ రైళ్లలో మరో ప్రత్యేకమైన ఏర్పాటు చేశారు. అదే రీమూవబుల్? బ్లాంకెట్?. సాధారణంగా రైళ్లలో రాత్రి వేళ సుదూర ప్రాణాలు చేసే వారికి ఇండియన్? రైల్వేస్? బ్లాంకెట్స్? అందజేస్తుంది. కానీ అనేక సందర్భాల్లో అవి మురికిగా ఉంటున్నాయని, వేరే వాళ్లు వాటిన బ్లాంకెట్లను తనకు ఇస్తున్నారని అనేక మంది ప్రయాణికులు ఫిర్యాదు చేసేవారు. ఇప్పుడు ఆ సమస్యను దృష్టిలో పెట్టుకొని వందే భారత్? స్లీపర్?లో డిఫరెంట్? ఐడియాతో ఇండియన్? రైల్వే ముందుకొచ్చింది. బ్లాంకెట్?ను ఓ అందమైన క్లాత్? కవర్?లో వేసుకొని హాయిగా కప్పుకోవచ్చు. ఆ బ్లాంకెట్? కవర్? ప్రతి ప్రయాణికుడికి కొత్తది ఇస్తారు. సో.. వాడిని బ్లాంకెట్? ఇస్తున్నారనే ఫిర్యాదులు ఇకపై రావు. అలాగే ఏదైతే మెయిన్? బ్లాంకెట్? ఉందో అది మురికి అవ్వదు. ఎందుకంటే దానిపై ఈ క్లాత్? కవర్? ఉంటుంది కనుక. అయితే. వందే భారత్? స్లీపర్?లో బ్లాంకెట్? ఎలా ఉంది అనే విషయంపై ఓ ప్రయాణికులు మొట్టమొదటి రివ్యూ ఇచ్చాడు. ఇంతకీ అతను దాని గురించి ఏమన్నాడంటే.. హౌరా -- కామాఖ్య (గువహతి) మధ్య నడిచే వందే భారత్ స్లీపర్ మార్గంలో ప్రయాణిస్తున్న సుకాంత్ షా అనే వ్యక్తి ఓ రీల్? షేర్? చేశాడు. రైలులో తనకు లభించిన దుప్పటిని చూపిస్తూ, అది సాధారణ దుప్పటి కంటే భిన్నంగా ఉందని అన్నాడు. దీనికి నీలం-ఆకుపచ్చ డిజైన్ ఉంది. ఉపయోగించిన దుప్పట్లు ఇస్తున్నారనే ప్రయాణీకుల ఫిర్యాదుల సమస్యను పరిష్కరించడానికి భారతీయ రైల్వేలు దుప్పటి కవర్లను అందిస్తున్నాయని అతను తెలిపాడు. దుప్పటి కవర్?పై నార్తర్న్ ఫ్రాంటియర్ రైల్వే (చీఖీ=) అధికారిక లోగో కూడా ఉందని అతను చూపించాడు. ఈ దుప్పటి కవర్లు రీమూవ??? చేయవచ్చు, శుభ్రపరచడానికి ఈజీగా ఉంటుంది. ఇవి వందే భారత్ ప్రయాణీకుల కోసం ప్రీమియం లినెన్ కిట్?లో భాగంగా వస్తాయని తెలిపాడు. ఇందులో కవర్?తో కూడిన దిండు, బెడ్?షీట్, హ్యాండ్ టవల్ కూడా ఉంటాయి. మొత్తానికి వందే భారత్? స్లీపర్?లోని బ్లాంకెట్? సౌకర్యాలు ప్రయాణికులను సంతృప్తి పరిచేలా ఉన్నాయన్న మాట.

# బంగారం ధరలపై బ్యాడ్?న్యూస్.. మళ్లీ ధరలు పైపైకి.. ఈ రోజు ధరలు ఎలా ఉన్నాయంటే..?



అంతర్జాతీయంగా రాజకీయ అనిశ్చితి, దేశాల మధ్య ఉద్రిక్తతల క్రమంలో ప్రపంచవ్యాప్తంగా పసిడి ధరలు పెరుగుతున్నాయి. దీంతో దేశీయంగా కూడా గోల్డ్, సిల్వర్ రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. మంగళవారం గోల్డ్ రేట్లు స్వల్పంగా పెరిగాయి. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మంగళవారం బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. బంగారం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. సోమవారం నుంచి ధరలు పెరుగుతూనే వస్తున్నాయి. గత వారంలో ఏకంగా రూ.3 వేలు పెరిగిన గోల్డ్ రేటు.. ఈ వారంలో కూడా హైక్ అవుతూనే ఉంది. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు షాక్?కు గురవుతున్నారు. నిన్న బంగారం ధర రూ.2 వేల మేర పెరగ్గా.. మంగళవారం కూడా పెరుగుదలను నమోదు చేశాయి. ఇవాళ స్వల్పంగానే బంగారం ధర పెరిగింది. దీంతో కొనుగోలుదారులు కాస్త ఊరట చెందుతున్నారు. జనవరి 20వ తేదీన తెలుగు రాష్ట్రాల్లో గోల్డ్, సిల్వర్ రేట్లు ఎలా ఉన్నాయో ఒక్కసారి చూద్దాం.

**గోల్డ్ రేట్లు ఇవే..**

హైదరాబాద్?లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,46,250 వద్ద కొనసాగుతోంది. సోమవారం ఈ ధర రూ.1,46,240గా ఉండగా.. నిన్నటితో పోలిస్తే రూ.10 మేర పెరిగింది. ఇక 22 క్యారెట్ల ధర రూ.1,34,060 వద్ద కొనసాగుతోంది. సోమవారం దీని ధర రూ.1,34,050 వద్ద స్థిరపడింది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రేటు రూ.1,46,250గా ఉండగా..

**22 క్యారెట్ల బంగారం ధర రూ.1,34,060గా ఉంది.**

ఇక చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన గోల్డ్ రేటు రూ.1,46,740 వద్ద కొనసాగుతోంది.

సోమవారం ఈ ధర రూ.1,46,730 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల రేటు రూ.1,34,510గా ఉండగా.. నిన్న దీని ధర రూ.1,34,500 వద్ద స్థిరపడింది. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,250 వద్ద కొనసాగుతోండగా.. 22 బంగారం ధర రూ.1,34,060 వద్ద స్థిరపడింది.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,46,400 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,34,210 వద్ద కొనసాగుతోంది

**వెండి ధరలు ఇలా..**

ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.3,05,100 వద్ద కొనసాగుతోంది. సోమవారం ఈ ధర రూ.3,05,000 వద్ద స్థిరపడింది. నిన్నటితో పోలిస్తే ఈ ధర రూ.100 పెరిగింది.

హైదరాబాద్?లో కేజీ వెండి ధర రూ.3,18,100 వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.3,18,000 వద్ద స్థిరపడింది.

చెన్నైలో కేజీ వెండి ధర రూ.3,18,100 వద్ద కొనసాగుతోండగా.. బెంగళూరులో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

# ట్యాక్స్? పేయర్లకు గుడ్?న్యూస్?..! వాటిలో మార్పు.. ఏప్రిల్? 1 నుంచి కొత్త ఆదాయపు పన్ను చట్టం?




ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ 2026 కేంద్ర బడ్జెట్?ను ప్రవేశపెట్టనున్నారు. పన్ను శ్లాబులలో మార్పులు, మధ్యతరగతికి ఉపశమనంపై అంచనాలున్నాయి. ప్రభుత్వం కొత్త పన్ను విధానంపై దృష్టి సారించింది, దీనిని మరింత ఆకర్షణీయంగా మార్చే ప్రయత్నంలో భాగంగా 2025లో రూ. 12 లక్షల వరకు ఆదాయం పన్ను రహితంగా చేసింది. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో 2026 కేంద్ర బడ్జెట్? ప్రవేశపెట్టనున్నారు. పన్ను శ్లాబులలో కచ్చితంగా మార్పు ఉంటుందని ట్యాక్స్? పేయర్లు ఆశగా ఉన్నారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది జీతాలు, మధ్యతరగతి పన్ను చెల్లింపుదారులు పన్ను శ్లాబులలో ఏదైనా మార్పును తెలుసుకోవడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**కొత్త పన్ను విధానం?**

ఆర్థిక మంత్రి ఆదాయపు పన్ను వ్యవస్థను సరళీకృతం చేయడం, మరింత పారదర్శకంగా మార్చడంపై దృష్టి పెట్టారు. కేంద్ర బడ్జెట్ 2020లో ప్రభుత్వం కొత్త పన్ను విధానాన్ని తీసుకువచ్చింది. ఇది పన్ను చెల్లింపుదారులకు తక్కువ పన్ను రేట్లకు బదులుగా తగ్గింపులు, మినహాయింపులను వదులుకునే అవకాశాన్ని కల్పించింది. సరళమైన మార్గాన్ని ఇష్టపడే, పెట్టుబడుల ద్వారా పన్నులను ఆదా చేసే సంక్లిష్ట ప్రక్రియ ద్వారా వెళ్లకూడదనుకునే పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పించడం ఈ చర్య లక్ష్యం. అదనంగా కాలక్రమేణా కొత్త పాలనను మరింత ఆకర్షణీయంగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఆ విషయంలో కేంద్ర బడ్జెట్ 2025 ఈ దిశలో ఒక ప్రధాన మలుపుగా నిలిచింది. 2025 కేంద్ర బడ్జెట్?లో కొత్త పన్ను విధానంలో సంవత్సరానికి రూ. 12 లక్షల వరకు ఆదాయం పన్ను రహితంగా ఉంటుందని ప్రకటించడం ద్వారా ప్రభుత్వం మధ్యతరగతికి భారీ ఉపశమనం కల్పించింది. దానితో పాటు పన్ను స్లాబ్?లను సవరించడం ద్వారా ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ. 4 లక్షలకు పెంచారు. అదనంగా జీతం పొందే వ్యక్తులకు ప్రామాణిక మినహాయింపును ఇప్పటికే రూ. 75,000కి పెంచారు, ఇది జీతం పొందే తరగతికి ప్రత్యక్ష ఉపశమనం అందిస్తుంది.

**ఏప్రిల్ 1 నుండి..**

బడ్జెట్ 2026తో పాటు వచ్చే అవకాశం ఉన్న ఒక ముఖ్యమైన మార్పు ఏమిటంటే.. ఆదాయపు పన్ను చట్టం 2025, ఏప్రిల్ 1 నుండి అమల్లోకి రానుంది. ఇది దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానాన్ని భర్తీ చేయనుంది.

# 500 కి.మీ కంటే ఎక్కువ రేంజ్.. టయోటా నుంచి కొత్త ఎలక్ట్రిక్ కారు!




క్యాబిన్ లేఅవుట్, ఫీచర్లు ఈ-విటారా మాదిరిగానే ఉంటాయి. టయోటా అర్బన్ క్రూయిజర్ ఈ ఫీచర్స్?తో వస్తుందని భావిస్తున్నారు. 10.1-అంగుళాల టచ్?స్క్రీన్ ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, వైర్?లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్?ప్లే, 10.25-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్?ప్లే.. టయోటా అర్బన్ క్రూయిజర్ జువ భారతదేశంలో జనవరి 19, 2026 నుండి అందుబాటులోకి రానుంది. ఇది టయోటా సిగ్నేచర్ స్టైలింగ్?ను ప్రతిబింబించేలా కొన్ని కాస్మెటిక్ మార్పులతో రీబ్యాడ్జ్ చేసిన మారుతి సుజుకి ఇ విటారా. ఇది మిడ్-సైజ్ ఎలక్ట్రిక్ ాఖఎ విభాగంలో మహీంద్రా దీజు 6, హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్, లతో నేరుగా పోటీపడుతుంది. రాబోయే రోజుల్లో ధరలు ప్రకటించనున్నప్పటికీ, ఎలక్ట్రిక్ వాహనం బేస్ వేరియంట్ ధర దాదాపు రూ.21 లక్షలు, టాప్ వేరియంట్ ధర దాదాపు రూ.26 లక్షలు (ఎక్స్-షోరూమ్) ఉంటుందని అంచనా. అధికారిక పవర్?ట్రెయిన్ స్పెసిఫికేషన్లు, ఫీచర్లు, ఇతర వివరాలు ప్రస్తుతం రహస్యంగా ఉన్నాయి. అయితే కొత్త టయోటా ఎలక్ట్రిక్ ాఖఎ వ-ఎఖుతీఖ లాగానే 49ఎెౌష్ట్ర, 61ఎెౌష్ట్ర బ్యాటరీ ప్యాక్?లను ఉపయోగించే అవకాశం ఉంది. రెండు బ్యాటరీలు ఫ్రంట్-యాక్సిల్ మౌంటెడ్ ఎలక్ట్రిక్ మోటారుతో జత చేస్తుంది. చిన్న బ్యాటరీ ప్యాక్ గరిష్టంగా 144 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. పెద్దది 174 శక్తిని ఉత్పత్తి చేస్తుంది. టయోటా అర్బన్ క్రూయిజర్ ఒక్కసారి ఛార్జ్ చేస్తే 500ఎఎ కంటే ఎక్కువ డ్రైవింగ్ రేంజ్?ను అందిస్తుందని భావిస్తున్నారు.

**అద్భుతమైన డిజైన్:**

కొత్త టయోటా ఎలక్ట్రిక్ ాఖఎలో ఐ=ాలతో కూడిన హెడ్?లైట్లు, మధ్యలో టయోటా సిగ్నేచర్ బ్యాడ్జ్?తో కూడిన మందపాటి నలుపు ట్రిమ్ ఉంటుందని తాజా టీజర్ ధృవీకరిస్తుంది. చివరి వేరియంట్ గత సంవత్సరం ఇండియా మొబిలిటీ షోలో ప్రదర్శించిన దాదాపు పూర్తి మోడల్?ను పోలి ఉంటుంది.

**కారులో శక్తివంతమైన ఫీచర్లు :**

క్యాబిన్ లేఅవుట్, ఫీచర్లు ఈ-విటారా మాదిరిగానే ఉంటాయి. టయోటా అర్బన్ క్రూయిజర్ జువ ఈ ఫీచర్స్?తోచవతీతీచ వస్తుందని భావిస్తున్నారు. 10.1-అంగుళాల టచ్?స్క్రీన్ ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, వైర్?లెస్ ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్?ప్లే, 10.25-అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్?ప్లే, ఇన్ఫినిటీ సౌండ్ సిస్టమ్, వైర్?లెస్ ఫోన్ ఛార్జర్, గ్లాస్ రూఫ్, లెవల్ 2 ఏడు ఎయిర్?బ్యాగులు, ముందు, వెనుక పార్కింగ్ సెన్సార్లు, బ్లైండ్?స్పాట్ మానిటర్?తో కూడిన 360-డిగ్రీ కెమెరా, ఆటో హోల్డ్?తో కూడిన ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్.

# ఈ 4 ప్రభుత్వ బ్యాంకుల్లో కారు కోసం చౌకైన రుణాలు.. నాలుగేళ్లకు రూ.12 లక్షల రుణానికి EMI ఎంత?




దీఖఅని ఖుతీ ాశీఖఅ: చాలా మందికి కారు కొనాలనే కల ఉంటుంది. కానీ అందరికి సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే దగ్గర తగినంత డబ్బు లేకపోవడం. మీరు కారు కొనాలంటే ప్లాన్ చేస్తుంటే ఈ నాలుగు ప్రభుత్వ బ్యాంకులుతక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నాయి.. మీరు కొత్త కారు కొనడానికి రూ.12 లక్షల రుణం తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే, అలాగే అతి తక్కువ జువీ× రేట్లు ఉండాలనుకుంటే కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఇప్పటికీ అత్యంత ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. అనేక ప్రధాన ప్రభుత్వ రంగ బ్యాంకులు జనవరి 2026లో 7.40% నుండి ప్రారంభమయ్యే పోటీ కార్ లోన్ వడ్డీ రేట్లను అందించాయి. ముఖ్యంగా మంచి క్రెడిట్ స్కోర్?లు ఉన్న కస్టమర్లకు. ఈ తక్కువ వడ్డీ రేటు మీ నెలవారీ జువీ×ని తగ్గించడమే కాకుండా మీ మొత్తం వడ్డీ చెల్లింపును గణనీయంగా తగ్గిస్తుంది. ఈ బ్యాంకుల నుండి ప్రస్తుత రేట్లను తెలుసుకుందాం.

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్:**

ప్రభుత్వ రంగ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ప్రస్తుతం సంవత్సరానికి 7.60 శాతం వడ్డీ రేటుతో కొత్త కారు రుణాన్ని అందిస్తోంది. ఈ రుణాన్ని 84 సమాన నెలవారీ వాయిదాలలో తిరిగి చెల్లించవచ్చు. ఈ రుణం జీవిత భాగస్వాములు, కొడుకులు, కుమార్తెలు, తండ్రులు, తల్లులకు అందుబాటులో ఉంది. (తండ్రి, తల్లి ఆదాయాన్ని జోడించి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యాన్ని నిర్ణయించవచ్చు).

**కెనరా బ్యాంకు:**

మీరు కెనరా బ్యాంక్ నుండి వాహన రుణం కోసం చూస్తున్నట్లయితే మీకు 7.95% వార్షిక వడ్డీకి కారు రుణం అందిస్తోంది. ఈ బ్యాంక్ నుండి కారు రుణాలపై గరిష్ట పరిమితి లేదు. కొత్త వాహనాలకు 90% వరకు ఫైనాన్సింగ్ అందుబాటులో ఉంది. ముందస్తు చెల్లింపు జరిమానా లేదు. అంతేకాకుండా సెకండ్? హ్యాండ్? వాహనాలకు ఫైనాన్సింగ్ అందుబాటులో ఉంది.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా:**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ప్రస్తుతం 7.50 శాతం నుండి ప్రారంభమయ్యే వడ్డీ రేటుకు కార్ లోన్?లను అందిస్తోంది. మీకు అద్భుతమైన జ×దీ×ూ స్కోరు ఉంటే, ఇతర అర్హత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటే మీరు ఈ సరసమైన రేటుకు కార్ లోన్ పొందవచ్చు. కొత్త ఫోర్ వీలర్ కొనుగోలు చేయడానికి రుణాల కోసం, మీరు ప్రాసెసింగ్ ఫీజుగా ఫ్లాట్ రూ.1,000, +ూ చెల్లించాలి.

**బ్యాంక్ ఆఫ్ ఇండియా:**

ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రస్తుతం కొత్త కార్ల కొనుగోళ్లకు 7.60% నుండి ప్రారంభమయ్యే వడ్డీ రేటుతో రుణాలను అందిస్తోంది. వడ్డీ రేటు రోజువారీ తగ్గింపు బ్యాలెన్స్ ఆధారంగా లెక్కిస్తారు. మీరు రుణ మొత్తంలో 0.25 శాతం వరకు ప్రాసెసింగ్ రుసుము చెల్లించాల్సి రావచ్చు. ఇది రూ.2,500 నుండి రూ.10,000 వరకు ఉంటుంది. మీరు ఎలక్ట్రిక్ వాహనాన్ని కొనుగోలు చేస్తుంటే వర్తించే ప్రాసెసింగ్ రుసుముపై మీకు 50% తగ్గింపు లభిస్తుందని బ్యాంకు తెలిపింది.

**4 సంవత్సరాలకు రూ. 12 లక్షల EMI:**

మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి 4 సంవత్సరాల కాలానికి 7.50 శాతం ప్రారంభ వడ్డీ రేటుతో కారు రుణం తీసుకుంటే మీ నెలవారీ జువీ× రూ.29,014.68 అవుతుంది. ఈ లెక్కింపు ఆధారంగా మీరు ఈ రుణంపై వడ్డీగా రూ.1,92,704.75 చెల్లిస్తారు, ఫలితంగా బ్యాంకుకు మొత్తం రూ.13,92,704.75 చెల్లిస్తారు.

# మీరు నెలకు రూ.2000 డిపాజిట్? చేస్తే మెచ్యూరిటీ తర్వాత ఎంత వస్తుందో తెలుసా?




ఈ పథకం కింద అనేక వర్గాల వ్యక్తులు ఖాతాను తెరవవచ్చు. పెద్దలతో పాటు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మైనర్లు కూడా వారి స్వంత పేరుతో ఖాతాను తెరవవచ్చు. ఉమ్మడి ఖాతాలు కూడా అందుబాటులో ఉన్నాయి.. పోస్ట్ ఆఫీస్ సాధారణ ప్రజల కోసం అనేక చిన్న పొదుపు పథకాలను అందిస్తుంది. వాటిలో ముఖ్యమైనది నేషనల్ సేవింగ్స్ రికరింగ్ డిపాజిట్ ఖాతా. భారత ప్రభుత్వం మద్దతుతో ఈ పోస్ట్ ఆఫీస్ =ఐ పథకం క్రమశిక్షణ కలిగిన, సురక్షితమైన పొదుపు ఎంపిక. ఇది హామీ ఇచ్చిన రాబడిని అందిస్తుంది. మీరు తక్కువ మొత్తంతో పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. అలాగే కొంతకాలం పాటు గణనీయమైన మూలధనాన్ని నిర్మించవచ్చు.

**ఆ పథకం ఏమిటి?**

పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ పథకం అనేది నెలవారీ పెట్టుబడి పథకం. దీనిలో మీరు ప్రతి నెలా 5 సంవత్సరాల (60 నెలలు) కాలానికి స్థిర మొత్తాన్ని జమ చేస్తారు. ఈ డిపాజిట్ త్రైమాసిక చక్రవడ్డీని సంపాదిస్తుంది. తక్కువ-రిస్క్, స్థిరమైన రాబడిని కోరుకునే వారికి ఇది మంచి ఎంపిక. ఈ పథకం మార్కెట్-లింక్డ్ కాదు. అందుకే ఇది స్టాక్ మార్కెట్ హెచ్చుతగ్గుల ద్వారా ప్రభావితం కాదు. చీ=×లు (నాన్-రెసిడెంట్ ఇండియన్స్) ప్రస్తుతం ఈ పథకం కింద ఖాతాలను తెరవడానికి అనుమతి ఉందని గుర్తుంచుకోండి.

**పథకం ముఖ్య లక్షణాలు:**

పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ పథకం ప్రస్తుతం సంవత్సరానికి 6.7% వడ్డీ రేటును అందిస్తుంది (త్రైమాసికంగా కలిపి). పెట్టుబడి కాలం 5 సంవత్సరాలు (60 నెలలు). మీరు నెలకు రూ.100తో (రూ.10 గుణిజాలలో) పెట్టుబడి పెట్టడం ప్రారంభించవచ్చు. గరిష్ట మొత్తం పరిమితి లేదు. మీరు నగదు, చెక్ లేదా ఆన్?లైన్ బదిలీ ద్వారా డబ్బును డిపాజిట్ చేయవచ్చు. ఇంకా మీరు ఒకేసారి 5 సంవత్సరాల వరకు వాయిదాల చెల్లింపులు చేయవచ్చు. మీరు మీ పొదుపు ఖాతాను కూడా లింక్ చేయవచ్చు. మీ నెలవారీ వాయిదాను స్వయంచాలకంగా డెబిట్? అవుతుంది.

**పోస్ట్ ఆఫీస్ ఆర్?డీ ఖాతాను ఎవరు తెరవగలరు?**

ఈ పథకం కింద అనేక వర్గాల వ్యక్తులు ఖాతాను తెరవవచ్చు. పెద్దలతో పాటు 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న మైనర్లు కూడా వారి స్వంత పేరుతో ఖాతాను తెరవవచ్చు. ఉమ్మడి ఖాతాలు కూడా అందుబాటులో ఉన్నాయి.

**నెలకు రూ.2000 పెట్టుబడి పెట్టడం వల్ల వచ్చే రాబడి:**

పోస్ట్ ఆఫీస్ =ఐలపై వడ్డీ త్రైమాసికానికి ఒకసారి చక్రవడ్డీ అందుతుంది. అంటే ప్రతి మూడు నెలలకు వడ్డీ జోడించడంతో అసలు మొత్తం పెరుగుతుంది. మీరు 5 సంవత్సరాల పాటు ఈ పథకంలో నెలకు రూ.2,000 జమ చేస్తే, పోస్ట్ ఆఫీస్ =ఐ కాలిక్యులేటర్ ప్రకారం, మీరు చివరికి రూ.22,732 రాబడిని అందుకుంటారు. గణన ఆధారంగా మీరు 60 నెలల్లో మొత్తం రూ.1,20,000 కూడబెట్టుకుంటారు. అంటే మీరు చివరికి రూ.1,42,732 మొత్తం కార్పస్?ను అందుకుంటారు.

# పటాకులు కాల్చేటప్పుడు ఈ 7 విషయాలు అస్సల మర్చిపోవద్దు.. లేకపోతే..



దీపావళి అనేది ఆనందాల పండుగ. కొంచెం జాగ్రత్త ఉంటే మీరు దానిని మరింత ప్రత్యేకంగా చేసుకోవచ్చు. ముఖ్యంగా పిల్లలు పటాకులు కాల్చే సమయంలో 7 విషయాలు తప్పక గుర్తుంచుకోవాలి. లేకపోతే సరదా కాస్త పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉంది. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. దీపావళి అంటే దీపాల వెలుగులు, స్వీట్లు, ముఖ్యంగా టపాసుల సందడి. ఈ దీపాల పండుగ అంటే పిల్లలకు చెప్పలేనంత సంతోషం. వారు ఉత్సాహంగా క్రాకర్లు పేల్చడానికి ఇష్టపడతారు. ముఖ్యంగా పిల్లలు బాణసంచా కాల్చే విషయంలో, జాగ్రత్తలు పాటించడం చాలా అవసరం. చిన్నపాటి అజాగ్రత్త కూడా తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుంది. కాబట్టి ఈ దీపావళికి మీరు మీ పిల్లలతో టపాసులు కాల్చడానికి సిద్ధమవుతున్నప్పుడు, ఖచ్చితంగా గుర్తుంచుకోవాల్సిన 7 ముఖ్యమైన భద్రతా నియమాలను ఇక్కడ తెలుసుకుందాం.

**మీరు పాటించాల్సిన 7 నియమాలు:**

పెద్దల పర్యవేక్షణ ముఖ్యం: పిల్లలను ఎప్పుడూ ఒంటరిగా టపాసులు కాల్చడానికి అనుమతించవద్దు. ఉత్సాహంలో వారు తప్పులు చేసే అవకాశం ఉన్నందున, ఎల్లప్పుడూ వారి పక్కన ఒక పెద్దవారు ఉండేలా చూసుకోండి. సరదా ఒక్కోసారి పెద్ద ప్రమాదానికి దారతీస్తుంది. సరైన ప్రదేశం: మండే వస్తువులు, ఎండిన ఆకులు, గడ్డి లేదా బట్టలు లేని బహిరంగ ప్రదేశంలో మాత్రమే బాణసంచా కాల్చండి. బాల్కనీలో లేదా ఇంటి లోపల పేల్చడం చాలా ప్రమాదకరం. ఖాళీ పొలం లేదా ఖాళీ స్థలం ఉత్తమ ఎంపిక. నీరు ఇసుక: అవాంఛనీయ ప్రమాదాలను నివారించడానికి ఒక బకెట్ నిండా నీరు.. అలాగే ఇసుకను సిద్ధంగా ఉంచుకోవడం తప్పనిసరి. నిప్పురవ్వలు లేదా చిన్న మంటలు సంభవించిన వెంటనే వాటిని ఆర్పివేయడానికి ఇవి ఉపయోగపడతాయి. మంచి దుస్తులు: టపాసులు కాల్చేటప్పుడు పిల్లలకు నైలాన్ లేదా సింథటిక్ బట్టలు కాకుండా త్వరగా మంటలను అంటుకోని కాటన్ దుస్తులు, కొద్దిగా బిగుతుగా ఉండేవి ధరించండి. స్కార్ఫ్‌లు లేదా వదులుగా ఉండే దుస్తులు మంటలను అంటుకునే ప్రమాదం ఉంది. దూరం పాటించండి: బాణసంచా కాల్చేటప్పుడు లేదా బిగ్గరగా పేలే క్రాకర్లు కాల్చేటప్పుడు పిల్లలను ఎల్లప్పుడూ సురక్షితమైన దూరంలో ఉంచండి. చిచ్చుబుడ్లు వంటి చిన్న బాణసంచా విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. నాణ్యమైన క్రాకర్లు: చౌకైన, స్థానిక లేదా నాణ్యత లేని క్రాకర్లను కొనకుండా ఉండండి. మంచి, విశ్వసనీయ దుకాణాల నుండి మాత్రమే కొనుగోలు చేయండి. నాణ్యమైన క్రాకర్లు సురక్షితంగా పేలి, ప్రమాదాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మిగిలిపోయిన క్రాకర్లు: పూర్తిగా కాల్చని లేదా మిగిలిపోయిన క్రాకర్లను గమనించకుండా వదిలివేయవద్దు. అవి తరువాత మంటలు అంటుకునే ప్రమాదం ఉంటుంది. వాటిని నీటిలో నానబెట్టడం ద్వారా లేదా ఇసుకలో పాతిపెట్టడం ద్వారా మాత్రమే పారవేయండి. ఈ నియమాలను పాటించడం ద్వారా మీరు, మీ పిల్లలు సురక్షితంగా, సంతోషంగా దీపావళి పండుగను ఆస్వాదించవచ్చు.

# ఆపరేషన్ టైంలో డాక్టర్స్.. ఈ రంగు దుస్తులనే ఎందుకు ధరిస్తారో తెలుసా? అసలు కారణం ఇదే..



మీరు హాస్పిటల్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఆపరేషన్ థియేటర్‌లో వైద్యులు,నర్సులు ఎక్కువగా గ్రీన్ లేదా బ్లూ కలర్ దుస్తులు ధరించడం ఎక్కువగా చూసి ఉంటారు. కానీ వారు ఎప్పుడూ ఇవే రంగు దుస్తువులు ఎందుకు ధరిస్తారో మీకు తెలుసా? అయితే అలసు దీని వెనక ఉన్న శాస్త్రీయ, ఆరోగ్య,సాంప్రదాయ కారణాలు ఏంటో తెలుసుకుందాం పదండి.ఆపరేషన్ సమయంలో డాక్టర్‌లు ఎక్కువగా కర్తాన్ని చూస్తారు. అది ఎరుపు రంగులో ఉంటుంది. మన శరీరంలోని అవయవాల్లో కూడా మొత్తం రక్ నిండి ఉంటుంది.దీంతో వాళ్లు ఎక్కువ సమయం ఎరుపు రంగునే చూడాల్సి వస్తుంది.ఈ ఎరుపురంగు వారి కళ్లపై ఒత్తిడి తెస్తుంది.అలాంటి సందర్భంలో ఆకుపచ్చ లేదా నీలం రంగులు చూడడం వల్ల కళ్లకు కాస్త విశ్రాంతి లభిస్తుంది.దీంతో వైద్యులు సూక్ష్మవస్తువులను కూడా స్పష్టంగా చూడగలుగుతారు.

**ఏకాగ్రతను పెంచడం**

కొన్ని ఆపరేషన్స్ గంటల తరబడి చేయాల్సి ఉంటుంది.అలాంటి పరిస్థితుల్లో వైద్యులు పరధ్యానంలో పడటం సహజం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులు వంటి ప్రశాంతమైన రంగులు మనస్సును రిఫ్రెష్ చేస్తాయి. ఇవి ఎక్కువసేపు దృష్టి పెట్టడంలో, పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

**లైటింగ్ ప్రభావ నియంత్రణ**

ఆపరేషన్ థియేటర్లలో చాలా తీవ్రమైన లైట్స్‌ను ఉపయోగిస్తారు.అలాంటప్పుడు డాక్టర్లు తెల్లటి దుస్తులు ధరిస్తే, ఆ కాంతి ప్రతిబింబించి కళ్ళపై ఎఫెక్ట్ పడుతుంది.అలా పండకుండా ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులు ధరిస్తారు. ఇవి కాంతిని రిప్లెక్ట్ చేయవు.

**పరిశుభ్రత,ఇన్ఫెక్షన్ నియంత్రణ**

ఆసుపత్రిలో పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం. ఆకుపచ్చ లేదా నీలం రంగు దుస్తులపై ఏదైనా రక్తం లేదా మందు మరకలు ఉంటే వెంటనే కనిపిస్తాయి. ఇది వైద్య సిబ్బంది వాటిని త్వరగా శుభ్రం చేయడానికి అనుమతిస్తుంది. ఇది ఇన్ఫెక్షన్ వ్యాప్తి చెందే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**మానసిక ప్రభావాలు ఏమిటి?**

రంగులు మన మనస్సుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. ఆకుపచ్చ ఆరోగ్యం, శాంతి భద్రతను సూచిస్తుంది. నీలం విశ్వాసం, స్థిరత్వం, ఏకాగ్రతను సూచిస్తుంది.ఆసుపత్రి వాతావరణంలో, ఈ రంగులు వైద్యులు, రోగులకు విశ్వాసాన్ని ఇస్తాయి. అలాగే ఒత్తిడిని తగ్గిస్తాయి.

**మనం చరిత్ర సంప్రదాయాన్ని పరిశీలిస్తే..**

గతంలో వైద్యులు తెల్లటి దుస్తులు ధరించేవారు. కానీ 20వ శతాబ్దంలో శాస్త్రవేత్తలు తెలుపు రంగు కళ్ళపై ఒత్తిడిని కలిగిస్తుందని కనుగొన్నారు. ఆ తర్వాత ఆకుపచ్చ, నీలం రంగు దుస్తులను ఉపయోగించే పద్ధతి ప్రారంభించారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి టీ తాగితే శరీరంలో జరిగేది అద్భుతమే..!







దీపావళి పండుగలో తులసికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంటుంది. తులసి పవిత్రమైనది మాత్రమే కాదు.. ఆయుర్వేదంలో దివ్యౌషధంగా పిలుస్తారు. ఆరోగ్య నిధి అని కూడా అంటారు. అందుకే ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో తులసి టీ తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చునని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తులసి టీ తాగడం వల్ల కలిగే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం..

తులసిలో యాంటీ ఆక్సిడెంట్లు, బ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని పెంచడంలో సాయపడతాయి. తులసి టీ తాగితే చిన్న ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండొచ్చు. ఈ టీ తాగడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి.

1 / 5

తులసి టీలో ఉండే పోషకాలు ఓవరాల్ హెల్త్‌ను మెరుగుపరుస్తాయి. తులసి టీ తాగడం వల్ల బాడీలో టాక్సిన్లు సులభంగా బయటకుపోతాయి. బాడీ క్లీన్ అవుతుంది. తులసిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉంటాయి. తులసి టీ తాగడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు తగ్గుతాయి.



2 / 5

తులసి టీ తాగడం వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. తులసి టీ తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతుంది. తులసిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. తులసి టీ తాగడం వల్ల ముడతలు తగ్గుతాయి. తులసి టీ తాగడం మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది.

3 / 5

తులసిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికంగా ఉంటాయి.



తులసి టీ తాగడం వల్ల ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతుంది. హెల్తీగా ఉండొచ్చు. తులసి టీ తాగడం వల్ల హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి. హార్మోనల్ సమస్యల నుంచి దూరంగా ఉండవచ్చు.

4 / 5

తులసి టీ రక్తప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. తులసి టీ తాగడం వల్ల రక్తపోటు కంట్రోల్ అవుతుంది. ఉదయాన్నే తులసి టీ తాగడం వల్ల మలబద్దకం, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి.

# ఔషధ గుణాల గని పారిజాతం..

## ఈ పువ్వు ఎన్ని వ్యాధులను తగ్గిస్తుందో తెలిస్తే ఖచ్చితంగా వదిలిపెట్టరు..

సువాసనగల పుష్పాలను అలంకరణ కోసం ఉపయోగిస్తారు. కాబట్టి దీనిని హర్సింగార్ అని కూడా పిలుస్తారు. పారిజాత వృక్షం సుమారు 10 నుండి 11 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఇది ఒక చిన్న వృక్షంగా మారుతుంది. పారిజాత వృక్షం అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ఆయుర్వేదం వివరిస్తుంది. దీని ఆకులు, పూలను వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

పారిజాత పుష్పాలను దేవతార్చనలో మాత్రమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ఇది దివ్యౌమనదిగా పరిగిణిస్తారు. ఈ చెట్టు అనేక ఔషధ గుణాలను కలిగి ఉందని చాలా మందికి తెలియదు. దీని సువాసనగల పుష్పాలను అలంకరణ కోసం ఉపయోగిస్తారు. కాబట్టి దీనిని హర్సింగార్ అని కూడా పిలుస్తారు. పారిజాత వృక్షం సుమారు 10 నుండి 11 మీటర్ల ఎత్తు వరకు పెరుగుతుంది. ఇది ఒక చిన్న వృక్షంగా మారుతుంది. పారిజాత వృక్షం అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటుందని ఆయుర్వేదం వివరిస్తుంది. దీని ఆకులు, పూలను వివిధ వ్యాధుల చికిత్సకు ఉపయోగిస్తారు.

పారిజాత చెట్టు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీని పువ్వులను సౌందర్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. ఇందులో ఆరోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ గుణాలు నిండి ఉన్నాయి. ఆయుర్వేదంలో పారిజాతం మొక్కకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వాత, కఫ అసమతుల్యత ఏర్పడి, ఆర్థరైటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది. పారిజాత చెట్టు ఆర్థరైటిస్ చికిత్సకు దివ్యౌషధం. దీని ఆకులను ఈ చికిత్స కోసం ఉపయోగిస్తారు. ముందుగా, ఆకులను నీటిలో మరిగించి కషాయం తయారు చేస్తారు. తరువాత దానిని రోగికి నిర్ణీత మొత్తంలో (30 మి.లీ) ఇస్తారు. అదనంగా, పారిజాత ఆకుల పేస్ట్ మోకాలి, కీళ్ల నొప్పులకు అప్లై చేయటం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.




పారిజాత ఆకులు యాంటీఆక్సిడెంట్లుగా, రోగనిరోధక శక్తిని పెంచేవిగా పనిచేస్తాయి. మంచి సువాసనగల ఈ తెల్లని పువ్వులు యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. శరీరాన్ని హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. వాటిలో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరానికి చాలా ప్రయోజనకరం. ఇంకా, పారిజాత ఆకులను రోగనిరోధక శక్తిని పెంచేదిగా ఉపయోగిస్తారు. దీని ఔషధ లక్షణాలు ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి.

పారిజాత పువ్వుల సువాసన ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇంకా, దాని సువాసన ఇంటి అంతటా వ్యాపించి, సానుకూల శక్తిని తెస్తుంది. ఈ మొక్క నాటిన ఏ ప్రాంతంలోనూ ప్రతికూల శక్తులు ప్రవేశించలేవని నమ్ముతారు. దీని ప్రభావం కుటుంబ సభ్యులందరి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ప్రజాదరణ పొందిన నమ్మకం ప్రకారం, ఇది దీర్ఘాయువును కూడా తెస్తుంది.

# ఈ టిప్స్ పాటిస్తే.. మీ బైక్ మైలేజ్ ఊపు అందుకుంటుంది..





















మైలేజ్ అనేది ఆటోమొబైల్ యొక్క ముఖ్యమైన పనితీరు సూచిక, ఇది నిర్దిష్ట మొత్తంలో ఇంధనంతో ప్రయాణించగల దూరాన్ని నిర్ణయిస్తుంది. అందువల్ల, మీ బైక్ మైలేజీని మెరుగుపరచడానికి కొన్ని పద్ధతులను అనుసరించడం సాధన చేయడం తప్పనిసరి. కొత్త లేదా సెకండ్ హ్యాండ్ ద్విచక్ర వాహనాన్ని కొనుగోలు చేసేటప్పుడు మైలేజీ అనేది బలమైన నిర్ణయం తీసుకునే అంశం. తక్కువ మైలేజ్ బైక్ యొక్క విలువను తగ్గిస్తుంది, అది ఎంత ఖరీదైనది లేదా ఆకర్షణీయంగా ఉండవచ్చు.

మీ బైక్‌ను లిమిట్ వేగంతో నడపండి: మీ బైక్ మైలేజీని పెంచడానికి ముఖ్యమైన ప్రాథమిక పద్ధతుల్లో ఒకటి ర్యాష్ డ్రైవింగ్‌ను నివారించడం. 30% నుండి 50% వరకు స్థిరమైన వేగంతో మీ బైక్‌ను నడపడం. స్థిరమైన వేగాన్ని నిర్వహించడం వలన మీరు అధిక మైలేజీని సాధించడంలో సహాయపడుతుంది.

1 / 8

ప్రత్యక్ష సూర్యకాంతిలో మీ వాహనాన్ని పార్కింగ్ చేయవద్దు: మీ వాహనాన్ని ప్రత్యక్షంగా, కఠినమైన సూర్యకాంతిలో ఎప్పుడూ పార్క్ చేయకండి, ఇది ఇంధనం యొక్క బాష్పీభవనానికి దారి తీస్తుంది, ఇది మైలేజీని తగ్గిస్తుంది.

2 / 8

మీ వాహనం రెడ్ సిగ్నల్ దగ్గర ఉన్నప్పుడు ఇంజిన్‌ను ఆఫ్ చేయండి: మీరు రెడ్ సిగ్నల్ వద్ద ఇరుక్కుపోయి ఉంటే లేదా ఎవరైనా వేచి ఉంటే ఇంజిన్ ఆఫ్ చేయండి. ఇంజిన్ ఆన్‌లో ఉన్నప్పటికీ నిష్క్రియ స్థితిలో బైక్ తక్కువ ఇంధనాన్ని వినియోగిస్తుంది. అయితే మీరు ఇంధన వినియోగాన్ని పూర్తిగా తొలగించవచ్చు. ఇంజిన్‌ను ఆఫ్ చేయడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేయవచ్చు.

3 / 8

మంచి నాణ్యమైన ఇంధనాన్ని వాడండి: మీ బైక్ నాణ్యమైన ఇంధనంతో నింపబడిందని నిర్ధారించుకోండి. ఇది ఇంజిన్ మంచి స్థితిలో ఉందని నిర్ధారిస్తుంది మరియు దాని సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.

4 / 8

టైర్ ఒత్తిడిని తనిఖీ చేయండి: మీ వాహనం యొక్క టైర్ ఒత్తిడిని క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. మైలేజ్ విషయానికి వస్తే టైర్ ప్రెజర్ ముఖ్యంగా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. తక్కువ టైర్ ప్రెజర్ ఇంజిన్‌పై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. మైలేజీని తగ్గిస్తుంది. అందువల్ల మీరు టైర్ ఒత్తిడిని వాంఛనీయ స్థాయిలలో నిర్వహించారని నిర్ధారించుకోండి.

5 / 8

మీ బైక్‌ను సరైన గేర్‌లో నడపండి: మీ బైక్‌ను తక్కువ గేర్‌లో ఎక్కువ వేగంతో ఎక్కువసేపు నడపవద్దు. మీరు వాంఛనీయ స్థాయిల కంటే ఎక్కువ వేగం కోసం తక్కువ గేర్‌ని ఉపయోగిస్తుంటే అది మీ ఇంధనాన్ని త్వరగా తగ్గిస్తుంది. ఒక నిర్దిష్ట వేగంతో సరైన గేర్‌ను ఉపయోగించడం వలన వాంఛనీయ ఇంధన వినియోగాన్ని నిర్ధారిస్తుంది.

6 / 8

మీ బైక్‌ను క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేసుకోండి: మీ బైక్‌ను మంచి స్థితిలో ఉంచుతుంది కాబట్టి మీ బైక్‌ను క్రమం తప్పకుండా సర్వీస్ చేయండి. సమయానుకూలంగా సర్వీసింగ్ ఇంజిన్ లేదా మోటార్ సైకిల్ యొక్క ఇతర సంబంధిత భాగాలలో ఏవైనా సమస్యలను గుర్తించడంలో సహాయపడుతుంది, వాటిని వెంటనే పరిష్కరించవచ్చు. సాఫీగా నడిచే బైక్ మైలేజీని పెంచడంలో మీకు సహాయపడుతుంది.

7 / 8

ఇంజిన్ ఆయిల్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి: చెడు ఇంజిన్ ఆయిల్ ఇంజిన్ పనితీరును ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది. అలాగే మైలేజీని తగ్గిస్తుంది. కాబట్టి ఇంజిన్ ఆయిల్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. మీరు మీ ఇంజిన్‌కు సరైన ఆయిల్‌కు సంబంధించి అధీకృత సర్వీస్ సెంటర్‌తో తనిఖీ చేసి దానిని ఉపయోగించవచ్చు.

## 20 ఏళ్ల అప్పు 10 ఏళ్లలోనే క్లోజ్.. రూ.30 లక్షలు ఆదా చేసే అద్భుతమైన ట్రిక్..!



మీరు బ్యాంకు నుంచి గానీ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల నుంచి గానీ హోమ్‌లోన్ తీసుకుని ఏళ్ల తరబడి ఈఎంఐలు కడుతూ ఇబ్బందులు పడుతున్నారా..? మీ హోమ్ లోన్‌ను 20 ఏళ్ల అప్పు కేవలం10 ఏళ్లలోనే క్లోజ్ చేసే మార్గాలు ఉన్నాయి. అంతేకాదు.. ఏకంగా రూ.30 లక్షలు ఆదా చేసే అద్భుతమైన ట్రిక్స్ గురించి తెలుసుకుందాం.. అనేది ప్రతి ఒక్కరి జీవిత కల. కానీ, ఆ కల కోసం తీసుకునే హోమ్ లోన్ సుమారు 20 నుండి 25 ఏళ్ల పాటు మనల్ని రుణగ్రస్తులుగా మారుస్తుంది. మనం తీసుకున్న అసలు మొత్తం కంటే వడ్డీ రూపంలోనే బ్యాంకుకు రెండింతలు చెల్లించాల్సి వస్తుంది. అయితే, సరైన ఆర్థిక ప్రణాళికతో ఈ వడ్డీ భారాన్ని భారీగా తగ్గించుకోవచ్చు.

**వడ్డీ మాయాజాలం: ఫ్రంట్-లోడింగ్ అంటే ఏమిటి?**

హోమ్ లోన్ తీసుకున్న మొదటి 5 నుండి 7 సంవత్సరాలు అత్యంత కీలకమైనవి. దీనిని 'ఫ్రంట్-లోడింగ్' అంటారు. అంటే, మీరు కట్టే ప్రతి ఈఎంఐ లో ఎక్కువ భాగం వడ్డీకే పోతుంది, అసలు మాత్రం చాలా తక్కువగా తగ్గుతుంది. ఉదాహరణకు మీరు రూ.50,000 ఈఎంఐ కడుతుంటే అందులో దాదాపు రూ.40,000 వడ్డీకే వెళ్తుంది. దీనివల్ల లోన్ కాలపరిమితి ముగిసేసరికి మీరు తీసుకున్న అప్పు కంటే చాలా ఎక్కువ మొత్తాన్ని బ్యాంకుకు సమర్పించుకుంటారు. మీ లోన్ కాలాన్ని సగానికి తగ్గించడానికి ఉన్న అత్యంత ప్రభావవంతమైన మార్గం వార్షిక టాప్-అప్. ప్రతి ఏటా మీ జీతం పెరిగినప్పుడు, మీ ఈఎంఐ మొత్తాన్ని కూడా 5% నుండి 10% పెంచుకుంటూ పోవాలి.

**ఉదాహరణకు:** మీరు 9% వడ్డీతో రూ.50 లక్షల లోన్‌ను 20 ఏళ్ల కాలపరిమితికి తీసుకుంటే మీరు చెల్లించాల్సిన మొత్తం వడ్డీ సుమారు రూ.58 లక్షలు అవుతుంది.

సింపుల్ ట్రిక్: అదే ఈఎంఐని ప్రతి సంవత్సరం కేవలం 10% పెంచుకుంటూ వెళ్తే, అదే లోన్‌ను కేవలం 10 సంవత్సరాల్లోనే పూర్తి చేయవచ్చు. దీనివల్ల మీకు సుమారు రూ.30 లక్షల వడ్డీ ఆదా అవుతుంది.

**మొదటి 5 ఏళ్లలోనే అదనపు చెల్లింపులు**

లోన్ తీసుకున్న తొలి ఐదేళ్లలో చేసే అదనపు చెల్లింపులు (ౡతీవ-జుఖఎవవత్ం) అసలు మొత్తాన్ని వేగంగా తగ్గిస్తాయి. అసలు తగ్గితే, దానిపై పడే వడ్డీ కూడా గణనీయంగా తగ్గుతుంది. సంవత్సరానికి కనీసం ఒక అదనపు ఈఎంఐని చెల్లించడం వల్ల కూడా మీ లోన్ భారం త్వరగా తగ్గుతుంది. ఇలా ఆదా చేసిన లక్షలాది రూపాయలను మీ పిల్లల చదువులకో లేదా మీ రిటైర్మెంట్ కోసమో ఉపయోగించుకోవచ్చు. 20 ఏళ్ల పాటు అప్పుల ఊబిలో ఉండటం కంటే, ప్రారంభంలో కొంచెం అదనంగా కష్టపడి ఈఎంఐని పెంచుకోవడం ద్వారా త్వరగా ఆర్థిక స్వేచ్ఛను పొందవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

## డీమార్ట్‌లో ధరలు అంత తక్కువగా ఎందుకుంటాయి..? సామాన్యుడి షాపింగ్ అడ్డా వెనుక అసలు సీక్రెట్స్ ఇవే!




ఇతర కంపెనీల ఉత్పత్తులను తన షెల్ఫ్‌లో ఉంచడానికి డీమార్ట్ 'స్లాట్ ఫీజు' తీసుకుంటుంది. అలాగే సప్లయర్లకు త్వరగా పేమెంట్స్ చేస్తుంది. దీనివల్ల సప్లయర్లు డీమార్ట్‌కు మరిన్ని డిస్కౌంట్లు ఇస్తుంటారు. అందుకే సామాన్యులకు కావాల్సిన నిత్యవసరాల నుండి గృహోపకరణాల వరకు.. మధ్యతరగతి కుటుంబాలకు 'సూపర్ మార్కెట్' అనగానే ముందుగా గుర్తొచ్చే పేరు డీమార్ట్ (ఐమీఖతీ). ఒకప్పుడు కిరాణా దుకాణాలు లేదా హోల్‌సేల్ మార్కెట్లకు వెళ్లే సామాన్యులను సైతం తనవైపు తిప్పుకున్న ఈ సంస్థ, ఇతర బ్రాండ్ల కంటే తక్కువ ధరకు వస్తువులను ఎలా అందించగలుగుతోంది? దీని వెనుక ఉన్న వ్యూహాలేంటో ఇప్పుడు చూద్దాం.

1. సొంత బ్రాండ్ ఉత్పత్తుల మాయాజాలం

డీమార్ట్ సక్సెస్‌లో ప్రధాన పాత్ర పోషించేది వారి మార్కెట్లో దొరికే ప్రముఖ బ్రాండ్లతో పాటు డీమార్ట్ తన సొంత బ్రాండ్ పేరుతో పప్పులు, బియ్యం, నూనెలు, స్నాక్స్ మరియు క్లీనింగ్ లిక్విడ్స్‌ను విక్రయిస్తుంది. ఇతర బ్రాండ్లు అడ్వర్టైజ్‌మెంట్ల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తాయి. కానీ డీమార్ట్ తన వస్తువులకు ఎలాంటి ప్రచారం చేయదు. ఈ మిగిలిన ఖర్చును వినియోగదారులకు డిస్కౌంట్ రూపంలో (సుమారు 20% నుండి 40% వరకు) అందిస్తుంది.

2. 'ప్రీమియం' బ్రాండ్ పేరుతో దుస్తులు

కేవలం కిరాణా మాత్రమే కాదు, దుస్తుల విభాగంలో కూడా డీమార్ట్ "ప్రీమియం" అనే బ్రాండ్ పేరిట సొంత కలెక్షన్లను ఉంచుతుంది. ఇవి నాణ్యతలో బాగుండటమే కాకుండా, ఇతర బ్రాండెడ్ షోరూమ్‌ల కంటే చాలా తక్కువ ధరకు లభిస్తాయి.

3. బల్క్ పర్చేసింగ్

డీమార్ట్ వస్తువులను తయారీదారుల నుండి నేరుగా భారీ మొత్తంలో కొనుగోలు చేస్తుంది. ఇలా పెద్ద మొత్తంలో కొనడం వల్ల వారికి భారీగా డిస్కౌంట్ లభిస్తుంది. ఆ లాభాన్ని వినియోగదారులకు బదిలీ చేయడం ద్వారా ధరలను తగ్గిస్తుంది.

4. తక్కువ నిర్వహణ ఖర్చులు

డీమార్ట్ తన స్టోర్లను ఎక్కువగా నిరాడంబరంగా ఉంచుతుంది. ఖరీదైన డెకరేషన్లు, భారీ హోర్డింగ్‌ల జోలికి వెళ్లదు. అలాగే, చాలా చోట్ల సొంత భవనాలను కలిగి ఉండటం వల్ల అద్దె భారం తగ్గుతుంది. ఈ ఆదా అంతా కస్టమర్ల జేబుకే లాభాన్ని చేకూరుస్తుంది.

5. స్లాట్ ఫీజు, పేమెంట్ సైకిల్

ఇతర కంపెనీల ఉత్పత్తులను తన షెల్ఫ్‌లో ఉంచడానికి డీమార్ట్ 'స్లాట్ ఫీజు' తీసుకుంటుంది. అలాగే సప్లయర్లకు త్వరగా పేమెంట్స్ చేస్తుంది. దీనివల్ల సప్లయర్లు డీమార్ట్‌కు మరిన్ని డిస్కౌంట్లు ఇస్తుంటారు. అందుకే సామాన్యులకు కావాల్సిన నిత్యవసరాల నుండి గృహోపకరణాల వరకు 'చీప్ అండ్ బెస్ట్'గా అందించడంలో డీమార్ట్ అగ్రస్థానంలో నిలుస్తోంది. తక్కువ ధర, నాణ్యమైన వస్తువు అనే సూత్రమే డీమార్ట్‌ను దేశంలోనే మోస్ట్ సక్సెస్‌ఫుల్ రిటైల్ చైన్‌గా మార్చింది.

## అనంత్ అంబానీ చేతికి రూ. 12 కోట్ల వాచ్ఇందులో ప్రత్యేకతలేంటో తెలుసా?



ఈ వాచ్‌లోని ప్రధాన ఆకర్షణ ఏమిటంటే ఇందులో శివుడు ధ్యాన ముద్రలో కొలువై ఉండటం. శివుని విగ్రహంతో పాటు పవిత్రమైన "ఓం" గుర్తును కూడా ఇందులో చెక్కారు. ఇది భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతిని, అత్యాధునిక సాంకేతికతను మేళవించిన అరుదైన డిజైన్. శివుని ధ్యాన ముద్ర పరమ శాంతికి, ఏకాగ్రతకు, అంతర్గత శక్తికి ప్రతీకగా భావిస్తారు.రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబం వారి విలాసవంతమైన జీవనశైలికి ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా, అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ ధరించిన ఒక అరుదైన వాచ్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రముఖ సంస్థ 'జాకబ్ అండ్ కో' రూపొందించిన "ఓపెరా గాడ్‌ఫాదర్ బాగుట్ శివ" వాచ్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

డిజైన్, అద్భుతమైన కళాఖండం:

ఈ వాచ్ కేవలం సమయాన్ని చూపే పరికరం మాత్రమే కాదు. ఇది ఒక అద్భుతమైన కళాఖండం. దీని ప్రత్యేకతలు ఇవే:

ధర: నివేదికల ప్రకారం, ఈ వాచ్ విలువ సుమారు రూ.12 కోట్లు ఉంటుందని అంచనా. వాచ్ బయటి భాగం 18 క్యారెట్ల రోజ్ గోల్డ్తో తయారు చేసి ఉంది. దీనిని మరింత అందంగా తీర్చిదిద్దడానికి 300 కంటే ఎక్కువ బాగుట్-కట్ వజ్రాలతో సహా మొత్తం 1,000 కంటే ఎక్కువ వజ్రాలను ఇందులో పొందుపరిచారు.

శాంతించిన బంగారం, వెండి ధరలు.. హైదరాబాద్‌లో తులం ధర ఎంతంటే..!

శివుని ధ్యాన ముద్ర ఆధ్యాత్మికత:

ఈ వాచ్‌లోని ప్రధాన ఆకర్షణ ఏమిటంటే ఇందులో శివుడు ధ్యాన ముద్రలో కొలువై ఉండటం. శివుని విగ్రహంతో పాటు పవిత్రమైన "ఓం" గుర్తును కూడా ఇందులో చెక్కారు. ఇది భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతిని, అత్యాధునిక సాంకేతికతను మేళవించిన అరుదైన డిజైన్. శివుని ధ్యాన ముద్ర పరమ శాంతికి, ఏకాగ్రతకు, అంతర్గత శక్తికి ప్రతీకగా భావిస్తారు. అనంత్ అంబానీకి దైవచింతన ఎక్కువ అన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ వాచ్ ఆయన అభిరుచులకు, భారతీయ మూలాలకు అద్దం పట్టేలా ఉంది.

## ఈ దేశాల్లో ఒక్క రూపాయి కూడా ట్యాక్స్ కట్టాల్సిన పనిలేదు.. అన్నీ ఫ్రీనే..




భారతదేశంలో మనం సంపాదించే ఆదాయంపై ట్యాక్స్ అనేది ఉంటుంది. అయితే కొన్ని దేశాల్లో ట్యాక్స్ అనేది ఉంటుంది. ప్రపంచంలో ట్యాక్స్ ఫ్రీ దేశాలు చాలానే ఉన్నాయి. ఈ దేశంలోని ప్రజలు ఎలాంటి ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టాల్సిన పని లేదు. కానీ కొన్ని వ్యాపారాలపై మాత్రమే ట్యాక్స్‌లు ఉంటాయి. ఇక బహ్రెయిన్‌లో కూడా ట్యాక్స్ మినహాయింపులు ఉన్నాయి. 40 వేల డాలర్ల కంటే తక్కువ సంపాదించేవారికి ఎలాంటి ట్యాక్స్ ఉండదు. అంతకంటే ఎక్కువ సంపాదించేవారిపై 15 శాతం పన్ను విధిస్తారు. ఇక చమురు, గ్యాస్ కంపెనీలు, విదేశీ బ్యాంకులపై 40 శాతం పన్ను అనేది ఉంటుంది. ఇక బహామాస్ దేశంలో కూడా వ్యక్తిగత ఆదాయం, మూలధన లాభాలు, గిఫ్ట్‌లు, వారసత్వ ఆస్తులు అనేది పూర్తిగా రహితం. అయితే బహామాస్‌లో వస్తువులు, సేవలపై వ్యాట్, స్టాంప్ డ్యూటీ ఉంటుది. అలాగే మొనాకో దేశంలో ఇన్‌కమ్ ట్యాక్స్ అనేది సున్నా. అయితే కంపెనీలపై 10 శాతం పన్ను ఉంటుంది.

**1 / 5**

ఇక యూఏఐ అనేది కూడా జీరో ట్యాక్స్ ఫ్రీ దేశం. ఇక్కడి ప్రజలు ఎలాంటి వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం అనేది ఉండదు. ఇక ఒమన్ కూడా ట్యాక్స్ ఫ్రీ దేశమే. ఆదాయపు పన్ను నుంచి మినహాయింపులు ఉంటాయి. ఇక ఆస్తి, సంపద, మూలధన లాభాల నుంచి వచ్చే ఆదాయంపై ఎలాంటి పన్ను ఉండదు.




**2 / 5**

ఇక ఖతార్‌లో కూడా ఎలాంటి వ్యక్తిగత ఆదాయపు పన్ను, కార్పొరేట్ పన్ను అనేది ఉండదు. అయితే అన్ని వస్తువులు, సేవలపై 5 శాతం వ్యాట్ అనేది ఉంటుంది. ఇక కొన్ని కంపెనీలపై పన్నులు, సుంకాలు, నియంత్రణ రుసుంలు అనేవి ఉంటాయి. ఇక కువైట్‌లో కూడా ఎలాంటి వ్యక్తిగత ట్యాక్సులు ఉండవు. దిగుమతులపై కస్టమ్స్ సుంకాలు వంటి కొన్ని పరోక్ష పన్నులు ఉంటాయి.

**3 / 5**

దుబాయ్‌లో చాలా వ్యాపారాలపై ఎలాంటి పన్ను ఉండదు. ఇక డివిడెండ్లు, వడ్డీపై విత్ హోల్డింగ్, మూలధన లాభాలపై కూడా ఎలాంటి ట్యాక్స్ కట్టాల్సిన అవసరం ఉండదు. అయితే దుబాయ్‌లో చమురు కంపెనీలపై మాత్రం 55 శాతం పన్ను అమల్లో ఉంది. ఇక వీటిపై వ్యాట్స్, ఎక్సైంజ్ సుంకం, దిగుమతులపై కస్టమ్స్ సుంకాలు వంటివి కొన్ని పన్నులు, రుసుములు ఉన్నాయి.

**4 / 5**

ఇండియాలో మనం సంపాదించే ఆదాయంపై ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. ఇక వ్యక్తిగతంగా సంపాదించే ఆదాయంపైనే కాకుండా వ్యాపార సంస్థలు కూడా తమకు వచ్చే ఆదాయంపై ఆదాయపు పన్ను కట్టాల్సి ఉంటుంది. అయితే కేంద్ర ప్రభుత్వం కొన్ని ట్యాక్స్ మినహాయింపులు ఇస్తూ పన్ను చెల్లింపుదారులకు అనేక ఊరట










కలిగిస్తూ ఉంటుంది. కానీ కొన్ని దేశాల్లో అసలు ఇన్‌కమ్ ట్యాక్స్ అనేది ఉండదు. మీరు సంపాదించే ఆదాయంపై ఎలాంటి పన్ను కట్టాల్సిన పని లేదు. ఆ దేశాలు ఏంటంటే..?

## ఊహించని విధంగా పడిపోతున్న బంగారం, వెండి ధరలు వారం రోజుల్లోనే భారీ తగ్గుదల!




మీరు ఆభరణాలు కొనాలని లేదా వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, ఈ తగ్గుదలను ఒక మంచి అవకాశంగా భావించవచ్చు. అయితే, అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ధరల్లో ఎప్పుడు ఏ మార్పు వస్తుందో చెప్పలేమని, అందుకే మార్కెట్‌ను నిశితంగా గమనిస్తూ నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..

గత కొన్నాళ్లుగా సామాన్యులకు చుక్కలు చూపిస్తున్న పసిడి, వెండి ధరలు ఒక్కసారిగా దిగివచ్చాయి. ఆకాశమే హద్దుగా పెరుగుతూ వచ్చిన ధరలు అనూహ్యంగా తగ్గడంతో కొనుగోలుదారులు, ముఖ్యంగా మహిళలు ఊపిరి పీల్చుకుంటున్నారు. గత వారం రోజుల్లో మార్కెట్‌లో చోటుచేసుకున్న ఈ భారీ మార్పుల వివరాలు ఇప్పుడు చూద్దాం.

**వెండి ధరలో భారీ క్షీణత:**

వెండి ధరలో వచ్చిన మార్పు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ గణాంకాల ప్రకారం: కేవలం ఐదు రోజుల క్రితం (ఏప్రిల్ 20న) కిలో వెండి ధర రూ. 2,54,000 మార్కును దాటింది. అయితే, తాజాగా ఈ ధర ఏకంగా రూ. 2,44,321 కి పడిపోయింది. అంటే వారం తిరగకముందే కిలో వెండిపై సుమారు రూ. 9,679 మేర ధర తగ్గింది.

**బంగారం ధర ఎంత తగ్గింది?**

వెండి బాటలోనే బంగారం కూడా పయనిస్తోంది. పెళ్లిళ్ల సీజన్ నడుస్తున్న వేళ ఈ తగ్గుదల కొనుగోలుదారులకు కొంత ఊరటనిస్తోంది. ఏప్రిల్ 20న 10 గ్రాముల బంగారం ధర రూ. 1,54,000 వద్ద ఉండగా.. ప్రస్తుతం అది రూ. 1,52,700 కి చేరుకుంది. అంటే తులం బంగారంపై సుమారు రూ. 1,300 వరకు ధర తగ్గింది.

**ధరలు తగ్గడానికి కారణాలేంటి?**

మార్కెట్ నిపుణుల విశ్లేషణ ప్రకారం ధరలు తగ్గడానికి ప్రధాన కారణాలు ఇవే: డాలర్ బలం: అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలం పెరగడం వల్ల విలువైన లోహాల ధరలపై ప్రభావం పడింది. ధరలు గరిష్ట స్థాయికి చేరడంతో పెట్టుబడిదారులు లాభాలను స్వీకరించడం (ౡవశ్రీశ్రీఅఅస్త్ర) ప్రారంభించారు. అంతర్జాతీయంగా నెలకొన్న రాజకీయ ఉద్రిక్తతలు కొంత మేర సద్దుమణగడం కూడా ధరలు తగ్గడానికి ఒక కారణం.

**కొనుగోలుకు ఇది సరైన సమయమేనా?**

మీరు ఆభరణాలు కొనాలని లేదా వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే, ఈ తగ్గుదలను ఒక మంచి అవకాశంగా భావించవచ్చు. అయితే, అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ధరల్లో ఎప్పుడు ఏ మార్పు వస్తుందో చెప్పలేమని, అందుకే మార్కెట్‌ను నిశితంగా గమనిస్తూ నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## రూ.17 వేల ఎయిర్ కూలర్ కేవలం రూ.9,289కే ఈ ఆఫర్ మిస్ కావద్దు!

ఎండల తీవ్రత కారణంగా తెలుగు రాష్ట్రాల్లో వేడి తీవ్రత పెరిగిపోతోంది. ఏపీ, తెలంగాణ, హైదరాబాద్‌లో ఎక్కువ ఎండలే ఉంటాయి. ఉష్ణోగ్రతలు అత్యధికం అవుతాయి. మనకు పెద్ద కూలర్లు అవసరం అవుతాయి. అందువల్ల ఈ కూలర్ బెటర్. దీనికి ఉన్న ఫ్యాన్‌కి 4 అల్యూమినియం బ్లేడ్లు ఉన్నాయి. అవి ఒక్కోటీ 17 అంగుళాల సైజ్ ఉన్నాయి.. తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండిపోతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, ఏపీలోని పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. ఇలాంటి సమయంలో ఇంట్లో ఏసీ లేకపోయినా, శక్తివంతమైన కూలర్ ఉంటే హాయిగా నిద్రపోవచ్చు. ప్రస్తుతం నాూవాూ× ఠష్ట్రబఅనవతీ అనే డెసెర్ట్ కూలర్‌పై భారీ డిస్కౌంట్ లభిస్తోంది.

**ముఖ్యమైన ఫీచర్లు ఇవే:**

భారీ వాటర్ ట్యాంక్: ఇందులో 100 లీటర్ల ట్యాంక్ ఉంది. అంటే ఒక్కసారి నీరు నింపితే రాత్రంతా హాయిగా నిద్రపోవచ్చు. మధ్యలో నీరు పోయాల్సిన పని ఉండదు.

పవర్‌ఫుల్ ఫ్యాన్: దీనికి 17 అంగుళాల సైజున్న 4 అల్యూమినియం బ్లేడ్లు ఉన్నాయి. ఇవి గాలిని దాదాపు 15 అడుగుల దూరం వరకు విసురుతాయి.

హనీకోంబ్ ప్యాడ్స్: 3 వైపులా హనీకోంబ్ ప్యాడ్స్ ఇవ్వడం వల్ల దుర్వాసన రాదు. గాలి చల్లగా వస్తుంది. వీటిని క్లీన్ చేయడం కూడా సులభం.

ఆటో స్వింగ్: గాలి గదిలోని అన్ని మూలలకు సమానంగా అందేలా ఇందులో ఆటో స్వింగ్ ఫీచర్ ఉంది.

హెవీ డ్యూటీ మోటార్: ఇందులో 32ఎఎ హెవీ డ్యూటీ మోటార్ వాడారు. ఇది ఎక్కువ గంటలు పనిచేసినా వేడెక్కదు. కరెంటు బిల్లు కూడా తక్కువగా వస్తుందని కంపెనీ చెబుతోంది.

ఇది కూడా చదవండి: ఐమీఖతీ: డీమార్ట్‌లో ధరలు అంత తక్కువగా ఎందుకుంటాయి..? సామాన్యుడి షాపింగ్ అడ్డా వెనుక అసలు సీక్రెట్స్ ఇవే!

ధర, ఆఫర్ వివరాలు:

ఈ కూలర్ అసలు ధర రూ. 16,990 కాగా, అమెజాన్‌లో 45% డిస్కౌంట్ తర్వాత కేవలం రూ. 9,289 కే లభిస్తోంది.

EMI ఆప్షన్: మీరు ఒకేసారి డబ్బులు కట్టలేకపోతే, నెలవారీ ఈఎంఐ పద్ధతిలో కేవలం రూ.327 నుండి ప్రారంభమయ్యే ప్లాన్లను ఎంచుకోవచ్చు.దీనికి ఒక సంవత్సరం వారంటీ ఉంది.

ఈ కూలర్‌కు అమెజాన్‌లో 4.1/5 రేటింగ్ ఉంది. కొన్నవారు పెట్టిన రివ్యూల ప్రకారం.. "డబ్బుకు తగిన విలువ (ఋశ్రీబవ టశీతీ వీశీఅవఎ)" అని చాలా మంది సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే,



ఆన్‌లైన్‌లో కొనేటప్పుడు మీ ప్రాంతంలో సర్వీస్ సెంటర్ ఉందో లేదో ఒకసారి చెక్ చేసుకోవడం మంచిది.

సాధారణంగా 70 లీటర్ల కూలర్లే మార్కెట్లో రూ.10 వేలకు పైగా ధర ఉంటున్నాయి. అలాంటిది 100 లీటర్ల భారీ కూలర్ రూ. 9,289 కే రావడం విశేషం. ఎండల నుండి ఉపశమనం కోసం ఒక మంచి కూలర్ కొనాలనుకునే వారికి ఇది బెస్ట్ డీల్ అని చెప్పవచ్చు.

# స్టైలిష్ లుక్ లో కృతి సనన్.. డీప్ అందాలతో సెగలు!



బాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న కృతి సనన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతోనే కాదు అద్భుతమైన స్టైలిష్ మేకోవర్ తో అందరి దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా జరిగిన ఒక ఈవెంట్లో స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది ఈ ముద్దుగుమ్మ. అసలు విషయంలోకి వెళ్తే.. బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ప్రోత్సాహంతో జరుగుతున్న ఫెమినా బ్యూటీ అవార్డ్స్ 2026 వేడుకలో భాగంగా పలు బాలీవుడ్ తారలు రెడ్ కార్పెట్ పై మెరిసారు. ముంబై నగరంలో జరిగిన ఈవెంట్లో పలువురు సెలబ్రిటీలు తమ అందాలతో అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అదితి రావు హైదరి, కృతి సనన్, వేదాంగ్ రైనా , రసికా దుగ్గల్, మేధా శంకర్, ప్రతిభా రాంటా వంటి సెలబ్రిటీలు తమ అత్యుత్తమ ఫ్యాషన్స్ తో అందరి దృష్టిని మెప్పించారు. ఈ క్రమంలోనే విద్యుత్ దీపాల నడుమ రెడ్ కార్పెట్ పై తన అందమైన అవుట్ ఫిట్ తో కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకుంది కృతి సనన్. ఈ ఈవెంట్లో కృతి సనన్ వీ నెక్ సీక్వెన్డ్ టాప్ ను , ఫ్లోయీ ఫాంట్ తో జత చేసి పూర్తిగా తెల్లని దుస్తులను ధరించింది. పాయింటెడ్ వైట్ హీల్స్, నీట్ గా జుట్టును బన్ రూపంలో ముడి చేసి, గ్లాసీ మేకప్ తో తన లుక్ ను పూర్తి చేసింది. అయితే ఈ అందమైన లుక్ వెనుక ప్రముఖ కృతి సనన్ స్టైలిస్ట్ సుకృతి గ్రోవర్ ఉందని తెలిసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇంత అందమైన అవుట్ ఫిట్ ను డిజైన్ చేయడంతో ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా అవార్డ్స్ వేడుకల్లో కృతి సనన్ ను ఇంత అందంగా తీర్చిదిద్దినందుకు ఆమెకు అభిమానులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం సుకృతి స్టైల్ చేసిన కృతి సనన్ లుక్ అదిరి పోయిందని చెప్పవచ్చు. ఇందులో అమ్మడి అందానికి అభిమానులు కూడా ఫిదా అవుతున్నారు కృతి విషయానికి వస్తే.. మహేష్ బాబు హీరోగా సుకుమార్ దర్శ కత్వంలో వచ్చిన వన్ నేనొక్కడినే అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె ఆ తర్వాత బాలీవుడ్ లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తోంది. కృతి సినిమాల విషయానికొస్తే.. తెలుగులో మరొకసారి ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. ప్రముఖ డైరెక్టర్ శౌర్యవ్ దర్శకత్వంలో హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న సినిమాలో హీరోయిన్గా అవకాశాలు అందుకున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై అఫీషి యల్ అనౌన్స్మెంట్ రానుంది .అలాగే రష్మిక తో కలసి కాక్ టెయిల్ 2 లో కూడా నటిస్తోంది.. నటిగానే కాకుండా నిర్మాతగా కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది ఈ ముద్దుగుమ్మ. దో పట్టి చిత్రంతో నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టింది. మొత్తానికైతే అటు నటిగా ఇటు నిర్మాతగా మరింత బిజీగా మారిపోయింది కృతి సనన్.



# రష్మిక మందన్న కొత్త రికార్డుపై కన్ను!

హీరోయిన్ల కెరీర్ పెళ్లి తర్వాత ముగిసి పోతుందనే? ఆలోచనలు ఇప్పుడు కనుమరుగ వుతున్నాయి. ముఖ్యంగా సౌత్ హీరోయిన్లు పెళ్లి తర్వాత కూడా బాలీవుడ్ వంటి పెద్ద మార్కెట్లో జెండా పాతడం కొత్త ట్రెండ్గా మారింది. -జవాన్-- సినిమాతో నయనతార సృష్టించిన రికార్డులే దీనికి నిదర్శనం. ఇప్పుడు అదే బాటలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా కూడా అదృష్టాన్ని పరీక్షించుకోబోతుంది. రష్మిక మందన్న - విజయ్ దేవరకొండ ఇటీవలే వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత రష్మిక నటిస్తోన్న మొదటి బాలీవుడ్ చిత్రం కావడంతో -కాక్టెయిల్ 2- పై భారీ అంచనాలు నెలకొన్నాయి. జూన్ 19న విడుదలవుతున్న ఈ సినిమాతో రష్మిక హిందీ ప్రేక్షకులను ఏ మేరకు మెప్పిస్తుందో? అన్నది ఆసక్తికరంగా మారింది. గతంలో దీపికా పదుకొనేకు మంచి బ్రేక్ ఇచ్చిన -కాక్టెయిల్- ఫ్రాంచైజీలో రష్మిక భాగం కావడం ఆమె కెరీర్కు ప్లస్ పాయింట్ గా మారుతుంది. నయనతార పెళ్లి తర్వాత షారుఖ్ ఖాన్ సరసన నటించి(జవాన్) సెన్సేషన్ సృష్టించి నట్లుగానే రష్మిక కూడా ఈ సీక్వెల్లో షాహిద్ కపూర్, కృతి సనన్ వంటి స్టార్లతో స్క్రీన్ షేర్ చేసుకుంటుంది. పెళ్లి అనేది ఒక నటి సృజనాత్మకతకు అడ్డంకి కాదని నిరూపించడానికి ఆమె ఈ ప్రాజెక్టును ఎంతో ప్రతి ష్టాత్మకంగా తీసుకుంది. బాలీవుడ్ మేకర్స్ కూడా రష్మికలోని టాలెంట్ను గుర్తించి ఆమెకు వైవిధ్యమైన పాత్రలను ఆఫర్ చేస్తున్నారు. -కాక్టెయిల్ 2- చిత్రంలో రష్మిక పాత్ర ఎంతో గ్లామరస్గా, ఎమోషనల్గా ఉండబోతోందని సమాచారం. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు సోషల్ మీడియా లో వైరల్ అవుతున్నాయి. పెళ్లి తర్వాత ఆమెలో వచ్చిన ఆ కొత్త వెలుగు , పరిణతి వెండితెరపై మ్యాజిక్ చేస్తుందని అభిమా నులు ఆశిస్తున్నారు. ఈ సినిమా హిట్టయితే? పెళ్లి తర్వాత కూడా బాలీవుడ్లో అత్యధిక రెమ్యూనరేషన్ అందుకునే సౌత్ హీరో యిన్ల జాబితాలో ఆమె అగ్రస్థానానికి చేరుకుంటుంది. టాలీవుడ్, కోలీవుడ్లో సత్తా చాటిన రష్మికకు హిందీలో నిలదొక్కుకోవడం అత్యంత ముఖ్యం. -పుష్ప 2' సక్సెస్ ఎలాగూ ఆమె వెంటే ఉన్నా? సోలో బాలీవుడ్ హిట్ ఆమె ఇమేజ్ను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్తుంది. నయనతార బాటలో పయనిస్తూ? పెళ్లి తర్వాత కూడా క్రేజ్ ఏమాత్రం తగ్గలేదని నిరూపించడానికి -కాక్టెయిల్ 2- హిట్ అనేది వేదికగా భావిస్తోంది. ఈ సినిమా రిజల్ట్ కోసం రష్మికతో పాటు ఆమె ఫ్యాన్స్ కూడా ఎంతో ఆత్రుతగా వేచి చూస్తున్నారు. పెళ్లి తర్వాత హీరోయిన్ల సెకండ్ ఇన్నింగ్స్ ఇప్పుడు గోల్డెన్ ఇన్నింగ్స్గా మారుతోంది. రష్మిక మందన్నా తన ప్రతిభతో బాలీవుడ్లో కొత్త రికార్డులను తిరగరాయాలని పట్టుదలతో ఉంది. జూన్ 19న విడుదలవుతున్న చిత్రం ఆమె కెరీర్లో మైలురాయిగా నిలిచిపోతుందా? లేదా? అన్నది చూడాలి. ఏదేమైనా? నయనతార రికార్డుణ/ అందుకోవడానికి రష్మికకు అన్ని అర్హతలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఫ్యాషన్‌కే కొత్త డెఫినిషన్..
# మెట్ గాలాలో రక్తనాళాల డ్రెస్‌తో వైరల్ అయిన డిజైనర్



ఫ్యాషన్ ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మక వేదికగా గుర్తింపు పొందిన మెట్ గాలా మరోసారి ప్రపంచ దృష్టిని తనవైపు తిప్పుకుంది. ప్రతి ఏడాది మే నెలలో ది మెట్రోపాలిటన్ మ్యూజియమ్ ఆఫ్ ఆర్ట్, న్యూయార్క్ లో నిర్వహించే ఈ భారీ ఫ్యాషన్ ఈవెంట్ ఈసారి కూడా గ్లామర్, కళాత్మకత, వినూత్న ఆలోచనల సమ్మేళనంగా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ డిజైనర్లు, మోడల్స్, హాలీవుడ్ సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు, ఫ్యాషన్ ఐకాన్లు పాల్గొన్న ఈ వేడుకలో కొందరు ఇండియన్స్ కూడా పాల్గొన్నారు. ఈ ఏడాది మెట్ గాలా థీమ్ కాస్ట్యూమ్ ఆర్ట్ కావడంతో ప్రతి సెలబ్రిటీ తనదైన కాన్సెప్ట్‌తో రెడ్ కార్పెట్‌పై అడుగుపెట్టారు. అయితే ఈసారి మెట్ గాలాలో అందరి దృష్టినీ పూర్తిగా తనవైపు తిప్పుకున్నది డిజైనర్ ఎడా సాన్సెల్ ఉస్తున్ రూపొందించిన వినూత్న క్రియేషన్. సాధారణ ఫ్యాషన్ డ్రెస్‌లకు పూర్తి భిన్నంగా, మానవ శరీరంలోని రక్తనాళ వ్యవస్థను ప్రత్యక్షంగా కనిపించేలా రూపొందించిన ఫ్యూచరిస్టిక్ డిజైన్ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. శరీరంపై రక్తనాళాలు, నరాల నిర్మాణం కళాత్మకంగా ప్రవహిస్తున్నట్టుగా కనిపించే ఈ కాన్సెప్ట్ ఫ్యాషన్ అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఫ్యాషన్ అంటే కేవలం బట్టలే కాదు, అది శరీరాన్నే జీవించే కళా ఖండంగా మార్చే ప్రక్రియ అనే భావనను ఈ డిజైన్ ప్రతిబింబించిందని ఫ్యాషన్ విశ్లేషకులు అభిప్రా యపడుతున్నారు. ఈ క్రియేషన్‌కు సంబంధించిన ఫోటోలు, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఎడా సాన్సెల్ ఉస్తున్, "మెట్ గాలా2026 నా సృష్టి, మానవ రక్తనాళ వ్యవస్థ నుంచి ప్రేరణ పొందాను, శరీరంపైనే కళను సజీవంగా మలిచే ప్రయత్నం ఇది" అంటూ క్యాప్షన్ ఇచ్చారు. ఆమె రూపొందించిన కాస్ట్యూమ్ ఆర్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుంది. ఆ కాస్ట్యూమ్ వీడియోలకు లక్షల సంఖ్యలో వ్యూస్, కామెంట్లు వస్తుండగా, కొందరు దీన్ని ఫ్యూచర్ ఫ్యాషన్ గా అభివర్ణిస్తున్నారు. మరికొందరు ఫ్యాషన్, బయాలజీ, ఆర్ట్ మేళవింపుగా ప్రశంసిస్తున్నారు. మొత్తానికి మెట్ గాలా 2026 మరోసారి ఫ్యాషన్ ప్రపంచంలో సృజనాత్మకతకు హద్దులు లేవని నిరూపించింది. కాగా మెట్‌గాలా 2026లో భారతదేశానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మేఘా కృష్ణారెడ్డి సతీమణి సుధా రెడ్డి, రిలయన్స్ ఇండస్ట్రీస్ వారసురాలు ఇషా అంబానీ, జైపూర్ రాజవంశానికి చెందిన గౌరవి కుమారి తమ అద్భుతమైన ఫ్యాషన్ సెన్స్‌తో అంతర్జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించారు. సంప్రదాయం, ఆధునికత కలిసిన వారి దుస్తులు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అయ్యాయి. వీరితో పాటు మోడల్ లారెన్ వాస్సర్, ఫ్యాషన్ ఇన్‌ఫ్లుయెన్సర్ అరియానా ఫిలిప్ కూడా తమ ప్రత్యేక స్టైలింగ్‌తో ఆకట్టుకున్నారు.

# స్టన్నింగ్ లుక్ లో సెల్ఫీ ఫోజులతో ఆకట్టుకుంటున్న బుట్ట బొమ్మ!



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో బుట్ట బొమ్మగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకున్న పూజా హెగ్డే గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకట్టుకొని ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్న ఈ ముద్దుగుమ్మ గత కొంతకాలంగా సరైన అవకాశాలు లేక వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక ఒక్క హిట్ కోసం ఎదురుచూస్తోంది. ప్రస్తుతం హిందీలో, తమిళ్లో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె ఇటు ఇన్స్టాగ్రామ్ వేదికగా కూడా అందాలు ఆరబోస్తూ మరింత ఫాలోయింగ్ పెంచుకునే పనిలో పడింది. అందులో భాగంగానే తాజాగా బ్లూ అవుట్ ఫిట్ లో సెల్ఫీ ఫోజులతో షేర్ చేసిన కొన్ని ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మిడ్ నైట్ బ్లూ ఎంబ్రాయిడరీ లెహంగా ధరించిన ఈమె.. స్ట్రా ప్లేస్ బ్లౌజ్ ధరించి, డైమండ్ చౌకర్ తో.. సహజ సిద్ధమైన స్ట్రెయిట్ హెయిర్ తో తన అద్భుతమైన మేకోవర్ ను పూర్తి చేసింది. వ్యానిటీ మిర్రర్లో సెల్ఫీ ఫోజులతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి .ఇదిలా ఉండగా ఈమె హిందీలో హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటిస్తోంది. జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో ఇటీవల ఈ సినిమా నుండి విడుదలైన వావ్ పాట ఇప్పటికే లక్షలాది వీక్షణలను దాటి అన్నిచోట్ల ట్రెండింగ్ లో నిలిచింది. బాలీవుడ్ లోనే కాకుండా ఇటు సౌత్ లో కూడా ఈ పాటకు విపరీతమైన రెస్పాన్స్ లభిస్తోంది. ఇందులో ఈమెతో పాటు మృణాల్ ఠాకూర్ కూడా హీరోయిన్గా నటిస్తోంది. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే మరొకవైపు దిగ్గజ దివంగత నటుడు వినోద్ మెహ్రా కుమారుడైన నటుడు రోహన్ మెహ్రాతో డేటింగ్ చేస్తోందని పుకార్లు సోషల్ మీడియాను కుదిపేస్తున్నాయి. గత కొంతకాలంగా వీరిద్దరూ డేటింగ్ చేస్తున్నారని అయితే ఈ విషయాన్ని మాత్రం బహిరంగంగా ప్రకటించడం లేదని చెప్పవచ్చు. ఇకపోతే వీరు తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించకపోయినా ఇద్దరు ముంబైలోనే కలిసి ఉండటం.. పైగా కలిసి వెకేషన్ లకు, పార్టీలకు వెళ్లడం చూసి నెటిజన్స్ వీరిద్దరు నిజంగానే డేటింగ్ లో ఉన్నారనే కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం పూజా హెగ్డే హిందీలో వరుణ్ ధావన్ తో కలిసి హై జవానీతో ఇష్క్ హోనా హై అనే సినిమాలో నటిస్తోంది. జూన్ 5న ఈ రొమాంటిక్ కామెడీ డ్రామా ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే విజయ్ దళపతి జననాయగన్ చిత్రంలో కూడా నటించింది. ఈ సినిమా మే నెలలో విడుదల కానున్నట్లు సమాచారం. ఇక అసలే సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న పూజా హెగ్డే ఈ రెండు చిత్రాలతో మళ్ళీ గట్టి కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com